



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com








visit us @ http://epaper.suryaa.com

సంపుటి 17 | సంచిక 37

మంగళవారం | 28 నవంబర్ 2023 | విజయవాడ | పేజీలు 8+12 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


ఆనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం బహుళ పాడ్యమి మ.1.39, రోహిణి మ.1.54 వర్జ్యం. ఉ.7.28 వరకు తిరిగి రా. 7.38 నుంచి 9.16 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.22 నుంచి 9.07 వరకు తిరిగి రా.10.27 నుంచి 11.18

# బిజెపి వస్తే బిసి సీఎం

- మొదటి సారి తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు
- ఫామ్ హౌస్ సీఎం అవసరమా ?
- 3న కేసీఆర్ ఓటమి తప్పదు
- ప్రతి కోన ఒక్కటే గాన బిజెపి ఫర్ తెలంగాణ
- అవినీతి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తాం
- తెలుగులో మాట్లాడి సభికుల్లో ఉత్సహం నింపిన ప్రధాని నరేంద్ర మోడీ



6 లో

మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్27,మేజర్ న్యూస్ (సూర్య): అసెంబ్లి ఎన్నికల్లో మొదటి సారి తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ,బిసి వ్యక్తిని సిఎంను చేస్తామని భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ విశ్వాసం వ్యక్తం చేశారు. సోమవారం మహబూబాద్ పట్టణంలో మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్ నాయక్ గెలువు కోరుతూ సకల జనుల విజయ సంకల్ప సభను ఏర్పాటు చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ నియోజవర్గ అభ్యర్థులతో కలసి సకల జనుల విజయ సంకల్ప సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొన్నారు. బహిరంగ సభలో పాల్గొన్న మోదీ అధికార బీఆర్ఎస్‌పై విరుచుకుపడ్డారు. కెసిఆర్ పాలనపై ప్రజలు విసుగు చెందారని, నిరంకుశ పాలనను 3వ తేదీన కేసీఆర్ ఓటమి చెందుతున్నాడన్నారు. తెలంగాణ వస్తే నిధులు, నియామకాలు ఇస్తాడని చెప్పి కన్నీళ్లు తెప్పించడాని ప్రజలను మోసం చేశాడని అన్నారు.



6 లో

## శ్రీవారిని దర్శించుకున్న ప్రధాని

**140 కోట్ల ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి సాధించాలని శ్రీవారి ప్రణమెల్లిన ప్రధాని**

భారత ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో టీటీడీ అధికారులు, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, స్వాగతం పలకారు

## గడువులోగా
# అంబేద్కర్ స్మృతివనం

- ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- అంబేద్కర్ స్మృతివనం నిర్మాణం చరిత్రాత్మకమైనది
- విజయవాడ స్వరాజ్ మైదానంలో అంబేద్కర్ స్మృతివనం, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి సమీక్ష



2 లో

విజయవాడ స్వరాజ్ మైదానంలో అంబేద్కర్ స్మృఎతివనం, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రులు కొట్టు సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జున, పురపాలక, పట్టణాభివృఎద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ స్మృఎతివనం నిర్మాణం చారిత్రాత్మకమైనది. ఇది అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు. సామాజిక న్యాయస్ఫూర్తికి ప్రతిబింబంగా నిలిచే ప్రాజెక్టు ఇది. రాజ్యాంగ ఔన్నత్యం, ప్రజాస్వామ్య విలువలకు ప్రేరణగా నిలిచే గొప్ప కట్టడం ఇది.

## ఏపీలో ఓటర్ల జాబితా అవకతవకలపై నేడు సుప్రీం విచారణ



- ఓటరు జాబితాల్లో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు
- సుప్రీం కోర్టులో పిల్ వేసిన సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంస్థ
- వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలని విజ్ఞప్తి

వివరాలు-2లో

## మద్యం కేసులో తొందరపాటు చర్యలొద్దు



2 లో

- ఏపీ సీఐడీకి హైకోర్టు ఆదేశం
- చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్
- ముందస్తు బెయిల్ పిటిషన్లు పెట్టుకున్న చంద్రబాబు, కొల్లు రవీంద్ర

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కేసీఆర్ కుటుంబానికి చర్లపల్లి జైలులో
# డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తా



2 లో

- కేసీఆర్ అరాచక పాలనతో ప్రజలు బేజారు
- రాంచంద్రు నాయక్‌ను గెలిపించాలి
- పీసీపీ చీఫ్ రేవంత్ రెడ్డి

తెలంగాణ ప్రజలను మోసం చేసిన కేసీఆర్ కుటుంబానికి చర్లపల్లి జైల్లో డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తానని పీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో జరిగిన ప్రజా విజయభేరి సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. డోర్నకల్ కాంగ్రెస్ అభ్యర్థి రాంచందనాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు వేలాది మంది ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు రైతు బంధు ఈ నెల 3వతేదీ వరకు అందివ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం కోరినా పట్టించుకోలేదని, చివరకు 28వ తేదీన వేసేందుకు అనుమతి లభించిందన్నారు.

# సిగ్గులేని కాంగ్రెస్

**రైతుబంధు నిలిపివేయడం వెనక హస్తం పార్టీ కుట్ర**

- తాను విజ్ఞప్తి చేస్తేనే ఈసీ ఓకే చేసింది
- కాంగ్రెస్ వాళ్లు ఫిర్యాదు చేస్తేనే ఆపివేయడం జరిగింది
- తెలంగాణ కోసం తెగించి పోరాడిన
- ఇందిరమ్మ రాజ్యం అంటే రైతుబంధు ఆపడమా ?
- కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం
- సీఎం కేసీఆర్ తీవ్ర ఆగ్రహం

ఎన్నికల సంఘం రైతుబంధు నిలిపివేయటం పైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతోమంది రైతు బంధు పొందుతున్నారని,దాన్ని ఆపడానికి వారికి సిగ్గు, మానం ఏమైనా ఉందా అంటూ సోమవారం నాడిక్కడ ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రైతుబంధు ఆపాలని కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారన్నారు. తాను విజ్ఞప్తి చేస్తే ఈనెల 28న రైతుబంధు ఇచ్చేందుకు ఎన్నికల సంఘం ఒప్పుకుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు మరోసారి ఫిర్యాదు చేయడంతో రైతుబంధును కేంద్ర ఎన్నికల సంఘం మళ్లీ ఆపేసిందని వివరించారు.



2 లో

## అంతా ఇంతే!



అబ్బబ్బ ! పవన్‌ను తిట్టే ఛాన్స్ పోగొట్టారు సార్

# జగన్‌కు ఎక్స్‌పైరీ డేట్ ఫిక్స్

- మంత్రులూ! మీకు కౌంట్‌డౌన్ మొదలైంది
- టోటల్ వైసీపీ ఇన్ జైల్... జైలర్ చంద్రబాబే
- చంద్రబాబును జైలుకు పంపి యాత్రను ఆపాలని భావించారు
- ఒక్క ఛాన్స్ పేరుతో సీఎం చేస్తున్న దోపిడీని బయటపెట్టా
- వైసీపీ బస్సు యాత్ర తుస్సు యాత్రగా మారింది
- తాటిపాక సభలో నారా లోకేశ్

వ్యవస్థలను మేనేజ్ చేసి టీడీపీ అధినేత చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టారని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. తనపైనా సీఐడీ అధికారులు కేసులు పెట్టారని, ఒక్క ఆధారమూ చూపలేకపోయారన్నారు. ఏ తప్పూ చేయనందునే మళ్లీ ఇక్కడ నిలబడ్డానని చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం తాటిపాకలో ఆయన మాట్లాడారు. స్కిల్ కేసులో ఒక్క ఆధారమైనా చూపించారా? మా పార్టీ ఖాతాలోకి డబ్బు వచ్చిందని నిరూపించగలరా? నాపై ఆరు కేసులు పెట్టారు. అయినా వెనక్కి తగ్గం. మంత్రులకు చెబుతున్నా.



2 లో

## పోల్ మేనేజ్‌మెంటే కీలకం

- దృష్టి సారించిన అభ్యర్థులు
- ఓటుకు రూ. 5 వేల వరకు పంపిణీ..!
- తెలంగాణలో హోరాహోరీగా సాగుతున్న ప్రచారం



3 లో

రాష్ట్రంలో హోరాహోరీగా సాగుతున్న ఎన్నికల ప్రచారానికి మంగళవారంతో తెరపడనుంది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు పోల్ మేనేజ్మెంట్ పై దృఎష్టి సారించారు. ఇప్పటికే చాలా మంది అభ్యర్థులు గ్రామాల్లోకి డబ్బు తరలించినట్లు వార్తలు వస్తున్నాయి. స్థానిక పరిస్థితులు, గెలుపు అవకాశాల ఆధారంగా డబ్బు పంపిణీ చేయడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. జనరల్ అభ్యర్థుల నియోజకవర్గాల్లో భారీగా డబ్బు ఖర్చు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా కరీంనగర్, వేములవాడ, మునుగోడుతో పాటు పలు నియోజకవర్గాల్లో భారీగా డబ్బు ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది.





# గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. విజయవాడ రెవెన్యూ భవన్ లో సోమవారం ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ మొదటి వార్షికోత్సవ వేడుకలను నిర్వహిఒచారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 26 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు హాజరై గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వ పెద్దలకు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, వివిధ స్థాయిల్లో అధికారులను సంప్రదిఒచినా సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. ఏపీ జేఏసీ అమరావతి అనుబంధ సంస్థగా ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థకు ఎల్లవేళల ఏపీ జేఏసీ అమరావతి అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు తెలిపారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల నియామక అనంతరం కోల్పోయిన 9 నెల లు, రెండవ విడత గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల నియామక అనం తరం కోల్పోయిన 5 నెలల కి సంబంధించిన ఆర్థికపరమైన, సర్వీస్ పరమైన అంశాల పైన ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరారు.

# బీఆర్ఎస్ మళ్లీ గెలిస్తే భూములు లాక్కుంటారు

- బీఆర్ఎస్ పాలనలో ప్రజా సమస్యలు గాలికి
- ఉద్యోగాలు, ధరల పెరుగుదలపై పట్టించుకోలేదు
- తెలంగాణలోని పెద్ద నేతలు ఫామ్ హౌస్‌లో విలాస జీవితం
- ప్రియాంక గాంధీ



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే భూ మాఫియా చేస్తారని ప్రియాంకగాంధీ ఆరోపించారు. ఎన్నకల ప్రచారంలో భాగంగా ఆమె ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజా సమస్యలు, ఉద్యోగాలు, ధరల పెరుగుదలపై పట్టించుకోలేదు. తెలంగాణలోని పెద్ద నేతలు ఫామ్ హౌస్‌లో ఉంటూ విలాస జీవితాన్ని గడుపుతున్నారు. భువనగిరి ఎమ్మెల్యే ప్రజా సమస్యలపై ఎన్నడు నోరు మెదపలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం పైనుంచి కింది వరకు అంతా అవినీతిమయం. తెలంగాణలో బీఆర్ఎస్ నేతలు ధనవంతులు, ప్రజలు మాత్రం పేదలు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగాలు రావు.. ధరణి పేరుతో ఉన్న భూమిని గుంజుకుంటారు. తెలంగాణ అప్పులు ఇంకా పదిరెట్లు పెరుగుతాయి. అని ప్రియాంక విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో తెలంగాణ ప్రజలకు ఏం చేసిందనే విషయాన్ని పదిసార్లు ఆలోచించుకుని నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో చాలా కష్టాలు ఉన్నాయని ఇక్కడున్న చిన్న దుకాణాలు, రైతులు, విద్యార్థులు, చిన్న చిన్న పనులు చేసుకునేవారు ఎంతో కష్టపడుతున్నారని ఈ విషయం తనకు తెలుసునని ఆమె అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆమె భువనగిరిలో రోడ్ షోలో మాట్లాడుతూ... మీ దైనందిన జీవితంలో ప్రతి రోజూ పడుతున్న కష్టాల్లో .. ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారో అవి మీకు వస్తున్నాయా? అని అడిగారు. ఈ సర్కర్‌పై అటువంటి ఆశ ఉందా?.. ప్రజల సమస్యలపట్ల ప్రభుత్వానికి అవగాణ లేదని ఆమె విమర్శించారు. నోట్ల రద్దు సమయంలో ఏటీఎం, బ్యాంకుల నుంచి డబ్బులు తీసుకునే విషయంలో ప్రజలు చాలా కష్టపడ్డారని, తర్వాత కరోనా వచ్చి ఎన్నో ఇబ్బందులు వచ్చాయని ప్రియాంక గాంధీ అన్నారు. కానీ ఈ ప్రభుత్వం ప్రజల కష్టాల్లో అండగా నిలబడలేదని ఆమె తీవ్ర స్థాయిలో విమర్శించారు. తెలంగాణలో యువతకు ఉద్యోగాలు కావాలనే ఆశ ఉందా? మీ కల నెరవేరాలంటే కాంగ్రెస్‌కు ఓట్లు గెలిపించాలని కోరారు.
నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం కళ్లు మూసుకుని నిద్రపోతోందని, వ్యవసాయం చేసుకునే రైతులకు లోన్లు రావని, రుణమాఫీ జరగదని, ప్రజల సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదని మండిపడ్డారు. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎంతో కష్టపడి చదివి, పరీక్షలు రాస్తే.. ఆ ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని ఆమె ఆరోపించారు. పై నుంచి కింద వరకు ఈ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అవినీతి మయమేనని, కళేశ్వరం ప్రాజెక్టులో ఎంత అవినీతి జరిగిందో అందరికీ తెలిసిన విషయమనని అన్నారు.
బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అధికారం కోసం చూస్తాయని, ప్రజల కష్టాలను పట్టించుకోవని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తేవడం కోసం మీ హక్కును అమ్ముకోరనే విషయాన్ని ఈ ఎన్నికల ద్వారా తెలియజేయాలని, బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని ప్రియాంక గాంధీ అన్నారు.

## గడువులోగా అంబేద్కర్ స్మృతివనం



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడ స్వరాజ్ మైదానంలో అంబేద్కర్ స్మృతివనం, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రులు కొట్టు సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జున, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ స్మృతివనం నిర్మాణం చారిత్రాత్మకమైనది. ఇది అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు. సామాజిక న్యాయస్ఫూర్తికి ప్రతిబింబంగా నిలిచే ప్రాజెక్టు ఇది. రాజ్యాంగ ఔన్నత్యం, ప్రజాస్వామ్య విలువలకు ప్రేరణగా నిలిచే గొప్ప కట్టడం ఇది. ప్రజల మధ్య ఐక్యత, సుహృద్భావ వాతావరణాన్ని, సామరస్యాన్ని పెంపొందించడంలో ఈ ప్రాజెక్టు కీలకపాత్ర పోషిస్తుంది. నిర్దేశించుకున్న గడువులోగా అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం పనులను పూర్తి చేయాలన్నారు. స్మృతివనం, విగ్రహం ప్రారంభించేనాటికి ఒక్క పని కూడా పెండింగ్‌లో ఉండకూడదని ఆదేశాలు జారీ చేశారు. వచ్చే రిపబ్లిక్‌డే నాటికి పూర్తయ్యే విధంగా పనులు చేపడుతున్నామని సీఎంకు అధికారులు తెలిపారు. జనవరి 15 నాటికి పనులు పూర్తి చేస్తామని, జనవరి 24న ప్రారంభోత్సవానికి అంబేద్కర్ విగ్రహం, స్మృతివనాన్ని సిద్ధం చేస్తామని అధికారులు వివరించారు. కన్వెన్షన్ సెంటర్ పనులు కూడా పూర్తి కావాలని, కన్వెన్షన్ సెంటర్‌లో మౌలిక సదుపాయాలను పక్కాగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# సిగ్గులేని కాంగ్రెస్

- తాను విజ్ఞప్తి చేస్తేనే ఈసీ ఓకే చేసింది
- కాంగ్రెస్ వాళ్లు ఫిర్యాదు చేస్తేనే ఆపివేయడం జరిగింది
- తెలంగాణ కోసం తెగించి పోరాడిన
- ఇందిరమ్మ రాజ్యం అంటే రైతుబంధు ఆపడమా?
- కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం
- ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర ఆగ్రహం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఎన్నికల సంఘం రైతుబంధు నిలిపివేయటం పైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతోమంది రైతు బంధు పొందుతున్నారని,దాన్ని ఆపడానికి వారికి సిగ్గు, మానం ఏమైనా ఉందా అంటూ సోమవారం నాడిక్కడ ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రైతుబంధు ఆపాలని కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారన్నారు. తాను విజ్ఞప్తి చేస్తే ఈనెల 28న రైతుబంధు ఇచ్చేందుకు ఎన్నికల సంఘం ఒప్పుకుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు మరోసారి ఫిర్యాదు చేయడంతో రైతుబంధును కేంద్ర ఎన్నికల సంఘం మళ్లీ ఆపేసిందని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్ని కార్యక్రమాలు చేపట్టిందని సీఎం కేసీఆర్ చెప్పారు. రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించే ఓటును వివేకంతో వేయాలని ఓటర్లకు సూచించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆకలి కేకలు తప్ప ఏమీ ఉండలేదన్నారు. రైతుకు పెట్టుబడి సాయంగా రైతుబంధు ఇస్తున్నమని, అదృష్టం బాగాలేక రైతు చనిపోతే ఆయన కుటుంబానికి రూ.5 లక్షల రైతుబీమా ఇస్తున్నమని, అంతేగాక రైతులు పండించిన పంటను ప్రభుత్వమే 7,500 రూపాయలకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొంటున్నదని తెలిపారు. గెలిచిన తరువాత ఎకరానికి రూ.10 వేలుగా ఉన్న రైతుబంధును ఎకరానికి రూ.16 వేలు చేస్తానని చెప్పారు. ప్రాణాలకు తెగించి తెలంగాణ కోసం పోరాటం చేసానని, తెలంగాణ ఇప్పుడు ఒక దశలో పయనిస్తుందని చెప్పారు. తెలంగాణకు ఎవరి నాయకత్వం అవసరమో ఆలోచన చేయాల్సిన అవసం ఉందని కేసీఆర్ పేర్కొన్నారు. యుద్ధం చేసేటోని చేతుల కత్తి పెడితే ప్రయోజనం గానీ, అవతలోని చేతుల పెడితే లాభం ఉండదన్నారు.
బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే అసైన్డ్ భూములు గుంజుకుంటామని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడైనా అలాంటి పరిస్థితులు ఉన్నాయా అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అసైన్డ్ భూములకు తొలి క్యాబినెట్ భేటీలోనే అసైన్డ్ భూములకు పట్టాలిచ్చే నిర్ణయం తీసుకుంటామని కేసీఆర్ కీలక ప్రకటన చేసారు. ఎన్నికల తర్వాత క్రమంగా దళిత సోదరులందరికీ దళితబంధు వస్తుందని వివరించారు. కాంగ్రెస్ చెబుతున్న ఇందిరమ్మ రాజ్యం ఏంటో అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. అలాంటి ఇందిరమ్మ రాజ్యం మరోసారి కావాలా అలోచన చేయాలన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెన్షన్ రూ 5 వేలు అమలు చేస్తామని కేసీఆర్ ప్రకటించారు.

# జగన్‌కు ఎక్స్‌పైరీ డేట్ ఫిక్స్

- మంత్రులూ ! మీకు కౌంట్‌డౌన్ మొదలైంది
- టోటల్ వైసీపీ ఇన్ జైల్... జైలర్ చంద్రబాబే
- చంద్రబాబును జైలుకు పంపి యాత్రను ఆపాలని భావించారు
- ఒక్క ఛాన్స్ పేరుతో సీఎం చేస్తున్న దోపిడీని బయటపెట్టా
- వైసీపీ బస్సు యాత్ర తుస్సు యాత్రగా మారింది
- టీడీపీ-జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే కష్టాలు తీరుస్తా
- తాటిపాక సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : వ్యవస్థలను మేనేజ్ చేసి టీడీపీ అధినేత చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టారని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. తనపైనా సీఐడీ అధికారులు కేసులు పెట్టారని, ఒక్క ఆధారమూ చూపలేకపోయారన్నారు. ఏ తప్పూ చేయనందునే మళ్లీ ఇక్కడ నిలబడ్డానని చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం తాటిపాకలో ఆయన మాట్లాడారు. స్కిల్ కేసులో ఒక్క ఆధారమైనా చూపించారా? మా పార్టీ ఖాతాలోకి డబ్బు వచ్చిందని నిరూపించగలరా? నాపై ఆరు కేసులు పెట్టారు. అయినా వెనక్కి తగ్గం. మంత్రులకు చెబుతున్నా. మీకు కౌంట్‌డౌన్ మొదలైంది. నాడు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వస్తుంటే ఎలా అడ్డుకున్నారో చూశాం. మాపై ఎన్ని కేసులు పెడతారో పెట్టుకోండి. మేం కూడా మీలాగే చేస్తే వైకాపా నేతలంతా జైలులోనే ఉంటారు. అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లించే బాధ్యత నేను తీసుకుంటా. చంద్రబాబు అరెస్ట్ అయిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఆయనకు అండగా నిలిచారు. ఆయన్ను జైలుకు పంపితే నా పాదయాత్ర ఆగుతుందని వైసీపీ నేతలు అనుకున్నారు. ఎన్ని అడ్డంకులు కలిగించినా యువగళం ఆగదు. వైసీపీ బస్సు యాత్ర కాస్త తుస్సు యాత్రగా మారింది. ఇప్పుడు వై ఏపీ నీడ్స్ జగన్ అంటున్నా.. వారిని ఎవరూ పట్టించుకోవడం లేదు. జగన్ పాలనలో సామాజిక అన్యాయం జరిగింది. అనేక మంది దళితులను వేధించి చంపారని లోకేశ్ ఆరోపించారు.
మూడు నెలల్లో సైకో పిచ్చాసుపత్రికి ప్యాకప్ : సైకో జగన్‌కు ఎక్స్ పైరీ డేట్ ఫిక్స్ అయ్యిందని, మూడు నెలల్లో సైకో పిచ్చాసుపత్రికి ప్యాకప్ అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. సోమవారం రాజోలు నియోజకవర్గం పొదలాడలో 210వ రోజు పాదయాత్రను యువనేత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు 79 రోజులు బ్రేక్ ఇచ్చినందుకు క్షమించాలన్నారు. పాదయాత్రలో అన్ని వర్గాల వారిని కలిసి వారి సమస్యలు తెలుసుకున్నానని, టీడీపీ - జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే అందరి కష్టాలు తీరుస్తానని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి వంద కిలోమీటర్ల పాదయాత్రకు గుర్తుగా ప్రత్యేక హామీలు ఇచ్చానన్నారు. వైసీపీ నాయకుల అవినీతిని భయటపెట్టానని, ఒక్క ఛాన్స్ పేరుతో జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న దోపిడీ బయటపెట్టానని చెప్పారు. పాదయాత్ర మొదలుపెట్టిన మొదటి రోజు నుంచే సైకో జగన్ అడ్డుకోవడానికి స్కెచ్‌లు వేశారన్నారు. అన్న ఎన్టీఆర్ ఇచ్చిన గొంతు ఆపే మగాడు పుట్టలేదని ముందే చెప్పా. సాగనిస్తే పాదయాత్ర..అడ్డుకుంటే దండయాత్ర అని యువనేత హెచ్చరించారు.
చంద్రబాబును చూస్తే సైకోకు భయం : ఎన్నో చేసి చివరకు చంద్రబాబును అరెస్ట్ చేసి యువగళం పాదయాత్రను సైకో జగన్ ఆపారని మండిపడ్డారు. చంద్రబాబును చూస్తే సైకోకు భయమని, సొంత అమ్మని, చెల్లిని చూసినా జగన్‌కు భయమే అని వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుపై అనేక కేసులు పెట్టారని మండిపడ్డారు. పార్టీ అకౌంట్‌లోకి రూ.27 కోట్లు వచ్చాయంటున్నారని, అరేయ్ ఫూల్స్ అవి తమ కార్యకర్తలు సభ్యత్వం కోసం చెల్లించిన రుసుము అంటూ విరుచుకుపడ్డారు. 53 రోజులు చంద్రబాబును జైల్లో బంధించారన్నారు. ఒక్క రూపాయి అవినీతి జరిగినట్టు రుజువు చెయ్యగలిగారా?అని ప్రశ్నించారు. హైకోర్టులో నిజం గెలిచిందన్నారు. తనపై కూడా అనేక కేసులు పెట్టారని, సీఐడీ విచారణకు పిలిచారని అన్నారు. తప్పు చేస్తే చంద్రబాబే తనను వదిలిపెట్టరన్నారు.
ఉడత ఊపులకు తాము భయపడలేదు : ఆఖరికి మా అమ్మ భువనమ్మ, నా భార్య బ్రాహ్మణిపై కూడా కేసులు పెడతాం. అరెస్ట్ చేస్తామని మంత్రులు మాట్లాడారు. ఆ మంత్రులకు భయం పరిచయం చేసే బాధ్యత తనదని హెచ్చరించారు. సైకో బెదిరింపులకు, ఉడత ఊపులకు తాము భయపడలేదని స్పష్టం చేశారు. ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్ని ఇబ్బందులు పడినా ఓర్చుకున్నామన్నారు. ఒక పక్క యువగళం, మరోపక్క చంద్రబాబు భవిష్యత్తుకి గ్యారంటీ, మరోపక్క పవన్ కళ్యాణ్ వారాహి యాత్రతో సైకో భయంతో వణికిపోయారన్నారు. ఈ మూడు కార్యక్రమాలు ఆపాలనే అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 53 రోజుల పాటు ప్రజా పోరాటం జరిగిందని, చంద్రబాబు గొప్పతనం ప్రపంచం అంతా తెలిసిందన్నారు. ల్యాండ్, స్యాండ్, వైన్, మైన్ మాఫియా డాన్‌గా మారిన పిచ్చోడు మూడు నెలల్లో పర్మినెంట్గా జైలుకి పోవడం ఖాయమన్నారు. అవినీతికి పాల్పడిన టోటల్ వైసీపీ ఇన్ జైల్. జైలర్ ఎవరో తెలుసా..చంద్రబాబు..మీ తాట తీస్తారు. ఇది ఖాయం రాసిపెట్టుకోండని హెచ్చరించారు. మూడు నెలలు ఓపిక పట్టాలని టీడీపీ కార్యకర్తలను వేధించిన వైసీపీ వారికి వడ్డీతో సహా చెల్లిస్తా అని లోకేష్ స్పష్టం చేశారు.
నారా లోకేష్ ను కలిసిన గెయిల్ బాధితులు : పి.గన్నవరం నియోజకవర్గం నగరం గ్రామానికి చెందిన ఓఎన్ జిసి గెయిల్ బాధితులు యువనేత నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 2014 జూన్ 27న మా గ్రామంలోని ఓఎన్జీసీ-గెయిల్ పైపులైన్ల బ్లాస్టింగ్ జరిగింది. ఈ ప్రమాదంలో 22మంది చనిపోయారు, అనేకమంది క్షతగాత్రులయ్యారు. నష్టపోయిన వారికి అప్పటి టీడీపీ ప్రభుత్వ చొరవతో ఒక్కొక్కరికి రూ.25లక్షలు పరిహారం అందించింది. అయితే గెయిల్ యాజమాన్యం బాధితులు, గ్రామస్తులకు అప్పట్లో



ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదు.పేలుడులో 80శాతం కాలిపోయిన వారికి ప్లాస్టిక్ సర్జరీ చేయిస్తామని చెప్పి చేయించలేదు. గ్రామాన్ని దత్తత తీసుకుంటామని హామీ ఇచ్చి నేటికీ తీసుకోలేదు. పేలుడు ధాటికి బీటలు వారి ఇళ్ల స్థానంలో కొత్తవి కట్టిస్తామని చెప్పి, నేటికీ నిర్మించలేదు. పేలుడులో ధ్వంసమైన దేవాలయ నిర్మాణానికి రూ.80లక్షలు అంచనా వేసి, రూ.30లక్షలే ఇచ్చారు. గ్రామంలో ఫైర్ స్టేషన్ నిర్మిస్తామని చెప్పి, ఏర్పాటు చేయలేదు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మించి నిరుద్యోగులను ఆదుకుంటామని చెప్పి పట్టించుకోలేదు. పీ.హెచ్.సీ ని 100పడకల ఆసుపత్రిగా మారుస్తామని చెప్పి చేయలేదు. బ్లాస్టింగ్ సమయంలో నష్టపోయిన రైతులకు సారం కోల్పోయిన పొలాల్లో మట్టి కూడా తోలలేదు. గ్రామస్తులకు ఉచిత గ్యాస్, కరెంటు ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదు. ముస్లిం పంజాకు చెందిన 17.50 ఎకరాల్లో గెయిల్, ఓఎన్జీసీ ఆఫీసులు ఉన్నాయి, వాటికి పరిహారం చెల్లించడం లేదు. తొలగించిన పంజా స్థానంలో కొత్త పంజాను నిర్మించలేదని, మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ ప్రమాదం జరిగిన పదేళ్లు కావస్తున్నా ఓఎన్ జిసిగెయిల్ అధికారులు ఇప్పటివరకు బాధితులను ఆదుకోకపోవడం దురదృష్టకరమన్నారు.

## ఏపీలో వోటర్ల జాబితా అవకతవకలపై
# నేడు సుప్రీం విచారణ




న్యూఢిల్లీ : ఆంధ్ర ప్రదేశ్‌లో వోటర్ల జాబితాలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, దొంగ వోట్లు నమోదు చేస్తున్నారని, అర్హులైన వారి వోట్లు తొలగిస్తున్నారని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైన సంగతి విదితమే. ఎన్నికల సంఘం మాజీ కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ నేతృత్వంలోని సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంస్థ ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేసింది. ఆ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరగనున్నది. వాలంటీర్లు, గ్రామ/ వార్డు సచివాలయ సిబ్బందిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఆ పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. వాలంటీర్ వ్యవస్థ మాటున ఎన్నికలను ప్రభావితం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. చట్టవిరుద్ధంగా వ్యక్తిగత సమాచారం సేకరిస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలని సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంస్థ సుప్రీం కోర్టును కోరింది. ఏపీ ప్రభుత్వం వైసీపీ కార్యకర్తలనే వాలంటీర్లుగా నియమించిందని ఆరోపించింది. జీవో నం.104ను సస్పెండ్ చేయకపోతే ప్రజలకు తీరని నష్టమని వెల్లడించింది. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల ప్రాథమిక, రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంస్థ తన పిటిషన్‌లో వివరించింది.

## కేసీఆర్ కుటుంబానికి చర్లపల్లి జైలులో
# డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తా



మహబూబాబాద్ ప్రతినిధి నవంబరు 27,మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రజలను మోసం చేసిన కేసీఆర్ కుటుంబానికి చర్లపల్లి జైల్లో డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తాననిటి పీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో జరిగిన ప్రజా విజయభేరి సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. డోర్నకల్ కాంగ్రెస్ అభ్యర్థి రాంచందనాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు వేలాది మంది ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు రైతు బంధు ఈ నెల 3వతేదీ వరకు అందివ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం కోరినా పట్టించుకోలేదని, చివరకు 28వ తేదీన వేసేందుకు అనుమతి లభించిందన్నారు. అయితే మంత్రి హరీష్ రావు నోటి దూల కారణంగా నేడు రైతులకు రైతు బంధు అందకుండా పోయిందని, సాక్షాత్తు ఎన్నికల కమిషన్ హరిష్ రావు ఎన్నికల మోడల్ కండక్ట్ కోడ్ ఉల్లంఘించటం వల్లే రైతు బంధు నిలిపివేస్తున్నట్లు తెలిపిందన్నారు. అయితే రైతులు ఎవ్వరు బెంగ పడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.15వేలు రైతులకు బంధు అంస్తామని, కౌలు రైతులకు సైతం సాయం అందిస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంతోనే అన్ని విధాల మేలు జరుగుతుందని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. డోర్నకల్ గిరిజనులు ఎన్నో ఏళ్లుగా అణచివేతకు గురవుతున్నారని, ఇక్కడి ప్రజలకు కనీసం గ్రామానికి ఓ సింగిల్ టీచర్ పాఠశాలలు లేవన్నారు. డోర్నకల్ నియోజకవర్గం అయినప్పటికీ అభివృద్ధికి నోచుకోవటం లేదన్నారు. కనీసం విద్యా వసతులు, వసతి గృహాలు కూడా లేక డోర్నకల్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేవలం రెడ్యానాయక్ కుటుంబం తలా ఒక శాఖ పంచుకుని దోచుకుని, వారు వారి అనుచరులు మాత్రమే ఎదిగారని ప్రజలు మాత్రం వెనుకబడి పోయారన్నారు. రాంచందనాయక్ ను గెలిపిస్తే ప్రతి మండలానికి ఓ ప్రభుత్వ జూనియర్ కళాశాల, డోర్నకల్ లో డిగ్రీ కళాశాల, ప్రతి గ్రామానికి సింగిల్ టీచర్ పాఠశాలలు, రైతులకు మిర్చి యార్డు, సాగు నీటికోసం కృష్ణా జలాలు, ధాన్యం యార్డు ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల కరెంటు ఫ్రీ, రూ.2500 చేయూత, యువతకు ఉపాధి కలప్పన, విద్యార్థుల ఉన్నత విద్యకు భరోసా ప్రాంత అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నేతలు,సీఎం కేసీఆర్ లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని, ఎన్నికల్లో గెలువు కోసం ప్రజల వద్దకు వస్తున్నారని, ఇన్ని రోజులు ప్రజలు ఇబ్బందులు పడ్డా పట్టించుకోలేదన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు రాంచందనాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.


## మద్యం కేసులో తొందరపాటు చర్యలొద్దు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : మద్యం కేసులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడికి ఊరట లభించింది. ఈ కేసులో చంద్రబాబు, మాజీ మంత్రి కొల్లు రవీంద్రపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. సోమవారం ఈ కేసుపై హైకోర్టులో విచారణకు రాగా తీర్పును న్యాయస్థానం రిజర్వ్ చేసింది. గతంలో వాదనలు పూర్తికావడంతో లిఖిత పూర్వక వాదనలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు సోమవారం చంద్రబాబు, సీఐడీ తరపు న్యాయవాదులు లిఖిత పూర్వక వాదనలు సమర్పించారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు అరెస్ట్ చేయవద్దని, గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను కొనసాగించాలని హైకోర్టు స్పష్టం చేసింది. అనంతరం తీర్పును హైకోర్టు ధర్మాసనం రిజర్వ్ చేసింది. తీర్పు చెప్పే వరకు చంద్రబాబుపై ఎటువంటి తొందర పాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టుల ఆదేశాలు జారీ చేసింది. మద్యం కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు , మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్లపై ఏపీ హైకోర్టులో వాదనలు ముగిశాయి. ఇరువైపు వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ లో ఉంచింది. తాము తీర్పును వెలువరించేంత వరకు తొందరపాటు చర్యలు తీసుకోవద్దని సీఐడీని ఆదేశించింది. మరోవైపు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ లో ఉంచింది. మంగళవారం ఈ కేసులో తీర్పు వెలువడే అవకాశం ఉంది.మద్యం కేసులో తొందరపాటు చర్యలొద్దు : మద్యం కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును ఉన్నత న్యాయస్థానం రిజర్వు చేసింది. ఈ కేసులో తుది తీర్పు వచ్చే వరకు తొందరపాటు చర్యలొద్దని ఏపీ సీఐడీని హైకోర్టు ఆదేశించింది.

## అర్హత ఉన్న వారికి పథకం ఆగిందా?

గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : అవినీతికి తావు లేకుండా లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మహానేత వైఎస్సార్ అడుగు జాడల్లో సీఎం జగన్ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా పథకాలు అమలు చేశామని పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి అమలు చేసిన నాయకుడు సీఎంజగన్ అని సజ్జల తెలిపారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. సీఎం జగన్ సంక్షేమ పాలనను ప్రజలు గమనించారని, మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేశామని పేర్కొన్నారు. తూతూ మంత్రంగా కాదు. పక్కాగా అమలు చేసిన నేత సీఎం జగన్‌దేనని ప్రశంసించారు. ఎల్లో మీడియా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోందని సజ్జల మండిపడ్డారు. న్యూస్‌ను న్యూస్‌లా ఇవ్వకుండా సీఎం జగన్‌పై విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్లోమీడియా టీడీపీ కరపత్రం స్టేజ్ దాటిపోయిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వంద పథకాలు ఆపామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ఏమున్నాయని ప్రశ్నించారు. అర్హత ఉన్న వారికి ఎక్కడైనా పథకం ఆగిందా చెప్పాలంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు సవాల్ విసిరారు. 2014-18 మధ్య చంద్రబాబు ప్రజలకు ఏం చేశారు.



# తెలంగాణ ఎన్నికల పర్వం








# చిత్తు చిత్తుగా ఓడిద్దాం

- ప్రగతి పథం లో పయనిద్దాం ● అభివృద్ధి నిరోధకులు కాంగ్రెస్, బిజెపి పార్టీ వాళ్లు
- ఒకరేమో ఇందిరమ్మ రాజ్యం అంటరు ● ఇంకొకరేమో మతం మంటలు రేపుతడు
- గట్లాంటోళ్లు తెలంగాణ సమాజాన్ని ఉద్ధరిస్తారా ● ఓటరులారా బహుపరాక్
- షాద్ నగర్, చేవెళ్ల, సంగారెడ్డి, ఆందోల్ లలో ముఖ్యమంత్రి కేసీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీలను ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ద్రోహి అని మండిపడ్డారు. అదే విధంగా బిజెపికి మత పిచ్చి అని వ్యాఖ్యానించారు. ఆయన సోమవారం షాద్ నగర్, అందోల్ ,చేవెళ్ల ,సంగారెడ్డిలలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలలో పాల్గొన్నారు.రెండు పార్టీలపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన పక్షంలో తెలంగాణ సమాజానికి తీరని నష్టం వాటిల్లుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర సాధన కోసం తాను ఉద్యమించానని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనేక ఇబ్బందులకు గురి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ కోసం ఆవిర్భవించిన భారత రాష్ట్ర సమితి కి ఓటు వేసి భారీ మెజార్టీతో ప్రభుత్వం లోకి తేవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ రాజ్యం అనేది బూటకమని, కాంగ్రెస్ పాలనలోనే తొలి దశ, మలిదశ ఉద్యమాలను తీవ్రంగా అణచివేయడం జరిగిందని ఆరోపించారు. వందల మంది యువకులను, ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ కు ఉన్నదని మండిపడ్డారు. అలాంటి పార్టీని ఆదరిస్తే రాష్ట్రం అదోగతేనని హెచ్చరించారు.సంగారెడ్డి వరకు మెట్రో రైలు వస్తే ఈ ప్రాంత దశ మారిపోతుంది అని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. సంగారెడ్డికి బ్రహ్మాండమైన భవిష్యత్ ఉంటుందన్నారు. సంగారెడ్డి పట్టణం హైదరాబాద్లో అంతర్భాగం అయితా ఉన్నదని,మెట్రో రావాల్సిన అవసరం ఉంటదని,ఇస్నాపూర్ వరకు మొదటి దశలో, రెండో దశలో సంగారెడ్డి వరకు తీసుకురావాలని చెప్పారు. క్రితం సారి బీఆర్ఎస్ అభ్యర్థిని ఓడగొట్టినా సంగారెడ్డి మీద అలగలేదని ,సంగారెడ్డికి మెడికల్ కాలేజీ తెచ్చిపెట్టానన్నారు.దాంతో పాటు నర్సింగ్, పారామెడికల్ కాలేజీలు వస్తున్నాయని ,సంగారెడ్డికి బ్రహ్మాండమైన భవిష్యత్ ఉంటది అని కేసీఆర్ పేర్కొన్నారు.సంగారెడ్డితో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, ఇక్కడ మంచిగా పని చేసే ఎమ్మెల్యే ఉంటే, హైదరాబాద్ సంకలోకి వచ్చింది సంగారెడ్డి కాబట్టి కాలుష్య రహితమైన పరిశ్రమలు, విద్యాసంస్థలు వచ్చే అవకాశం ఉంటదన్నారు. ఇప్పటికే కొన్ని వచ్చాయని,ఇంకా బ్రహ్మాండంగా వస్తాయని,ఒకప్పుడు హైదరాబాద్లో ఉండి ఇక్కడకు వచ్చిపోయేది ఉద్యోగులని,ఇప్పుడు సంగారెడ్డిలో ఉండి హైదరాబాద్కు పోయి వస్తున్నరన్నా రు. ఆ మార్పు వచ్చింది. సంగారెడ్డి బాగా పెరిగింది కాబట్టి ఆ మార్పు వచ్చింది. నేను పాత మెదక్ జిల్లా మీ బిడ్డను. ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే అని పెద్దలు చెప్పారు. జన్మభూమి మీద ఎవరికైనా సరే, ఎక్కడున్న ప్రేమ ఉంటది. అందుకే సంగారెడ్డితో నాకు అనుబంధం ఉంది. ఈసారి దయచేసి మళ్ల నేను అలిగేటట్టు చేయకండి ప్రభాకర్ను గెలిపించండి లాభం జరుగుతది అని కేసీఆర్ చెప్పారు. సంగారెడ్డిలో నేను తిరగని గల్లీ ఉన్నదా..? నాల్సాబ్ గడ్డ నుంచి మొదలుకుంటే ప్రతి గల్లీలో నేను పాదయాత్ర చేశాను. ప్రజల అవసరాలు తీర్చడానికి ఇక్కడ మొత్తం పాదయాత్ర చేశాను. మీ అందరికి తెలుసు ఆ విషయం. సాయంత్రం దుర్రుమని హైదరాబాద్ పోకపోయేది. ఇక్కడే గెస్ట్ హౌజ్లో ఉండి పొద్దున లేచి పాదయాత్రలు చేసేది. మీ మధ్యలోనే తిరిగేది.. అలా అనేక కార్యక్రమాలు చేశాను అని కేసీఆర్ గుర్తు చేశారు.ఆ పార్టీకి మంటలు పెట్టడమే తెలుసు ఇవాళ ఒక పార్టీ మతం అంటడు. ఇంకో పార్టీనేమో ఇందిరమ్మ రాజ్యం అంటడు. మూడు గంటల కరెంట్ అంటడు. ధరణి తీసేస్తం అంటడు. ఒక పార్టీకి మతం పిచ్చి లేవుడు మంటలు పెట్టడం తప్ప ఏం తెల్వది. ఎంతసేవు మసీదులు తవ్వుదామా, దర్గాలు తవ్వుదామా ఈ పని తప్ప ఇంకో పని రాదు ఆ పార్టీకి. ప్రజలను డివైడ్ చేస్తది. కాబట్టి జాగ్రత్త ఆలోచించి ఓటు వేయాలి. ఓటు మన తలరాతను మారుస్తది అని కేసీఆర్ పేర్కొన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టు పెట్టుకున్నాం. సింగూరు నిండు కుండలా బ్రహ్మాండంగా కాళేశ్వరంతో లింక్ చేస్తున్నామని,ఒకసారి అది లింక్ అయిపోయిందంటే, సంగమేశ్వర, బసవేశ్వర అయిపోతే సంగారెడ్డి, జహీరాబాద్, అందోల్, నారాయణ్ఖేడ్ అంతా సస్యశ్యామలం అయితదిన్నారు.సాగు, మంచి నీళ్లు వస్తాయని ,అందరికీ మంచి జరుగుతది అని కేసీఆర్ తెలిపారు.

# పోల్ మేనేజ్‌మెంటే కీలకం

- దృష్టి సారించిన అభ్యర్థులు ● ఓటుకు రూ.5 వేల వరకు పంపిణీ..!
- తెలంగాణలో హోరాహోరీగా సాగుతున్న ప్రచారం
- కాంగ్రెస్ బలమైన చోట చ్చ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో హోరాహోరీగా సాగుతున్న ఎన్నికల ప్రచారానికి మంగళవారంతో తెరపడనుంది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు పోల్ మేనేజ్మెంట్ పై దృాఎష్టి సారించారు. ఇప్పటికే చాలా మంది అభ్యర్థులు గ్రామాల్లోకి డబ్బు తరలించినట్లు వార్తలు వస్తున్నాయి. స్థానిక పరిస్థితులు, గెలుపు అవకాశాల ఆధారంగా డబ్బు పంపిణీ చేయడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. జనరల్ అభ్యర్థుల నియోజకవర్గాల్లో భారీగా డబ్బు ఖర్చు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా కరీంనగర్, వేములవాడ, మునుగోడుతో పాటు పలు నియోజకవర్గాల్లో భారీగా డబ్బు ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది.కొన్ని చోట్ల ఓటుకు రూ.5000 వరకు కూడా ఇస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇక చాలా చోట్ల ఓటు రూ. 2000 నుంచి రూ.3000 వరకు ఇస్తున్నారని తెలుస్తోంది. డబ్బుతో పాటు మద్యం పంపిణీ కూడా భారీగానే జరుగుతోంది. కొని నియోజకవర్గాల్లోనే అభ్యర్థులు దాదావు లక్ష మంది ఓటర్లకు డబ్బు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇక్కడ ఎన్నికల అధికారులు, పోలీసులు నామమాత్రమేంగానే మిగిలిపోయారనే వార్తలు వస్తున్నాయి.ప్రచారం కంటే పోల్ మేనేజ్ మెంట్ ముఖ్యమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా అధికార పార్టీ అభ్యర్థులకు పోల్ మేనేజ్ చేయవచ్చు లేదా మెంట్ చేయడానికి కాస్త సులభంగా ఉంటుందని వివరిస్తున్నారు. అయితే చాలా మంది అభ్యర్థులు డబ్బులు పంచిన తర్వాత వారితో ప్రమాణాలు చేయించుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఓ కీలక నియోజకవర్గంలో ఓ ప్రధాన పార్టీ అభ్యర్థి ఓటుకు రూ.5000 చొప్పున పంపిణీ ప్రారంభించినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఓ నియోజకవర్గంలో భారీగా డబ్బులు పంచుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. డబ్బుల పంపిణీ నేపథ్యంలో ఎన్నికల అధికారులు అప్రమత్తమయ్యారు. ఏ చిన్న సమాచారం వచ్చినా వెళ్లి తనిఖీలు చేస్తున్నారు. అయితే ఇవన్నీ నామమాత్రవు తనిఖీలేనని ప్రచారం జరుగుతోంది. తెలంగాణ ఎన్నికలు దేశంలోనే ఖరీదైన ఎన్నికలుగా మారే అవకాశం ఉందని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కొత్త అస్త్రాలకు పదును

- కీలక ప్రకటనల దిశగా కసరత్తు ● యువత, మహిళలపై ఫోకస్ ● క్షేత్రస్థాయి పరిస్థితులపై కేసీఆర్ సమీక్ష ● పోలింగ్ నాటికి ఓటర్లను మరింతగా ప్రభావితం చేయాలని నిర్ణయం
- అసంతృప్త ఓటర్లను మచ్చిక చేసుకునే దిశగా యత్నం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : పోలింగ్ కు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో హ్యాట్రిక్ విజయం కోసం ముఖ్యమంత్రి మరియు భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో విజయం చేజారకూడదనే దృాఎడనిశ్చయంతో ఆయన ఉన్నారు .ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులపై ఆయన సమీక్ష నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం పట్ల ఓటర్లు పలు ప్రాంతాల్లో అసంతృాఎప్తితో ఉన్నారని నిర్ణయానికి ముఖ్యమంత్రి వచ్చారు. దీంతో అసంతృాఎప్తికి విరుగుడుగా ఏమి చేయాలని దిశగా కసరత్తు చేశారు. వాస్తవానికి తెలంగాణ ఎన్నికలకు కౌంట్ డౌన్ కొనసాగుతోంది. మరో మూడు రోజుల్లో పోలింగ్ జరగనుంది.. మూడు ప్రధాన పార్టీల ముఖ్య నేతలు ఎన్నికల వ్యూహాల్లో బిజీగా ఉన్నారు. ప్రధాని మోదీ,కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ హైదరాబాద్ లోనే మకాం వేసారు. కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీల మధ్య నువ్వా నేనా అన్నట్లుగా పోటీ కొనసాగుతోంది. ఈ సమయంలో సీఎం కేసీఆర్ గేర్ మార్చుతున్నారు. చివరి రెండు రోజుల్లో కొత్త అస్త్రాల ప్రయోగానికి సిద్ధమయ్యారు. కేసీఆర్ నిర్ణయాలు కలిసి వస్తాయా,హ్యాట్రిక్ విజయం తెచ్చిపెడతాయా అనేది ఉత్కంఠ గా మారింది.తెలంగాణలో కాంగ్రెస్ కు అనుకూల పరిస్థితులు ఉన్నాయని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. 80 సీట్లు సాధిస్తామని కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. విజయం తమదేనని బీఆర్ఎస్ ముఖ్య నాయకత్వం చెబుతోంది. ఈ సమయంలో కాంగ్రెస్ కు కలిసొచ్చే అంశాల పైన కేసీఆర్ కీలక సమీక్ష చేసారు. ప్రచారం తుది దశకు చేరటంతో నియోజవర్గాల వారీగా ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు.సర్వే నివేదికలను సమీక్షించారు. ఎక్కడ కాంగ్రెస్ ఆధిక్యంలో ఉంది, ఏ అంశాలు ప్రభావితం చూపుతున్నాయనే వాటి పైన కసరత్తు చేసిన కేసీఆర్, ఇప్పుడు చివరి రెండు రోజుల్లో తన వ్యూహం మార్చేందుకు సిద్ధమయ్యారు. ఈ రెండు రోజుల ప్రచార సభల్లో కీలక ప్రకటనలు చేయబోతున్నట్లు విశ్వసనీయ సమాచారం.కాంగ్రెస్ ప్రధానిగా సీఎం కేసీఆర్ వైఖరి,అమలు కాని హామీలు,మహిళలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు,నిరుద్యోగ యువత పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. యువత బీఆర్ఎస్ కు దూరం అవుతున్నట్లు ఆ పార్టీ నేతలు గుర్తించారు. అదే ఇప్పుడు కాంగ్రెస్ కు అనుకూలంగా మారుతోంది. అదే సమయంలో మహిళల మద్దతు ఎవరి వైపు ఉందనేది కేసీఆర్ ప్రత్యేకంగా సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. ప్రతీ నియోజకవర్గంలో క్షేత్రస్థాయి లో వాస్తవ పరిస్థితులను సమీక్షించిన కేసీఆర్, పార్టీ శ్రేణులకు కీలక దిశా నిర్దేశం చేసారు. మరో రెండు మూడు కొత్త పథకాలతో జనంలోకి వెళ్లాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల సమాచారం. గ్రామీణ ప్రాంత ప్రజలను దృాఎష్టిలో పెట్టుకొని కొత్త హామీలు ఇస్తే జనం ఆలోచన ఖచ్చితంగా మారుతుందని భావిస్తున్నారు. ఈ మూడు రోజుల ప్రచారంలో కేసీఆర్ వీటినే బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది.ప్రత్యేకించి యువతను ఆకట్టుకోవటంతో పాటుగా,మహిళా ఓట్ బ్యాంక్,గ్రామీణ ఓటర్లను తమ వైపు తిప్పుకోవటమే లక్ష్యంగా ఈ నిర్ణయాలు ఉంటాయని చెబుతున్నారు. అయితే, కేసీఆర్ చివరి నిమిషంలో చేసే ఈ ప్రకటనల ద్వారా ఏ మేర ఓటర్ల పైన ప్రభావం ఉంటుందనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది. అదే విధంగా కాంగ్రెస్ ఆధిక్యంలో ఉన్న నియోజకవర్గాల్లో వెంటనే చేపట్టాల్సిన కార్యాచరణ పైన కేసీఆర్ రోడ్ మ్యాప్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రత్యేకించి కాంగ్రెస్ ముఖ్య నేతలు పోటీ చేస్తున్న నియోజకవర్గాల పైన ప్రత్యేకంగా బీఆర్ఎస్ ఫోకస్ చేసింది. ఎన్నికల వార్ రూం ల నుంచి ఎప్పటికిప్పుడు సమాచారం సేకరిస్తోంది. దీంతో, తెలంగాణలో ఇప్పుడు కేసీఆర్ ఏ ప్రకటనలు చేయబోతున్నారు,ఎలాంటి మార్పు వస్తుందనేది ఆసక్తి కరంగా మారుతోంది. ఈ నేపథ్యంలోనే క్రితం రోజు మంత్రి కేటీఆర్ వివిధ దేశాలలో ఉంటున్న యువత కోసం మరియు వారి ఉద్యోగ మరియు భద్రతకు సంబంధించి ఎన్నికల అనంతరం చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికే ప్రవాస భారతీయులలో ముఖ్యంగా తెలుగు ప్రజలు వివిధ దేశాల్లో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అయితే వారిపై ప్రత్యేకంగా దృాఎష్టి సారించే దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఇప్పటికే నిర్ణయించారు . ఈ క్రమంలోనేఆదిశగా కార్యచరణ త్వరలోనే ముమ్మరం కానున్నది.

# బడుగుల పక్షపాతి కేసీఆర్


- ఇంటింటి ప్రచారం ముమ్మరం ● మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వివిధ ప్రభుత్వ పథకాల క్రింద నిర్మించిన పేద ప్రజల ఇండ్ల రుణాలను మాఫీ చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతిగా నిలిచారని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం సికింద్రాబాద్ బన్సీలాల్ పేట డివిజన్ లోని ఉప్పలమ్మ టెంపుల్, సిసి నగర్ ఫేస్3లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మహిళలు మంత్రికి మంగళ హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. గత ప్రభుత్వాలు పేద ప్రజలకు ఇండ్ల నిర్మాణం కోసం నామమాత్రవు ఆర్థిక సహాయం అందజేయగా, లబ్ధిదారులు బ్యాంకుల నుండి రుణాలు పొంది ఇండ్లను నిర్మించుకున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రుణాలను మాఫీ చేయడమే కాకుండా సొంత ఇల్లు లేని పేదల కోసం అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందని చెప్పారు. అంతే కాకుండా 50 సంవత్సరాల లో జరగని అభివృాఎద్ధి ని తొమ్మిది న్నర సంవత్సరాల లో చేశామని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు కూడా దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రం లో అమలు అవుతున్నాయని చెప్పారు. ఢిల్లీ నుండి, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే నాయకులు ఇచ్చే హామీలతో ప్రజలకు ఏం మేలు జరగదు అన్నారు. తమ ప్రభుత్వం తోనే అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. మళ్ళీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే 400 రూపాయలకు గ్యాస్ సిలెండర్, 15 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందించబడుతుందని వివరించారు. నిత్యం మీ మధ్యలో ఉంటూ మీకు అన్ని విధాలుగా అండగా ఉంటున్న తనను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంత్రి వెంట కార్పొరేటర్ కుర్మ హేమలత, నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్, అబ్బాస్, రజాక్, ఫహీం, తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కావాలా - కాంగ్రెస్ కావాలా

- ఆ పార్టీ వస్తే అన్ని అగచాట్లే ● ఇందిరమ్మ రాజ్యం అంటే ఆకలి చావులే ● మంత్రి కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: పనికిరాని వాగ్దానాలతో వస్తున్న కాంగ్రెస్ ను ఎన్నికల్లో ఛీ కొట్టాలని మంత్రి కేటీఆర్ పిలువునిచ్చారు. తెలంగాణ ప్రజానీకం ఎన్నికల్లో చైతన్యవంతులై రాష్ట్ర సమితి పార్టీ ని ఎన్నుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచార గడువు ముగియనున్న నేపథ్యంలో సోమవారం ఆయన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో సుడిగాలి పర్యటన జరిపారు. తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాము చేసిన అభివృాఎద్ధి అంతా ప్రజల కళ్ళముందే ఉన్నదని తెలిపారు. అందువల్ల మరొక పార్టీ అవసరమేమి ఉంటుందని ప్రశ్నించారు. కరెంటు కావాలంటే భారత రాష్ట్ర సంత పార్టీని ఎన్నుకోవాలని అన్నారు. కష్టాలు కాంగ్రెస్ కు ఓటేయాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఆకలి చావులే అని మంత్రి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పారు. రైతుబంధు ఆగిపోవడానికి కాంగ్రెస్ పార్టీయే కారణం అని ఆరోపించారు. దేశంలో 24 గంటల పాటు కరెంటు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అని మంత్రి కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు లేకపోవడంతో ఎంత ఇబ్బంది పడ్డామో రైతులందరూ గుర్తు చేసుకోవాలని చెప్పారు. ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు 3 గంటలు కరెంటు చాలని అంటున్నారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఆకలి చావులేనని ఆరోపించారు.మైనార్టీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెట్టిందని అన్నారు. రైతుబంధు ఆగిపోవడానికి కాంగ్రెస్ పార్టీయే కారణం అని ఆరోపించారు. ఆ పార్టీ నాయకులు ఫిర్యాదు చేయడం వల్లే మరో సారి రైతుబంధును నిలిపివేశారని చెప్పారు. ఈ పరిణామంతో రైతులెవరూ ఆందోళన చెందకూడదని సూచించారు. మళ్లీ బీఆర్ఎస్ తెలంగాణ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్ కు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి కేటీఆర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ వస్తే కరెంటు కష్టాలు తప్పవని అన్నారు. కరెంట్ కావాలో, కాంగ్రెస్ కావాలో ప్రజలు తేల్చుకోవాలని మంత్రి సూచించారు. 24 గంటల కరెంట్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని అన్నారు. దేశంలో 16 రాష్ట్రాల్లో ఎక్కడలేని విధంగా పీఎఫ్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అని మంత్రి తెలిపారు. అధికారంలోకి వస్తే ధరణి రద్దు చేస్తామని బట్టి విక్రమార్క మాట్లాడటం సిగ్గు చేటని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా రైతుబంధు దుబారా అని అన్నారని, అది సిగ్గు చేటని మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో పది రోజుల్లో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ సర్కార్ అని అన్నారు. కేసిఆర్ పాలనే ప్రజలకు శ్రీరామ రక్ష అని తెలిపారు. ఏడవాలని అనుకుంటే కాంగ్రెస్ కు ఓటు వేయాలని, నవ్వాలని అనుకుంటే బీఆర్ఎస్ కు ఓటు వేయాలని కోరారు.

# రైతు బంధుపై కాంగ్రెస్ కుట్ర

**భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత డాక్టర్ దాసోజు శ్రవణ్ మండిపాటు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : రైతుబంధుపై కాంగ్రెస్ పార్టీ మళ్ళీ పెద్ద కుట్ర చేస్తోందని, తన రక్తాన్ని చెమటగా మార్చి అన్నం పెట్టె రైతన్నకు భరోసా కేసీఆర్ రైతుబంధు లాంటి పథకం అమలు చేస్తుంటే,మరోపక్క రేవంత్ నేతృాఎత్వంలోని కాంగ్రెస్, బిజేపీతోకుమ్మక్కై రైతు నోట్లో మన్నుకొడుతూ రైతుబంధుని నిలిపివేసే దుర్మార్గమైన కుట్ర చేస్తోందని భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. దయచేసి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్, బిజేపీ కుట్రలకు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. సోమవారం తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా రైతుభీమా, రైతుబంధు, రైతురుణమాఫీ పథకాలకు దాదావు లక్ష కోట్ల రూపాయిలు ఖర్చు చేశారు కేసీఆర్, గిట్టుబాటు ధరలు, పుష్కలంగా సాగునీరు, 24 గంటల ఉచిత కరెంట్, రైతు వేదికలు ఇలా అద్భుతమై రీతిలో రైతులకు కేసీఆర్ అండగా వుంటే... ఇది చూసి ఓర్వలేని రేవంత్ కాంగ్రెస్, బిజేపీతో కుమ్మక్కై ఎన్నికల కమీషన్ పై ఒత్తిడి తెచ్చి దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. రైతుబందు వస్తే రేవంత్ ఎందుకు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారు ,రైతులు చల్లగా వుంటే రేవంత్ రెడ్డికి ఎందుకు కడుపుమంట, రేవంత్ రెడ్డి ఎందుకు రైతు బంధుని ఆపే కుట్ర చేస్తున్నాడు అని ప్రశ్నించారు. రైతు బంధు పథకాన్ని నిలిపివేయాలని కోరుతూ టీపీసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మాణిక్ రావ్ ఠాక్రే అక్టోబర్లో భారత ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించారని,దీంతో కేసీఆర్ రైతుబందు నిరంతరంగా సాగే పథకం. రైతులు విత్తనాలు వేసే ఈ సమయంలో వాళ్లకి అప్పులు, వడ్డీ బెడద లేకుండా వుండాలంటే ఖచ్చితంగా పథకం అమలు కావాలని ప్రజంటేషన్ ఇవ్వడంతో ఈసీ అనుమతి ఇచ్చిందన్నారు. ఈ అనుమతి రాగానే రేవంత్ రెడ్డి మళ్ళీ రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని ఈసీకి లేఖ రాశారని,తాజాగా టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ కూడా రైతు బంధుపై ఫిర్యాదు చేశారని,చిల్లర రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ లక్షలాది రైతుల జీవితాలతో చెలగాటమాడడం అన్యాయం అని దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. రైతు బంధు సొమ్ము పంపిణీని కాంగ్రెస్ నేతలు ఎలా అడ్డుకున్నారో ఆధారాలతో సహా మీడియాకు చూపించారు.లేఖ రాసిన రేవంత్ రెడ్డి సిగ్గు శరం లేకుండా ఇది తన లేఖ కాదని దాటవేత ధోరణిని ప్రదర్శిస్తున్నారని,నిజంగా రేవంత్ రెడ్డికి దమ్ముంటే లేఖరాశామని ఒప్పుకోవాలని,దొంగ రాజకీయాలు ఎందుకు, నిన్నటి వరకూ రేటంత రెడ్డిగా వున్న రేవంత్, ఈ రోజు రైతుల పాలిట రాబంధు రెడ్డిగా మారిండు అని ధ్వజమెత్తారు.

# అపోజిషన్ల ఉండి అరిగోస పెడుతుండ్రు

- తెలంగాణ వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ ● కాంగ్రెస్ వల్లనే రైతుబంధు ఆగింది
- వ్యవసాయం దండగ అన్నోడికి వారసుడు రేవంత్ రెడ్డి ● మండిపడ్డ మంత్రి హరీశ్రావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తన వల్లనే రైతుబంధు ఆగిపోయిందంటూ కాంగ్రెస్ పార్టీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నదని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి హరీష్ రావు ఖండించారు. తెలంగాణ భవన్ లో సోమవారం ఆయన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను తోసివుచ్చారు.వ్యవసాయం దండగ అన్నోడికి వారసుడు రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ప్రారంభం నాటి నుండి రైతాంగ వ్యతిరేక చర్యలు పాల్పడుతున్నదని,అధికారంలో ఉన్నవుడు కూడా కాంగ్రెస్ అదే పరిస్థితి కొనసాగించిందని హరీశ్రావు ధ్వజమెత్తారు.కాంగ్రెస్ పార్టీ అర్ధరాత్రి వూట కరెంట్ ఇచ్చి అరిగోస పెట్టిందని,ఎరువులు ఇవ్వకుండా రైతులను బాధ పెట్టిందన్నారు. 2009లో ఉచిత కరెంట్ అని ఉత్త కరెంట్ చేసిందని,ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టలేదని ,నీళ్ళు ఇవ్వలేదన్నారు. సాగు, మంచినీళ్ల కోసం అసెంబ్లీ వద్ద తాము ధర్నా చేస్తే పట్టించుకోలేదని నాడు అధికారంలో ఉండి రైతులను గోస పెట్టిందన్నారు. నేడు ప్రతిపక్షంలో ఉండి కూడా గోస పెడుతున్నది అని హరీశ్రావు నిప్పులు చెరిగారు.అక్టోబర్ 23న మాణిక్ రావు థాక్రే రైతుబంధు వేయొద్దు అని ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేశారని హరీశ్రావు గుర్తు చేశారు. రైతుబంధు ఆపాలని రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో మీటింగ్ పెట్టి చెప్పారని ,భట్టి విక్రమార్క రైతుబంధు దుబారా అంటే, రేవంత్ రైతులను బిచ్చగాళ్లు అని అన్నారని పేర్కొన్నారు. రైతుబంధును అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీనే అని మండిపడ్డారు. ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ ఫెవికాల్ బంధం అని తప్పు మాట్లాడుతారని,రైతుల నోటి కాడి బుక్కను లాగేసిన కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దొంగే దొంగ అన్నట్టు ఉందన్నారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్కు నవంబర్ 30న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి అని హరీశ్రావు సూచించారు.రాష్ట్రంలోని పదేళ్ల పాలనలో, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సమర్ధవంతమైన



నాయకత్వంలో రాష్ట్రాన్ని ఎంతగానో అభివృాఎద్ధి చేశామని వివరించారు.తెలంగాణలో అత్యధిక అభివృాఎద్ధి చేసింది కేసీఆరే అన్నారు. మూడోసారి సీఎంగా పగ్గాలు చేపట్టిన అనంతరం కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టనున్నట్లుగా హరీశ్ తెలిపారు.బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వస్తే రూ.400కు గ్యాస్ సిలిండర్, మహిళలకు రూ.3000 ఆర్థిక సాయం, అసైన్డ్ భూములకు పట్టాలు అందిస్తామని హరీశ్ హామీ ఇచ్చారు.

విశాఖపట్నం హార్బర్లో బోటు ప్రమాదం మద్యం పార్టీలో ఒకవ్యక్తి మద్యంతాగి విచక్షణా రహితంగా కాల్చిన సిగరెట్ వేరే బోటుపైకి విసరడంతో మంటలు చెలరేగి, వారి నిర్లక్ష్యానికి మూల్యంగా కోట్ల నష్టం వాటిల్లింది. ఎక్కడెనా ఏదెనా సంఘటన జరిగినప్పుడు మీడియా మొదలుకొని అందరూ తెగ హడావిడి చేయడం, తర్వాత దాన్ని గురించి మరచిపోవడం షరా మామూలే! అనుకోని సంఘటనలతో ప్రభుత్వానికి ఎక్స్గ్రేషియా రూపంలో కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోంది. ప్రజాధనం ఈరకంగా కూడా వృాఎధా అవుతోంది. రాజుల కాలంలో మొదలెన 'సురాపానం' తర్వాత వెద్య చికిత్స సమయంలో మత్తుకోసం, ఆ తర్వాత తరాల్లో అది అలవాటెన సారాపానంగా మారి మనదేశంలోని స్వదేశీ మద్యంతో బ్రిటిష్ వాళ్ళ పుణ్యాన విదేశీ మద్యంతోడె నేటికి మద్యం సేవించేవారి సంఖ్య దేశవ్యాప్తంగా 50% శాతానికి దగ్గరవుతోంది. ఇందులో టీనేజి యువత, కొన్ని రాష్ట్రాల్లో మహిళలు కూడా ఉండడం దురదృాఎష్టం. 1952 ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఒకసారి మద్యనిషేదం చేసి ఎత్తేశారు. తదుపరి 1994లో

## మద్యం మహమ్మారిని అరికట్టాలిందే

ఆంధ్రప్రదేశ్లో ఎన్టీ రామారావు గారి ప్రభుత్వం మద్య నిషేధం విధించి చాలా వరకు అమలు చేయగలిగింది. ఆతరువాత వచ్చిన ఆదే పార్టీ ప్రభుత్వం సరిహద్దు రాష్ట్రాలవల్ల పూర్తిగా నిషేధం అమలు కావడంలేదని, ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లుతుందనే కారణం సాకుగా ఎత్తివేయడం జరిగింది. ప్రస్తుత ప్రభ్వుతం కూడా థలవారీ నిషేధం చేస్తామని హామీ ఇచ్చినా పూర్తిస్థాయి అమలుకు నోచుకోలేదు. మద్య నిషేధం దిశగా ఏ ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నంలోను చిత్తశుద్ధి కనిపిం చ డంలేదు. కేంద్ర ప్రభుత్వానికి గాని, రాష్ట్ర ప్రభుత్వాలకు గాని అతి పెద్ద ఆదాయవనరుగా ఉండడంవల్ల ఏ ప్రభుత్వం వచ్చినా మద్య నిషేధంపై వెనకడుగు పడుతోంది. ప్రభుత్వ పర్యవేక్షణ తక్కువగా ఉన్న అనేక గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ కల్లు, నాటుసారా, చీప్లిక్కర్లు సేవిస్తూ ఒళ్ళు, ఇల్లు గుల్ల చేసుకుంటూ అనారోగ్యం పాలె అనాగరికంగా ప్రవర్తిస్తున్నారు. ఇక నగరాల్లో పూర్తిగా లెసన్స్ పొందిన బార్లలోను, పబ్బుల్లోను, క్లబ్బుల్లోను మందు సేవించడం నాగరితలో భాగమెంది. అన్ని వ్యవస్థల్లో పాకిన అవినీతి లాగానే ఈ వ్యసనం కూడా వేగంగా వ్యవస్థలకు పాకడంవల్ల దీని కట్టడికి ఎవరూ పట్టుపట్టడంలేదు. చిన్న చిన్న వీధుల్లో మహిళలు గోలచేసినా వాళ్ళ గోడు ఎవరు పట్టించుకోరు. మధ్యతరగతి కుటుంబాల్లో మరణ మృాఎదంగాలను మ్రోగిస్తున్న ఈ అలవాటు మనదేశానికి క్యాన్సర్ కన్నా ప్రమాదమెనది. హైవేల మీద బార్లు పెద్ద పెద్ద రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. రెసిడెన్షియల్ ఏరియాల్లోను, స్కూల్స్, కాలేజీలు, ఆలయాలకు సమీపంలో కూడా ఈ షాపులకు పర్మీషన్లు పొందదంవల్ల విద్యార్థులకు, మహిళలకు, సామాన్య ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతోంది. పర్యాటక ప్రాంతాల్లోను, పవిత్ర కార్తీక వనభోజనాల్లో సైతం మద్యంసేవించడం భాగమెపోయింది. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ధైర్యంచేసి నిషేధం విధిస్తే అన్ని రాష్ట్రాలకు తప్పనిసరి అవుతుంది. ఈ ఆదాయవనరుల్లో భాగస్వామ్యం పొందినట్లు చెప్పబడుతున్న అనేక మంది రాజకీయనాయకులు లిక్కరు కుంబకోణం అంటూ ఇప్పటికీ కేసులు ఎదుర్కొంటునే ఉన్నారు. అయినా నిషేధం దిశగా అడుగులు పడవు. పూర్తి స్థాయి నిషేధం చేయలేకపోయినా మందుసేవించి రోడ్డుమీద, బెకుల మీద, ఇండ్లల్లో మహిళల మీద, విధి నిర్వహణ సమయంలోను అనుచితంగా ప్రవర్తించేవాళ్ళనెనా కనీసం కట్టడి చేయలేకపోతే విశాఖపట్నం లాంటి ప్రమాదాలు ఎక్కడెనా ఎన్నైనా జరిగి తగిన భారీ మూల్యంచెల్లించుకోవాల్సి రావచ్చు.

# రైతుబంధుపై క్షేత్రస్థాయిలో రచ్చ రచ్చ- పార్టీలకు మచ్చ

● అన్నదాత చుట్టు పార్టీల పరిభ్రమణం ● ఖాతాల్లో నిధుల జమపై కొనసాగిన రాద్ధాంతం
● పరస్పరం కొనసాగుతున్న దూషణల పర్వం ● రాజకీయ లబ్ది పొందేందుకు శతవిధాల ప్రయత్నం
● అనుమతిని ఈసీ వెనక్కి తీసుకోవడంపై భిన్నాభిప్రాయాలు




వి. వీరాంజనేయులు,
సూర్య బ్యూరో, 9392234163

ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రైతుబంధు అంశం హాట్ టాపిక్ గా మారింది. రైతుబంధు కేంద్ర బిందువుగా మారిన నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి మరియు కాంగ్రెస్ పార్టీలు పరస్పరం నిందించుకున్నాయి.
పనిలో పనిగా రాజకీయ లబ్ది పొందేందుకు శతవిధాల ప్రయత్నించడం జరిగింది. రైతుబంధు నిధుల విడుదలలో కాంగ్రెస్ మోకాలడ్డిందని బి. ఆర్. ఎస్ ఆరోపించింది. కాంగ్రెస్ కూడా తాము అన్నదాతలకు వ్యతిరేకం కాదని స్పష్టం చేయడం జరిగింది. రైతుబంధు టాపిక్ తో రెండు పార్టీలు కూడా ప్రచారంలో దుమ్ము రేపాయి. నిధుల విడుదలకు ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మరోసారి రైతుబంధు వ్యవహారం చర్చనీయాంశమైంది. అయితే రైతుబంధు నిధులను విడుదల చేయవద్దంటూ తాజాగా మళ్లీ ఈసీ ఆదేశాలు ఇవ్వడం మరొక సారి చర్చకు ఆస్కారం ఏర్పడింది.ఎన్నికల ప్రచారంలో రైతుబంధు అంశాన్ని పదే పదే ప్రస్తావించడం ద్వారా రాజకీయ పార్టీలు అప్రతిష్టను మూటగట్టుకున్నాయని అంచనా.
ఇప్పటికే దీనికోసం తెలంగాణలో రైతు బంధు పంపిణీ పైన ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. రైతుబంధుకు ఇచ్చిన అనుమతిని ఈసీ వెనక్కి తీసుకోవడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఏటా యాసంగి రైతుబంధును నవంబరు, డిసెంబరుల్లోనే పంపిణీ చేస్తున్నారు. ఈ సారి నవంబరు ముగుస్తున్నా, సీజన్ ముంచుకొస్తున్నా నగదు సాయంపై స్పష్టత లేకపోవడంతో పెట్టుబడికి ఇబ్బంది తలెత్తుతుందని రైతులు కలత చెందారు.
ఈ నేపథ్యంలో సీఈసీ తొలుత కనికరించింది. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగా ఈ నెల 24 నుంచి రైతుబంధు పంపిణీ చేయొచ్చంటూ అనుమతిచ్చింది. నగదు సాయానికి అనుమతి ఇస్తూనే సీఈసీ షరతులు విధించింది. ఎన్నికల ప్రచారం ముగిశాక పంపిణీ చేయొద్దని స్పష్టం చేసింది. ఈ పరిస్థితులు ఇలా ఉండగానే రైతుబంధు వ్యవహారం మలుపులు జరుగుతున్నది రాజకీయ రచ్చను కొనసాగిస్తున్నది.ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్కు 48 గంటల ముందు అంటే, ఈ నెల 28తో ప్రచార ఘట్టం ముగుస్తుంది. అంటే మంగళవారం నాటికి మాత్రమే రైతుబంధు పంపిణీకి ప్రభుత్వానికి అనుమతి ఉంది. ఈలోపే రైతుబంధు పంపిణీకి ఈసీ అనుమతి నిరాకరించటం సంచలనం సృాఎష్టించింది. ఈ నెల 25, 26, 27 తేదీల్లో బ్యాంకులకు సెలవులు ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొంది.29, 30 తేదీల్లో పంపిణీకి అనుమతి లేదని వివరించింది. దీనికి తగినట్లు రైతుబంధును డీబీటీ పద్ధతిలో జమచేస్తామని తెలిపింది. దీనికి సంబందించి 28న రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రైతు బంధు నిధులపై రాష్ట్ర మంత్రి రావు హరీష్ చేసిన వ్యాఖ్యలు కోడ్ ఉల్లంఘన కిందకు వస్తాయని చెబుతూ ఎన్నికల సంఘం గతంలో ఇచ్చిన అనుమతి రద్దు చేయడం విశేషం. తాజా పరిణామం తెలంగాణ రాష్ట్రంలో ప్రకంపనలు సృాఎష్టిస్తోంది.దీని పైన ఎలాంటి ప్రభావం ఎన్నికల్లో ఉంటుందనేది ఉత్కంఠ పెంచుతోంది.హరీష్ రావు వ్యాఖ్యల కారణంగానే రైతుబంధుకు ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకుంటున్నట్లు ఈసీ ఆదేశాలు ఇవ్వడం మరో విశేషం.ఇదిలా ఉండగాతెలంగాణలో ఎన్నికల పోరు పతాక స్థాయికి చేరింది. ప్రధాన పార్టీలు హోరా హోరీగా తల పడుతున్నాయి. కాంగ్రెస్ – బీఆర్ఎస్ మధ్య ప్రధానంగా పోటీ కొనసాగుతోంది. తమ ప్రచారంలో భాగంగా రైతుబంధును కూడా రాజకీయ పార్టీలు తమ సానుకూలంగా మలచుకోవడానికి యత్నించడం జరిగింది.కాంగ్రెస్ తమదే అధికారం అనే ధీమాతో ఉంది. యాసంగి సీజన్ కోసం ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది.దీనికి అనుగుణంగా భూపరిపాలన ప్రధాన కమిషనర్, వ్యవసాయ శాఖ కార్యాలయాలు ఈ –కుబేర్ పోర్టల్ ద్వారా రాష్ట్రంలో అర్హులయిన లబ్దిదారుల జాబితాను సిద్ధం చేసి ఆర్థిక శాఖకు పంపారు. దీనికి అనుగుణంగా ఆర్థిక శాఖ రూ 7,700 కోట్లను ట్రెజరీల నుంచి నిధులను బ్యాంకులకు బట్వాడా చేయాలి.
శని, ఆదివారాలు సెలవు కావటంతో ట్రెజరీలు పని చేయలేదు. సోమవారం లేదా మంగళవారం ప్రక్రియను పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేసారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 28వ తేదీ సాయంత్రం 5 గంటల లోగానే రైతుల ఖాతాల్లోకి నగదు బదిలీని పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు.మంగళవారం ఉదయం నుంచి కొన్ని గంటల వ్యవధిలోనే ఈ ప్రక్రియ ముగుస్తుందని వారు మొదట వెల్లడించారు. రైతు బంధు సాయం పంపిణీకి సంబంధించి రాష్ట్రంలోని ట్రెజరీ, వ్యవసాయ శాఖ అధికారులకు శనివారమే సమాచారం అందింది. ఇంతలోనే సీన్ రివర్స్ కావడం, రైతుబంధు నిధుల పంపిణీ ఆగిపోవడం జరిగిపోయింది.
ఇక, ఎన్నికల్లో కీలక సమయంలో ఈ నిధుల జమ రాజకీయంగా ప్రభావం చూపుతుందా అనే చర్చ మొదలైంది.ఇప్పటికే క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నువ్వా నేనా అన్నట్లుగా తల పడుతున్నాయి. ఈ సమయంలో ఏకంగా 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు బంధు నిధుల జమ అంశం కొత్త చర్చకు దారి తీస్తోంది. కాంగ్రెస్ నేతలు మాత్రం ఇప్పుడు జమ కానున్న నిధుల కంటే తాము అధికారంలోకి వస్తే రూ. 15 వేలు రైతుబంధు కింద ఇస్తామని చెబుతున్నారు. వాస్తవానికి రైతుబంధు అనే అంశం ఎన్నికల పోలింగ్ కు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ రగడను సృాఎష్టించింది.కాంగ్రెస్ వాళ్లు రైతు వ్యతిరేకులని పాలక పక్షమైన భారత రాష్ట్ర సమితి పార్టీ తీవ్రస్థాయిలో మండిపడింది .ఆ క్రమంలోనే ఎన్నికల ప్రచారంలో ప్రధానమైన అస్త్రంగా వాడుకోవడం జరిగింది.
కాంగ్రెస్ ను టార్గెట్ చేసుకుంటూ బి. ఆర్ .ఎస్ దాదాపుగా రాజకీయ లబ్ధిని పొందింది అనే అంచనాలు ఉన్నాయి. అయితే అధికార పార్టీ మాత్రం రైతులకు ఇబ్బందులు ఉన్నాయని, సకాలంలో రైతుబంధు డబ్బులు పడాలని ఎన్నికల సంఘాన్ని కోరిన సంగతి విధితమే . రైతు బంధు అనేది తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు అవుతున్నదని, అందువల్ల ఇది పాత పథకమేనని ప్రభుత్వం పేర్కొంది. రైతుల ప్రయోజనాలు మరియు వ్యవసాయ ఇబ్బందులను దృాఎష్టిలో ఉంచుకొని ఎన్నికల సంఘం రైతుబంధు నిధులకు అనుమతి ఇవ్వాలని కోరడం జరిగింది .అన్ని అంశాలను పరిశీలించిన అనంతరం ఎన్నికల సంఘం ఈనెల 27, 28 తేదీలలో రెండు రోజులపాటు రైతుబంధు మొత్తాన్ని విడుదల చేయాలని నిర్దేశించినప్పటికీ అనుహ్యామైన పరిణామాల నేపథ్యంలో నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది.ఎన్నికలకు మరికొన్ని గంటల ముందు ఈ మొత్తాన్ని విడుదల చేస్తే రైతుబంధు అంశాన్ని భారత రాష్ట్ర సమితి పార్టీ తమకు అనుకూలంగా వినియోగించుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మరియు భారతీయ జనతా పార్టీలు ఆందోళనగా పడ్డాయి. కచ్చితంగా ఈ అంశం తో తమకు కొన్ని ఓట్లు తగ్గుతాయని అంచనాలో కాంగ్రెస్ పార్టీ మొదట భావించింది. మొత్తం ఎపిసోడ్ ను ఎన్నికల సంఘం ప్రభావితం చేయడంతో పరిస్థితులు ఆసక్తికరంగా మారాయి.
రైతుబంధు నిధులను విడుదల చేయవద్దంటూ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అప్పీల్ చేసేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం. రైతుల ఇబ్బందులను దృాఎష్టిలో పెట్టుకొని సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలని, రద్దు నిర్ణయాన్ని మరోసారి పునరాలోచించాలని భారత రాష్ట్ర సమితి పార్టీ మరియు తెలంగాణ ప్రభుత్వం మరోసారి ఈసి ని కోరే అవకాశాలు లేకపోలేదు

# తెలంగాణ ఎన్నికల్లో టిడిపి నిశ్శబ్ద విప్లవం

● డ్యూయల్ సిమ్ లా టిడిపి ● ఏపీలో జనసేనతో పొత్తు ● తెలంగాణలో హస్తంతో దోస్తు?
● తెలంగాణలో టిడిపి వైఖరితో ఫలితాలు తారుమరయ్యే అవకాశం ● గతంలో కలిసిరాని పొత్తు నేడు పొత్తులేకున్నా కలిసి వస్తున్న కేడర్ ● టిడిపి వైఖరితో ఆలోచనలో పడిన బిఆర్ఎస్




*విద్య వెంకట్*
*తెలంగాణ బ్యూరో, 9391618181*

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో నిశ్శబ్ద విప్లవం సృాఎష్టించనుంది. టిడిపి శ్రేణుల వైఖరితో ఫలితాలు తారుమారయ్యే అవకాశం ఉంది. సర్వే సంస్థల అంచనాలకు అందకుండా జరుగుతున్న ఈ వ్యవహారం చాప కింద నీరులా కాంగ్రెస్ పార్టీకి మేలు జరిగే అవకాశం కనిపిస్తోంది. గతంలో సైతం పొత్తు కలిసి రానప్పటికీ ఈసారి జరుగుతున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ లీడర్ స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపడంతో అందరి అంచనాలు తలకిందులు అవుతున్నాయి. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు విషయంలో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిబిఎన్ ప్లాట్ ఫామ్ వేదికగా నిరసన తెలియజేస్తుంటే భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాక అధ్యక్షుడు ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. సిబిఎన్ టీం నిరసనల సందర్భంగా వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని ఇబ్బందులు పెట్టడంపై తీవ్ర ఆగ్రహానికి గురైన తెలుగుదేశం పార్టీ అభిమానులు రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ ను ఓడించాలంటే ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేందుకు నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. తెలుగుదేశం పార్టీకి కంచుకోట లాంటి నియోజకవర్గాల్లో డీలాపడ్డ కాంగ్రెస్ కు కలిసి వచ్చే అవకాశంగా కనిపిస్తోంది. ప్రస్తుతం జరగబోతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న బహిరంగ సభలో ఏకంగా టిడిపి లీడర్ జెండాలు ప్రదర్శిస్తూ కండువాలు వేసుకొని ప్రచారం చేస్తున్నారు. దీంతో అధికార భారత రాష్ట్ర సమితి లో కొత్త ఆలోచన మొదలైంది. ఊహించని విధంగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఎలాంటి ప్రకటన చేయకముందే తెలుగుదేశం పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకడంతో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ అమాంతంగా పెరిగింది. దీంతో నియోజకవర్గాల్లో మూడవ శ్రేణిలో ఉన్న కాంగ్రెస్ రెండవ స్థాయికే కాదు గెలిచే పరిస్థితి ఏర్పడిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టీటీడీపీ, కాంగ్రెస్, సిపిఐ, టీజేఎస్ లు కలిసి పోటీ చేసినప్పటికీ పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో ఆరు మాసాల తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయకపోవడం రూపాయి కా అధికంగా కాంగ్రెస్ కు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సహకరించడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన మల్కాజ్ గిరిలో ఎంపీ రేవంత్ రెడ్డి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి లు గెలుపొందారు. స్వల్ప ఆదిత్యంతో చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యునిగా మదన్మోహన్ రావులు పరాజయం పాలయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కూకట్ పల్లి, ఎల్బీనగర్, శేరి లింగంపల్లి, రాజేంద్రనగర్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, సికింద్రాబాద్, కంటోన్మెంట్, ఉప్పల్, మల్కాజ్ గిరి, కుత్బుల్లాపూర్, పటాన్ చెరువు నియోజకవర్గాల్లో ప్రధానంగా ప్రభావం చూపే అవకాశం ఉంది. అదేవిధంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని మేడ్చల్, చేవెళ్ల, వికారాబాద్, తాండూర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలు ఉమ్మడి మెదక్ జిల్లాలోని సంగారెడ్డి, నర్సాపూర్, జహీరాబాద్ నియోజకవర్గాలు ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నిజామాబాద్, నిజామాబాద్ రూరల్, బోధన్, బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డి, బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల్లో ప్రభావం ఉండే అవకాశం ఉంది. ఉమ్మడి కరీంనగర్, జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల్, రామగుండం, ధర్మపురి, కరీంనగర్, మానకొండూరు, సిరిసిల్ల, వేములవాడ, మంథని నియోజకవర్గాల్లో ప్రభావం చూపనుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల్, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్ నగర్, ఖానాపూర్, ఆదిలాబాద్, నిర్మల్, బోథ్ నియోజకవర్గాల్లో ప్రభావం చూపే అవకాశం ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జనగాం, స్టేషన్ ఘన్ పూర్, పాలకుర్తి, నర్సంపేట, వరంగల్ ఈస్ట్, వరంగల్ వెస్ట్, భూపాలపల్లి, వర్ధన్నపేట, పరకాల, ములుగు నియోజకవర్గాలు ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, మునుగోడు, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ, నాగార్జునసాగర్, ఆలేరు, దేవరకొండ మిర్యాలగూడ, భువనగిరి నియోజకవర్గాల్లో ప్రభావం ఉంటుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని పినపాక, అశ్వారావుపేట, ఇల్లందు, ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, భద్రాచలం, సత్తుపల్లి, కొత్తగూడెం నియోజకవర్గాల్లో ప్రభావం చూపే అవకాశం ఉంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జనసేనతో జతకట్టగా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తో జనసేన జతకట్టింది. అయితే తెలంగాణ రాష్ట్రంలో జనసేన భారతీయ జనతా పార్టీ బలపరిచిన మిత్రపక్షాల అభ్యర్థులను ఎనిమిది నియోజకవర్గాల్లో బరిలోకి దింపింది. ప్రధానంగా సీమాంధ్ర ప్రాంత వసులు అధికంగా ఉండే కూకట్ పల్లి నియోజకవర్గం లో సైతం బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పోటీలో ఉన్నారు. ఇక్కడ కూడా తెలుగుదేశం శ్రేణులు రేవంత్ రెడ్డి బహిరంగ సభ సందర్భంగా కాంగ్రెస్ ప్రచారానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు వెళ్లగా పవన్ కళ్యాణ్ జేపీ నడ్డా హాజరైన బహిరంగ సభకు సైతం తెలుగుదేశం పార్టీ జెండాలు, కండువాలు కనిపించడం విశేషం. తాజాగా మారుతున్న రాజకీయాలను బట్టి చూస్తే రాజకీయ పార్టీలు పొత్తులు పెట్టుకోవాల్సిన అవసరం లేదు పార్టీ శ్రేణులే ఏకంగా స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతుంటే కొన్ని వర్గాలు హర్షం వ్యక్తం చేస్తుంటే మరికొన్ని వర్గాలు ఇది సాంప్రదాయం కాదంటూ విమర్శిస్తున్నారు. ఇలాంటి తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయో తెలియాలంటే మరికొద్ది రోజులు ఆగాల్సిందే!

# పుక్కిటి పురాణాలతో చదువులా ! శెభాష్

అగ్గిపెట్టె , సబ్బుబిళ్ళ , కోడిపిల్ల , దగ్గుబిళ్ళ కాదేది కవితకనర్హం అన్నట్లుగా , రామాయణం ,భారతం , గీత , వేదాలు , భూతవైద్యం , బలిశాస్త్రం , పిల్లిశాస్త్రం , పిండాకూడు శాస్త్రం , గాడిదగుడ్డు శాస్త్రం కాదేది చదువుల కనర్హం అన్నట్లుగా 7 వ తరగతినుండి 12 వ తరగతివరకు బోధించాలి అని ఎన్సిఈఆర్టి చైర్మన్ ఐజాక్ ప్రకటించటం విద్యావ్యవస్థను సర్వ నాశనం చేసేందుకు కంకణం కట్టుకున్నట్లుగా భావించాలి.రామాయణం , భారతం , గీత , వేదాలు ఇవికేవలం ఒక మతానికి చెందినవి గానే గుర్తించాలి . ఖురాన్ , బైబిల్ , కుడా భోదించండి. వాటితోపాటు చార్వాకులుఏమిచెప్పారు , జైనమతం ఏమిచెప్పింది ? బౌద్ధం ఏమిచెప్పింది కుడా చెపితే చరిత్రకుడా నేర్చుకుంటారు .అయితే ఇది ఇతిహాసము .....దీనికిరుజువులు ఉండవు అనిచెప్పాలి. ఇది చరిత్ర వీటి కి ఇవిరుజువులు అనికూడాచేప్తే బాగుంటుంది.అవుడెవిద్యార్థి ఏదిఏమిటి అని అవగాహన కలిగి ఉంటాడు. మొన్ననే చంద్రునిమీద కి రాకెట్ పంపి శాస్త్రసాంకేతిక రంగాలలో ఇండియా కూడా ఎంతో ముందు ఉంది అని గొప్పగాచెప్పుకున్నాము.ఇతిహాసాలు ఏవికూడా పరిశోధనకు , రుజువుకి నిలబడవు. అవికేవలం నమ్మకాలుమాత్రమే. ఇతిహాసాలలో ఏమియున్నదని విద్యార్థులకు బోధించటానికి యుజిసి నిర్ణయించింది ? అసలు వేదంచదివితే శంభుకుని తలనరికినవారు ఇవుడు సూద్రులకు వేదం ఎలాభోదిస్తారు ?వేదము విన్న సూద్రులచెవుల్లో సీసముపోసి , చదివిన సూద్రుల నాలుకలుకోసినవారు సూద్రులకు వేదాలుఎలా బోధిస్తారు ?పాయసానికి పిల్లలు వుట్టవచ్చని , నాగలితో పొలం దున్నుతుంటే పిల్లలు దొరుకుతారని , పిండాన్ని కోసి వంద ముక్కలుచెసి కుండల్లోపెడితే పిల్లలు తయారౌతారని , ఏనుగుతలను పిల్లవాడితలకు అతికించవచ్చని , మంత్రాలతో శత్రువును జయించవచ్చని , కృాఎష్ణుడిమాదిరి ఇళ్ళల్లో జొరబడి వెన్న దొంగిలించి తినవచ్చని , ఎనిమిదిమంది భార్యలతో , 16 వేలమంది గోపికలతో తిరగొచ్చని ఇకముందు విద్యార్థులు చదువుకోవాలా ! ఇంద్రుడు మారువేషంలో అహల్యను చెరచిన విషయము , శంకరాచార్యుడు పరకాయ ప్రవేశంచేసి రాజుభార్యతొ రాసలీలలు ఎలా విద్యార్థులకు బోధిస్తారు ?ఇప్పటికే కొన్ని యూనివర్సిటీలు వాస్తు , జ్యోతిష్యం , భూతవైద్యం కోర్సులుగాపెట్టి , మోసంచేసి బతకండని పట్టాలు ఇచ్చి దేశం మీదికి వదులుతున్నాయి . మరి ఇతిహాసాలు చదివిన వారు ఎవరిని ఉద్ధరిస్తారు ? ఇందంతా ప్రజలను ఆటవికానికి తీసుకపోవటం కాదా !! ఇప్పటికే కెంద్రప్రభుత్వం ఆవుపేడ , ఆవుమూత్రంచుట్టు ప్రజలను తిప్పుతుంది. గాయత్రి మంత్రాన్ని పార్లమెంటులొ ప్రార్థనా గీతంగా చెయ్యాలని చూస్తుంది.విద్య శాస్త్రీయంగా ఉంటేనే దేశం ముందుకుపోతుంది. శాస్త్రీయవిద్యను విద్యార్థులకు అందించాలి .పుక్కిటి పురాణాలను పాఠ్యాంశాలుగా పెట్టడం తక్షణమె విరమించుకొవాలి.

నార్నెవెంకటసుబ్బయ్య .
9290617819

# నాయకుడు పదానికే వన్నె తెస్తున్న మన మోడీ



భారతదేశ వ్యాప్తంగానే కాదు విశ్వ వ్యాప్తంగా కూడా ఇప్పుడు అందరి నోట ఒకటే మాట అదే మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీజీ నాయకత్వ ప్రతిభ గురించి.ఎందుకంటే మన భారతదేశ రక్షణ విషయంలో గాని, శత్రుదేశాల భరతం పట్టే విషయంలో గాని, భారతదేశ ప్రజానీకానికి అవినీతి రహిత పాలన అందించేందుకు తీవ్ర కృాఎషి సల్పడం విషయంలో గాని,శాస్ర,సాంకేతిక, విద్య, వైద్య ఆర్థిక రంగాలలో భారతదేశం ఉజ్వలంగా, సమున్నతంగా ఎదిగేందుకు తన వంతు తోడ్పాడు అందించడంలో గాని తన వంతు పాత్రను అత్యంత సమర్థవంతంగా, శక్తివంతంగా పోషిస్తూ భారతదేశ ప్రజానీకం మన్ననలను, ఆధారాభిమానాలను విశేషంగా పొందుతూ భారత దేశ కీర్తి, ప్రతిష్టలను మరో స్థాయికి తీసుకెళ్లేందుకు అహో రాతలు శ్రమిస్తున్న మన సుపరిపాలకుడు నరేంద్ర మోదీజీ నాయకత్వాన్ని ఎల్లవేళలా బలపరచాల్సిన గురుతర భాద్యత మనంధ్చరిపై వుంది. ఎందుకంటే మన నరేంద్ర మోదీ గారికి మన భారతదేశం పై వున్న దేశభక్తి,అలనాటి మన స్వాతంత్ర్య సమరయోధుల పట్ల ఆయన చూపే గౌరవ మర్యాదలు, దేశం వ్యాప్తంగా కూడా కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు తన పాలన పట్ల నూటికి నూరు శాతం సంతృాఎప్తి పడేలా ఓ స్ఫూర్తిదాయక, ఆదర్శ పాలనను మన భారతదేశ ప్రజానీకానికి అందించడంలో ఆయనకు ఆయనే సాటి అనడంలో ఎలాంటి సందేహం లేదు. అంతేకాదు భారతదేశం,భారతదేశంలోని ప్రజలపై ఈగ కూడా వాలకుండా మన ప్రాణాలకు వారి ప్రాణాలకు అడ్డుపెట్టి రాతనక, పగలనక, ఎండనక, వాననక మన దేశ సరిహద్దుల్లో నిత్యం, నిరంతరం పహారా కాసే మన వీర జవాన్ల సంక్షేమం పట్ల, వారి యోగ క్షేమాల విషయం లో ఎనలేని ప్రత్యేక శ్రద్దాసక్తులు కనబరుస్తూ వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ, వారిలో ఎనలేని ధైర్య, సాహసాలు ఇనుమడింపజేస్తూ వారికి సరిఅయిన మార్గదర్శకం వహిస్తూ ఒక మంచి బలమైన నాయకుడిగా కేవలం భారతదేశ వ్యాప్తంగానే కాకుండా, విశ్వ వ్యాప్తంగా కూడా కోట్లాది మంది ప్రజల చేత నీరాజనాలు అందుకుంటున్న ఓ విశిష్ట,మహోన్నత అరుదైన నాయకుడు మన ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీజీ గారు.
ఏదిఏమైన గతంలో ఎన్నడూ లేని విధంగా మన భారత ప్రధాని నరేంద్ర మోదీజీ నాయకత్వంలో మన భారతదేశం అన్ని రంగాలలో శర వేగంగా మున్ముందుకు దూసుకు పోతూ చైనా, రష్యా, అమెరికా, బ్రిటన్, జపాన్ వంటి దేశాలకు దీటుగా, పోటి పడుతూ ప్రపంచ పటం పై తనదైన ప్రాధాన్యతను చాలా గొప్పగా చాటుకుంటున్న తీరుతెన్నులు నభూతో న భవిష్యత్ అని నిస్సందేహంగా చెప్పవచ్చు.ఏమైనా తమ అబ్బా సొత్తుగా కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని అందినంత దోచుకుంటూ కేవలం తన కుటుంబం అత్యంత విలాసవంతమైన జీవితం గడిపితే చాలు ప్రజలు ఎలాపోతే నాకేంటి అని తమ బొక్కసాలు నింపుకునే పక్కా స్వార్థపూరితమైన రాజకీయ నాయకులు వున్న నేటి కాలంలో మన ప్రధాని నరేంద్ర మోదీజీ వంటి నిబద్ధత, నీతి, నిజాయితీ మెండుగా వున్న అవినీతి రహిత నాయకుడు మన యావత్ భారతదేశ ప్రజానీకానికి లభించడం నిజంగా మనం చేసుకున్న పూర్వజన్మ సుకృాఎతంగా భావించవచ్చు.ఇలాగే మన యావత్తు ప్రపంచమే మెచ్చే ఒక గొప్ప నాయకుడు, సుపరిపాలకుడు అయిన మన నరేంద్ర మోదీజీ నాయకత్వం లోని ఎన్. డి. ఏ ప్రభుత్వం మరొమారు రాబోయే ఎలక్షన్స్ లో సైతం దేశ వ్యాప్తంగా ఓటరు మహాశయుల మెప్పు పొంది, వారి ఆశీర్వాదం తో మరొమారు విజయడంకా మ్రోగించి మళ్ళీ మరోసారి సైతం మన నరేంద్ర మోదీజీ గారే ప్రధానమంత్రి పదవి చేపట్టాలని ఆశేష భారతదేశ ప్రజానీకం యొక్క బలీయమైన ఆకాంక్ష, ప్రగాఢ విశ్వాసం. ఇక నరేంద్ర మోదీజీ నాయకత్వానికి మరొమారు పట్టం కట్టే గురుతర భాద్యత మాత్రం మన భుజస్కందాలపైనే ఆధారపడి వుంది అనే మాట సత్యదూరం కాదు.

– బుగ్గన మధుసూదనరెడ్డి, 9000369660

# అతివలపై – ఆగని హింసా కాండ.

ఆకాశంలో సగం అతివ అంటూ ఒకవైపు పొగడ్తలతో స్త్రీలను ముంచెత్తడం, మరోవైపు స్త్రీలపై అణచివేత కొనసాగించడం ద్వంద్వ నాలుకల ధోరణికి అద్దం పడుతున్నది.స్త్రీలను శారీరకంగా,మానసికంగా హింసించి ఆనందించడం మానవ లక్షణాలు కోల్పోయిన దుర్మదాంధులు చేసే వికృాఎత క్రీడలో ఒక భాగం. ప్రపంచ వ్యాప్తంగా స్త్రీలపై ఇంకా అనేక అరాచకాలు, అత్యాచారాలు కొనసాగుతున్నాయి.'పశు వాంఛతో స్త్రీలను హింసించి,హతమార్చే నీచ సంస్కృాఎతి మారాలి.పాఠశాలలకు పంపించాలంటే భయం.పై చదువులు చదవించాలంటే భయం. ఉద్యోగాలు చేయాలంటే భయం...అంతెందుకు మాతృాఎ గర్భం నుండి జన్మించిన మరుక్షణం నుండే ఆడజన్మకు అగచాట్లు ఎదురౌతున్నాయి. భ్రూణ హత్యల నుండి, లైంగిక అత్యాచారాల వరకు, వరకట్న వేధింపుల నుండి, హత్యల వరకు అనాదిగా స్త్రీ జాతి ఎదుర్కొంటున్న కష్టాలు వర్ణనాతీతం. స్త్రీ ని అగౌరవంగా చూస్తూ, శీల హననానికి గురిచేసే ఆటవిక ప్రవృాఎత్తి మారాలి.ఇదో రంగుల ప్రపంచం.అనునిత్యం వినూత్నమైన సంఘటనలతో నిత్య నూతనంగా కనిపించే కృాఎత్రిమ ప్రపంచంలో జీవించడమే ఆధునిక నాగరికత నేర్పిన అరుదైన విద్య. మానవత్వం స్థానంలో 'పశుత్వం' ప్రబలినా అలాంటి అమానుషత్వాన్నే కనులారా వీక్షించి,మనసారా ఆస్వాదించి, ఆరాధించే మనస్తత్వాలతో ఆటవిక నాగరికత పునరారంభం కాబోతున్నది. దానవత్వాన్ని పునరావృాఎతం చేసి,సర్వత్రా వ్యాపింపచేసి,ఆనందించడమే ఒక కళగా మారిన నేపథ్యంలో మానవత్వమనే మాట చమురులేని దీపంలా ఆరిపోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నించాలనే మేథావుల మాటలు, ప్రవచనకర్తల ఉపదేశాలు కేవలం వినడానికే తప్ప ఆచరించడానికి అవకాశం లేని పరిస్థితులు దాపురించాయి. అనాదిగా విలువలకు ప్రతి రూపం. కొందరి ప్రబుద్ధుల వక్రబుద్ధుల వలన మానవసమాజం అపఖ్యాతి పాలవుతున్న నేపథ్యంలో ఆవేదనతో,ఆక్రందనతో ప్రశ్నించాలని ప్రయత్నించడం నిజంగా ఒక అభ్యుదయ భావమే. ఒక చైతన్యవికాసమే. అయితే ప్రశ్నించే గళాలు మూగబోతున్నాయి.నిరాశతో నిశ్శబ్దం ఆవహిస్తున్నది.ఆక్రోశంతో, ఆవేశంతో,తమ ఆవేదనను వెళ్లగ్రక్కే కలాలు నిశ్శబ్ధంతో చెలిమి చేస్తున్నాయి.ఇది ఈనాటి సమస్య కాదు. ఇది అనాదిగా సాగుతున్న తంతు. గత కొన్ని దశాబ్దాలుగా ఈ పైశాచిక క్రీడా విన్యాసం పరాకాష్ఠకు చేరింది. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా, రాజ్యాంగంలో ఎన్ని సవరణలొచ్చినా, ప్రజల్లో ఐక్యత కొరవడిన కారణంగా చట్టాలను సైతం నిర్వీర్యం చేసే చీకటి వ్యవస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.స్త్రీల పట్ల చులకన భావనతో వారిని ఆర్థికంగా ఎదగనీయకుండా అన్ని రంగాల్లో అణగద్రొక్కే పురుషాధిక్య ప్రపంచాన్ని ధిక్కరిస్తూ ఎంతో మంది మహిళామణులు సామాజిక,సాంస్కృాఎతిక,ఆర్థిక,రాజకీయ, విద్య, వ్యాపార,విజ్ఞాన సాంకేతిక రంగాల్లో ప్రవేశించి తమ నైపుణ్యంతో ప్రపంచాన్నే శాసిస్తూ స్వావలంభన,సాధికారత దిశగా పయనించడం నడుస్తున్న చరిత్రలో చోటు చేసుకుంటున్న మహిళల ప్రతిభా పాటవాల ప్రగతి కి సంబంధించిన పరివర్తనాక్రమం. అయితే మహిళలను చులకనగా చూడడం, వారిని ఆర్థికంగా ఎదగనీయకపోవడం, మహిళల పట్ల హింసాత్మక ధోరణి పెంపొందించుకోవడం ఆధునిక యుగంలో కొనసాగుతున్న అజ్ఞానానికి పరాకాష్ఠ.మహిళలను హింసించే వైఖరి నశించాలి. ప్రపంచవ్యాప్తం గా మహిళలపై కొనసాగుతున్న హింస జుగుప్సాకరం. అంతర్జాతీయ సమాజం ఇకనైనా మేల్కొనకపోతే భవిష్యత్తులో స్త్రీ జాతి అంతరించి పోయి, మగువ లేని ప్రపంచం ఆవిర్భవించే విపరీత పరిణామాలు సంభవించే అవకాశాలున్నాయి.

–సుంకవల్లి సత్తిరాజు. 9704903463

# బిజినెస్

## సామాన్యులను భయపెట్టేలా పసిడి ధర

హైదరాబాద్ : గత పది రోజులుగా బంగారం రేట్లు భారీగా పెరుగుతున్నాయి. కొన్ని రోజులు స్థబ్ధుగా కొనసాగుతూ ఒక్క ఉబుకున పెరుగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లకు అనుగుణంగా పసిడి ర్యాలీ కొనసాగుతోంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఆదివారం కంటే రూ. 250 మేర పెరుగుదలను నమోదు చేసింది. దీనితో దేశంలోని ప్రధాన నగరాల్లో సోమవారం రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే, 24 క్యారెట్ల పసిడి ధరలు ఆదివారం కంటే 10 గ్రాములకు రూ. 202 మేర పెరిగాయి. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ నగరాలైన విజయవాడ, గుంటూరు, కడప, కాకినాడ, నెల్లూరు, తిరుపతి, అనంతపురం, విశాఖ, కర్నూలు, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్, నిజాంబాద్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి ధర రూ. 57350గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 62560గా రిటైల్ విక్రయాలు జరుగుతున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాల్లో వెండి ధరలను పరిశీలిస్తే, కేజీకి రూ. 1300 మేర పెరగడంతో రిటైల్ విక్రయ ధర రూ. 81500గా కొనసాగుతోంది.





జాక్‌జోన్స్, వెరో మోడా, ఓన్లీ, సెలక్టెడ్ హోమ్ ప్రారంభించిన

## కొత్త ఫ్లాగ్‌షిప్ స్టోర్ జానియర్



యూరోప్‌కు చెందిన ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్స్ జాక్‌జోన్స్, వెరో మోడా, ఓన్లీ, సెలక్టెడ్ హోమ్ దేశంలో తమ రిటెయిల్ ఉనికిని మరో మెట్టు పైకి తీసుకెళ్తూ హైదరాబాద్లో సరికొత్త ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను ప్రారంభించాయి. వైవిధ్యభరితమైన అంతర్జాతీయ ఫ్యాషన్ స్టైల్స్, ప్రసిద్ధ హైస్ట్రీట్ ట్రెండ్స్ అందిస్తూ నగరంలోని ఫ్యాషన్- ప్రియుల అవసరాలను ఈ స్టోర్స్ తీర్చనుంది. మైమరపింపజేసే ఇన్-స్టోర్ షాపింగ్ అనుభూతులు అందిస్తూ ఈ స్టోర్ కొత్త తరం ఫ్యాషన్ కోరుకునే వినియోగదారులు, నగరంలోని స్టైల్ ఔత్సాహికుల కోసం వన్-స్టాప్-షాప్‌గా ఇది నిలవనుంది. 2 అంతస్తులు, 6500 చదరపు అడుగుల విస్తీర్ణంతో కూడిన ఈ స్టోర్ ఆధునిక స్త్రీ, పురుషులు ఎంచుకునేందుకు విస్తృతశ్రేణి స్టైలిష్ దుస్తులు అందిస్తుంది. ప్రతీ బ్రాండ్ విశిష్ట స్వభావాన్ని ప్రత్యేకంగా వెలికి తీసేందుకు ఇండోర్ ఫోలేజ్, అతి తక్కువ దృశ్యరూపకాలను ఉపయోగిస్తూ స్టోర్ డిజైన్ చేయడం జరిగింది. నేటి తరం టెక్ సావీ వినియోగదారుల ఇన్-స్టోర్ అనుభూతిని మరింత పెంచేందుకు ఆధునిక టెక్నాలజీ, సర్వీసులతో స్టోర్ సంసిద్ధంగా ఉంది. జాక్ జోన్స్‌లో పూర్తి శ్రేణి మెన్స్ వేర్‌తో పాటు తప్పనిసరిగా ఉండాల్సిన డెనిమ్‌వేర్, రోజు ధరించే దుస్తులు, నీట్ సూట్స్, అర్బన్ స్ట్రీట్‌వేర్ పీసెస్, యాక్సెసరీలు, స్నీకర్స్ చూడవచ్చు. నేటి తరం చురుకైన నగర పురుషులకు కావాల్సిన ఫ్యాషన్‌తో పూర్తి వార్డ్‌రోబ్ కలెక్షన్స్‌ను ఇక్కడ తిలకించవచ్చు. పురుషుల అంతర్జాతీయ బ్రాండ్-సెలక్టెడ్ హోమ్ స్టోర్ 704 చదరపు అడుగుల విస్తీర్ణంతో ఉంది. అద్భుతమైన టైలరింగ్ షార్ప్ సిల్‌హౌట్స్‌లో ఆధునిక వినియోగదారులకు ప్రత్యేకమైన స్టైల్, నైపుణ్యాన్ని అందిస్తుంది. సమకాలీన మహిళా దుస్తుల బ్రాండ్ వెరో మోడా రెండో అంతస్థులో చూడవచ్చు. నేటి తరం మహిళల ఎంపిక కోసం పూర్తిస్థాయి వార్డ్‌రోబ్ – చిక్ క్యాజువల్‌వేర్, టైలర్డ్ సెమీ ఫార్మల్స్ నుంచి గ్లామరస్ పార్టీ వేర్ వరకు అన్ని అందిస్తుంది. ఓన్లీ అమ్మాయిల కోసం సరికొత్త ఫ్యాషన్ స్టైల్స్, లిమిటెడ్ ఎడిషన్ డ్రాప్స్, డెనిమ్ ఎసెన్షియల్స్‌తో పాటు సరికొత్త అథ్లెషియర్ స్టైల్స్ అందిస్తుంది.

## ఇండెల్ మనీ ఆదాయం పెరిగింది



ముంబై : ఇండెల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోని ఫ్లాగ్‌షిప్ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ ఇండెల్ మనీ, 2023-24 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో లాభదాయకతలో 127.21% గణనీయమైన పెరుగుదలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో ఆదాయం పెరిగింది. 61.09% నుండి రూ. అంతకు ముందు సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 77.03 కోట్లు. ఎక్కువ. 24 ఆర్థిక ఏడాది మొదటి అర్ధభాగంలో కంపెనీ తన లాభదాయకత రికార్డు స్థాయిలో 568.86% పెరగడం, బలమైన ఏయుఎం వృద్ధి, గోల్డ్ లోన్‌ల కోసం పెరిగిన డిమాండ్, సవాలుతో కూడిన వ్యాపార వాతావరణం ఉన్నప్పటికీ కొత్త భూభాగాల్లోకి విస్తరణ, కార్యాచరణ సామర్థ్యాల కారణంగా అద్భుతమైన పనితీరును ప్రదర్శించింది. లాభదాయకత మొదటి అర్ధభాగంలో రూ.39.17కోట్లకు పెరిగింది. ఇది రూ. గతేడాది ఇదే కాలంలో రూ. 5.86 కోట్లు. మాత్రమే.

ఈ ఫలితాలపై , ఇండెల్ మనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సిఈఓ ఉమేష్ మోహనన్ మాట్లాడుతూ 24 ఆర్థిక ఏడాది మొదటి అర్ధభాగంలో రూ. 39.17 కోట్ల లాభాన్ని నివేదించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఈ నక్షత్ర పనితీరు కొత్త ప్రాంతాలలో వ్యాపార విస్తరణకు, మారుతున్న మార్కెట్ డైనమిక్స్‌కు త్వరగా ప్రతిస్పందించే మా సామర్థ్యానికి మా స్థిరమైన నిబద్ధతను నొక్కి చెబుతుంది. బలమైన పంపిణీలు మరియు గోల్డ్ లోన్లపై నిరంతర దృష్టి ఈ అద్భుతమైన వ్యాపార వృద్ధిని సాధించడంలో మాకు సహాయపడింది. మేము ఇటీవల రిజర్వ్ బ్యాంక్ నుండి ఫారెక్స్ వ్యాపార లైసెన్స్‌ను పొందాము. ఇది మా మొత్తం వ్యాపారానికి గణనీయమైన సహకారం అందించడానికి గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని వివరించారు.

10 నెలల్లో 110 మంది

## సీఈవోల రాజీనామా



న్యూఢిల్లీ : కరోనా మహమ్మారి తరువాత భారత కార్పొరేట్ రంగంలో భారీ మార్పులు కొనసాగుతున్నాయి. చాలా కంపెనీల్లో అగ్ర నాయకత్వ పాత్రలో ఉన్న వ్యక్తులు తమ బాధ్యతలు వీడుతున్నారు. కొవిడ్ తరువాత భారత్‌లోని కంపెనీలు సీఈవో, ఎండీ స్థాయి ఉద్యోగులు నిష్క్రమిస్తున్న ధోరణి గణనీయంగా పెరిగింది. 2023 మొదటి 10 నెలల సమయంలో లిస్టెడ్ కంపెనీల బోర్డుల్లో పని చేస్తున్న 110 మంది మేనేజింగ్ డైరెక్టర్లు లేదా చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు రాజీనామా చేశారు. 2022లో జనవరి- అక్టోబర్ కాలంతో పోలిస్తే అత్యధిక టర్నోవర్ నమోదైంది. 2023లో నమోదైన నిష్క్రమణల్లో ఎక్కువ భాగం పదవీ విరమణల కంటే అత్యధికంగా రాజీనామాల వల్ల జరిగినట్లు డేటా వెల్లడిస్తోంది. అగ్ర నాయకత్వంపై కంపెనీల్లో పెరిగిపోతున్న అంచనాలు, పని తీరులో అసహనం, సంక్లిష్టమైన వ్యాపార వాతావరణం, ప్రతిభ కోసం యుద్ధం వంటి వివిధ ఒత్తిళ్ల కారణంగా అగ్రశ్రేణి రాజీనామాలు పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. మహమ్మారి సమయంలో తక్కువ అట్రిషన్ అనేది కొవిడ్ తరువాత మార్పులకు దారి తీసింది. పెండెంట్-అప్ అట్రిషన్, వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మరిన్ని అవకాశాలను సృష్టించడం కంపెనీల సీఈవోలు, ఎండీలకు గణనీయమైన వేతన పెంపులకు దారి తీసింది. కేవలం ఇండియాలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా సీఈవోల టర్నోవర్ ఇదే విధంగా నమోదైంది. దీంతో గ్లోబల్ టర్నోవర్ ఇండెక్స్ 2022లో ఐదు సంవత్సరాల గరిష్ఠ రేటు 11.2 శాతంగా నివేదించింది.

ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన లబ్ధిదారులకు

## యూనివర్సల్ సోంపో జనరల్ ఇన్సూరెన్స్ బీమా

హైదరాబాద్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన భారత ప్రభుత్వ చొరవ, తో ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన , దేశవ్యాప్తంగా ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భద్రతకు ఒక వెలుగురేఖగా నిరూపించబడింది. ఏడాదికి కనీసం రూ. 20 ప్రీమియంతో ప్రమాదవశాత్తు మరణం, వైకల్యం కవరేజీని అందించే లక్ష్యంతో రూపొందించబడిన ఈ పథకం, ఊహించని ఆర్థిక అనిశ్చితి సమయాల్లో కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే అనేక క్లెయిమ్‌లను విజయవంతంగా పరిష్కరించింది. అమలు చేయడంలో ప్రత్యేక భాగస్వామి అయిన యూనివర్సల్ సోంపో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో గత ఏడాది కంటే 17% వృద్ధితో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 8 లక్షల మందికి బీమా చేసింది. పథకం ప్రారంభించినప్పటి నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లోని మొత్తం రాష్ట్రంలోని బీమా చేసిన వారి కుటుంబాలకు కంపెనీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రూ. 4.5 కోట్లకు పైగా క్లెయిమ్‌లను పంపిణీ చేసింది. యూనివర్సల్ సోంపో, ప్రతి భారతీయ కుటుంబానికి ఆర్థికంగా సురక్షితమైన భవిష్యత్తును సృష్టించేందుకు తన నిబద్ధతను వ్యక్తం చేసింది. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణాలోని విభిన్న కమ్యూనిటీలకు కంపెనీ సహకారం అందించడం గర్వంగా ఉందని సదరు భీమా ప్రకటించింది.

## డీప్ బ్లాక్ రంగుల్లో స్కోడా ఆటో కుషాక్ - స్లావియా మోడల్స్



ముంబయి, ప్రీమియం సెగ్మెంట్ మోడల్స్‌లో స్కోడా కార్లకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. వీటిల్లో ఉన్న ఫీచర్స్ ఇతర కార్లతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంటాయి. ఇప్పుడు మరోసారి కుషాక్, స్లావియాలో సెగ్మెంట్-ఫస్ట్ ఫీచర్లను పరిచయం చేసిన వెంటనే, స్కోడా ఆటో ఇండియా ఈ రెండు కార్ల యొక్క కొత్త, ప్రత్యేకమైన వెర్షన్‌ను ప్రకటించింది. ఈ రెండు కార్లు పరిమిత మొత్తంలో ఉత్పత్తి చేస్తారు. అంతేకాకుండా 1.5 ఇంజిన్‌తో ప్రత్యేకంగా అందుబాటులో ఉంటాయి. ఈ సందర్భంగా స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ సాల్క్ మాట్లాడుతూ, కుషాక్, స్లావియా యొక్క ఎలిగన్స్ ఎడిషన్ పరిమిత ఆఫర్గా విడుదల చేయబడుతుంది. కుషాక్, స్లావియాపై క్లాసిక్ బ్లాక్ కలర్‌కు బలమైన డిమాండ్ ఉంది. మా కస్టమర్-సెంట్రిక్ విధానానికి అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న కస్టమర్ ట్రెండ్లపై ఆధారపడి ఉంటాయి. కొత్త, ఎలిజెన్స్ ఎడిషన్‌ల సౌందర్యం, బాడీ కలర్, కాస్మెటిక్ అంశాలు అపారమైన విలువను, యాజమాన్యం యొక్క అహంకారాన్ని అందించడం కొనసాగిస్తూనే, అద్భుతమైన డిజైన్ సెన్స్‌తో కస్టమర్లను ఆకర్షిస్తాయి.

## చిల్డ్రన్స్ ఫండ్‌ను ప్రారంభించిన యూనియన్ ఏఎంసీ యూనియన్

ముంబై: యూనియన్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రైవేట్. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జపాన్‌కు చెందిన డై-ఇచి లైఫ్ హోల్డింగ్స్, ఇంక్‌చే స్పాన్సర్ చేయబడిన యూనియన్ మ్యూచువల్ ఫండ్‌ను ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్ లిమిటెడ్, ఈరోజు యూనియన్ చిల్డ్రన్స్ ఫండ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది - పిల్లల కోసం పెట్టుబడి కోసం ఓపెన్-ఎండ్ ఫండ్, లాక్- కనీసం 5 సంవత్సరాలు లేదా పిల్లవాడు మెజారిటీ వయస్సు వచ్చే వరకు (ఏదైనా ముందుగా). యూనియన్ చిల్డ్రన్స్ ఫండ్ (ది స్కీమ్) యొక్క కొత్త ఫండ్ ఆఫర్ నవంబర్ 28, 2023న తెరవబడుతుంది, డిసెంబర్ 12, 2023న ముగుస్తుంది. కేటాయింపు నుండి 5 పని రోజులలోపు కొనసాగుతున్న విక్రయం, తిరిగి కొనుగోలు కోసం స్కీమ్ మళ్లీ తెరవబడుతుంది. యూనియన్ ఏఎంసి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ, యూనియన్ చిల్డ్రన్స్ ఫండ్‌ను ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ద్రవ్యోల్బణం పెరుగుతున్న తరుణంలో, పెట్టుబడి పెట్టడం ప్రజలకు సవాలుగా మారింది. వారి పిల్లల భవిష్యత్తు అవసరాలు. ఈ దృష్టాంతంలో, ప్రతి పిల్లల కలలకు హద్దులు లేని భవిష్యత్తును ఊహించండి, అక్కడ అతని/ఆమె సామర్థ్యం పెంపొందించబడుతుంది, ప్రతి మైలురాయికి అచంచలమైన ప్రేమ, ఆర్థిక శ్రేయస్సుతో మద్దతు ఉంటుంది. సరిగ్గా ఇదే యూనియన్ చిల్డ్రన్స్ ఫండ్ లక్ష్యం. కోసం మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్లాన్ చేయడంలో మీకు సహాయపడటానికి. ఈ పెట్టుబడి మీ పిల్లల పట్ల మీకున్న ప్రేమ మరియు నిబద్ధతకు స్పష్టమైన వ్యక్తీకరణగా ఉంటుంది. అనిఅన్నారు.

## సోహార్ పోర్ట్- ఫ్రీజోన్ ఒమన్ ద్వారా భారతీయ వ్యాపారాల వృద్ధి



హైదరాబాద్ : అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్) సోహార్ పోర్ట్, ఫ్రీజోన్, ఒమన్తో కలిసి మరియు ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ మద్దతుతో హైదరాబాద్‌లో అవగాహన కల్పించడానికి ఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించింది. భారతీయ సంస్థల కోసం ఒమన్‌లో వివిధ వ్యాపార అవకాశాలు, భారతీయ కంపెనీలు మధ్యప్రాచ్యం, ఆఫ్రికా మరియు యుఎస్లో తమ మార్కెట్ పరిధిని పెంచుకోవడానికి ప్రపంచ వాణిజ్య మార్గాలలో సోహార్ పోర్ట్, ఫ్రీజోన్ వ్యూహాత్మక ప్రయోజనాలు, స్థానాన్ని ఎలా యాక్సెస్ చేయగలవు. మిస్టర్ ప్రతీక్ లునావియా, బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ – ఇండియా, సోహార్ పోర్ట్, ఫ్రీజోన్ విదేశీ కంపెనీలకు పోర్ట్, ఫ్రీ జోన్ అందించే బహుళ ప్రయోజనాలు ప్రోత్సాహకాల యొక్క అవలోకనాన్ని అందించారు. ఎఫ్‌టిపిఏ సలహాదారు ఎమ్మీ హౌన్, వివిధ దేశాలతో ఒమన్ యొక్క ఉచిత వాణిజ్య ఒప్పందాలను వివరించారు. యుఎస్ మార్కెట్‌ను యాక్సెస్ చేయడానికి సోహార్‌ఫ్రీజోన్‌ని ఎలా ఉపయోగించాలి. అసోచమ్ అదనపు డైరెక్టర్ దినేష్ బాబు మచ్చ అసోచమ్ మరియు దాని కార్యక్రమాల గురించి క్లుప్తంగా పరిచయం చేసారు. కన్వీనర్ అసోచామ్ సదరన్ రీజియన్ అగ్రి ఫుడ్ ప్రాసెసింగ్ ప్యానెల్ సిఈవో విమోనోవా ఆగ్రో ఫుడ్ పార్క్ ప్రైవేట్. సిఈఓ డాక్టర్ రంగయ్య వి సేట్లెం, మాట్లాడుతూ సుల్తానేట్ ఆఫ్ ఒమన్ భారతదేశానికి వ్యూహాత్మక భాగస్వామి మరియు గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్, అరబ్ లీగ్, ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్ ఫోరలలో ముఖ్యమైన సంభాషణకర్త. మేము మా సంబంధాల మధ్య నిర్వచించదగిన పరివర్తనను చూస్తున్నాము. మారుతున్న ప్రపంచాన్ని ఆకృతి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్న ఈ సంబంధాన్ని అసోచామ్‌లో చూస్తున్నాము. దక్షిణ ప్రాంతం ముఖ్యంగా తెలంగాణ ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా ఉంది మరియు ఇటీవలి కాలంలో, హైదరాబాద్ నగరం భారతదేశంలో ఒక ముఖ్యమైన ఆర్థిక, పారిశ్రామిక కేంద్రంగా ఉద్భవించిందని, ఔషధ రంగానికి, అభివృద్ధి చెందుతున్న ఐటిరంగానికి ప్రధాన స్థావరం అని ఆయన అన్నారు.

## ఏడబ్ల్యూఎస్‌లో హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ ఇన్వెస్టింగ్ యాప్ స్కేల్స్



ముంబై, – అమెజాన్.కామ్ కంపెనీ అయిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్), ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ సర్వీస్ ప్రొవైడర్లలో ఒకటైన హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ లిమిటెడ్‌తో తన కొత్త మొబైల్ ట్రేడింగ్ యాప్ హెచ్‌డిఎఫ్‌సి ఎస్‌కెవైని ప్రారంభించినట్లు ప్రకటించింది. ప్రపంచంలోని అత్యంత సమగ్రమైన, విస్తృతంగా స్వీకరించబడిన క్లౌడ్‌పై. హెచ్‌డిఎఫ్‌సి స్కై 75 మిలియన్ల కస్టమర్లు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని హెచ్‌డిఎఫ్‌సి గ్రూప్ కంపెనీలు, ఇన్వెస్టింగ్ దారులు, వ్యాపారులకు షేర్లు, కమోడిటీలు, ఫ్యూచర్స్, కరెన్సీలు, ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్లు (ఐపిఓలు), మ్యూచువల్ ఫండ్లు మరియు ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్ (ఇటిఎఫ్‌ల) యూజర్ ఫ్రెండ్లీ ట్రేడింగ్‌తో సేవలు అందిస్తోంది. ఏడబ్ల్యూఎస్‌తో, హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ తన ఆన్యువల్ ఐటి ఇన్ఫ్రాస్ట్రక్చర్, మేనేజ్‌మెంట్ ఖర్చులను ఆన్- ప్రాంగణ మౌలిక సదుపాయాలను ఉపయోగించడంతో పోలిస్తే 50% వరకు తగ్గిస్తుంది. భారతదేశంలోని మొత్తం ట్రేడింగ్ మార్కెట్ వాటాలో 36% ఉన్నారు. హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ ఆన్-ప్రెమిసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్‌తో ఈ ట్రేడ్ల ద్వారా వేగంగా పెరుగు తున్న లావాదేవీల సంఖ్యతో స్కేల్ చేయాలనుకుంది. ఎస్‌కెవై యొక్క స్థిరమైన అధిక పనితీరును నిర్ధారించడానికి, కస్టమర్లకు అతుకులు లేని, వేగవంతమైన వ్యాపార అనుభవాన్ని అందించడానికి, హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ క్లౌడ్‌లో సురక్షితమైన, పునర్‌పరిమాణ కంప్యూట్ సామర్థ్యాన్ని అందించే వెబ్ సేవ అయిన అమెజాన్ ఎలాస్టిక్ కంప్యూట్ క్లౌడ్ (అమెజాన్ ఈసి2)కి దాని ప్రధాన పని భారాన్ని మార్చింది . క్యూబర్నెట్స్ (అమెజాన్ ఈకెఎస్)ని ఉపయో గించి కంపెనీలకు క్లౌడ్లో క్యూబర్నెట్స్ అప్లికేషన్లను ప్రారంభించడానికి, అమలు చేయడానికి, స్కేల్ చేయడానికి సౌలభ్యాన్ని అందిస్తుంది, హెచ్‌డిఎఫ్‌సి ( సెక్యూరిటీస్ చీఫ్ ఆపరేటింగ్, డిజిటల్ ఆఫీసర్ సందీప్ భరద్వాజ్ మాట్లాడుతూ హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్‌లో బిల్డర్ల సంస్కృతిని సృష్టించేందుకు ఏడబ్ల్యూఎస్ మాకు సహాయం చేసింది, తద్వారా మేము మా కస్టమర్ల తరపున తక్కువ ఖర్చుతో వేగంగా ప్రయోగాలు చేయవచ్చు, తద్వారా మేము మా కస్టమర్ల తరపున కొత్త ఆవిష్కరణలు చేయవచ్చు అని అన్నారు.

అధునాతన రిటైల్ ఇన్వెస్టింగ్‌దారుల నుండి పెరుగుతున్న డిమాండ్‌ను ఎదుర్కోవటానికి దక్షిణాసియాలోని ఆర్థిక సేవల పరిశ్రమ వేగంగా క్లౌడ్ టెక్నాలజీ, ఏఐని ఉపయోగిస్తోందని ఏడబ్ల్యూఎస్ ఇండియా, దక్షిణాసియా కమర్షియల్ సేల్స్ డైరెక్టర్, కంట్రీ లీడర్ వైశాలి కస్తూరే అన్నారు.

ఫ్రీస్టైల్ లిబ్రేలింక్

## మొబైల్ యాప్‌ను ప్రారంభించిన అబోట్




హైదరాబాద్ – అబోట్, గ్లోబల్ హెల్త్‌కేర్ లీడర్, భారతదేశంలో తన డిజిటల్ హెల్త్ టూల్ ఫ్రీస్టైల్ లిబ్రేలింక్ యాప్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఫ్రీస్టైల్ లిబ్రే సిస్టమ్‌ను ఉపయోగించే వ్యక్తులు మొబైల్ అప్లికేషన్ ఉపయోగించి తమ గ్లూకోజ్ లెవల్ ను తెలుసుకోవచ్చు. సులభమైన పర్యవేక్షణ, సులభమైన అంతర్దృష్టులు, సులభమైన కనెక్షన్ ద్వారా వారి మధుమేహాన్ని మెరుగ్గా నిర్వహించవచ్చు.1 ఇంటిగ్రేటెడ్ ఫ్రీస్టైల్ లిబ్రే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించడం ద్వారా, సులభ పర్యవేక్షణ, సులభమైన అంతర్దృష్టులు, సులభమైన కనెక్షన్ ద్వారా వారి మధుమేహాన్ని మెరుగ్గా నిర్వహించడానికి ప్రజలను సాధికారపరచడం అబోట్ లక్ష్యం. స్మార్ట్‌ఫోన్లలో ఈ మొబైల్ యాప్ అందుబాటులో ఉంది.

ఫ్రీస్టైల్ లిబ్రేలింక్ యాప్ మధుమేహం ఉన్న వ్యక్తులు వారి స్మార్ట్‌ఫోన్లలో నిజ సమయంలో వారి గ్లూకోజ్ డేటాను చూసేందుకు, వారి వైద్యులు, సంరక్షకులతో సమాచారాన్ని సులభంగా షేర్ చేసుకునే వీలు కల్పిస్తుంది. మొబైల్ యాప్ నియర్-ఫీల్డ్ కమ్యూనికేషన్ టెక్నాలజీని ఉపయోగించి సెన్సార్ నుండి మొబైల్ యాప్కి గ్లూకోజ్ డేటాను బదిలీ చేస్తుంది,

ఈ ఆవిష్కరణ గురించి అబోట్ డయాబెటిస్ కేర్ బిజినెస్, దక్షిణాసియా, జనరల్ మేనేజర్, కళ్యాణ్ సత్తారు మాట్లాడుతూ, డయాబెటిస్‌తో బాధపడుతున్న వ్యక్తులు తమ మధుమేహాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అనేక సమస్యలను ఎదుర్కొంటారు. ఫ్రీస్టైల్ లిబ్రేలింక్ యాప్ ఫ్రీస్టైల్ లిబ్రే సెన్సార్‌తో సజావుగా అనుసంధానించబడి. ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా 5 మిలియన్ల కంటే ఎక్కువ మంది మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉపయోగిస్తున్న ప్రపంచంలోనే నెం.1 నిరంతర గ్లూకోజ్ మానిటరింగ్ 2 అబోట్ వద్ద, అబోట్ వద్ద, మా ఫ్రీస్టైల్ లిబ్రే టెక్నాలజీ మధుమేహంతో జీవించే వ్యక్తుల కోసం రోజువారీ దినచర్యలను సులభతరం చేయడమే కాకుండా, వారి మధుమేహాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి వారికి చక్కని అవకాశాన్ని కల్పిస్తుందని నిర్ధారించడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు.

రేట్ల మోతకు

## మారుతీ సుజుకీ సిద్ధం

జనవరి నుంచి బాదుడు

మోడళ్లను బట్టి ధరల పెంపులో వ్యత్యాసం

అక్టోబర్‌లో 199117 యూనిట్ల విక్రయాలు




న్యూఢిల్లీ : దేశంలోని కార్ల తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ సంచల నిర్ణయం తీసుకుంది. ద్రవ్యోల్బణం, పెరిగిన ముడి సరకు ధరలతో వ్యయ ఒత్తిడి పెరిగిందని కంపెనీ తెలియజేసింది. ఈ కారణంగా 2024 జనవరిలో కార్ల ధరలను పెంచనున్నట్లు మారుతీ సుజుకీ సోమవారం తెలిపింది. కంపెనీ ఖర్చు తగ్గించడానికి, పెరుగుదలను భర్తీ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ తప్పని పరిస్థితుల్లో కొంత ఖర్చులను మార్కెట్లోని వినియోగదారులకు బదలాయించాలని కంపెనీ యోచిస్తోంది. దేశంలో ఇతిపెద్ద కార్ల తయారీ కంపెనీగా కొనసాగుతున్న మారుతీ ఇదే విషయాన్ని తన రెగ్యులేటరీ ఫైలింగ్స్‌లో పేర్కొంది. ఎంట్రీ-లెవల్ చిన్న కారు ఆల్టో నుంచి మల్టీ-యుటిలిటీ వెహికల్ ఇన్విక్టో వరకు అనేక వేరియంట్లను కంపెనీ విక్రయిస్తోంది. వాటి విక్రయ ధరలు రూ. 3.54 లక్షల నుంచి ప్రారంభమై రూ. 28.42 లక్షల మధ్య వివిధ ధరల శ్రేణిని కలిగి ఉన్నాయి. అయితే, ఏయే వేరియంట్లపై ఎంత శాతం రేట్లను పెంచాలనుకుందనే వివరాలను కంపెనీ ఇంకా బయటపెట్టలేదు. అయితే, మోడళ్లను బట్టి వాటి ధరల పెంపులో వ్యత్యాసం ఉంటుందని మాత్రం మారుతీ స్పష్టం చేసింది. రేట్ల పెరుగుదల వివిధ మోడళ్లకు మారుతుందని మారుతీ వెల్లడించింది. ఈ ఏడాది ఆటో అమ్మకాలు పుంజుకున్న తరుణంలో అక్టోబర్ మాసంలో మారుతీ సుజుకీ అత్యధికంగా 1,99,217 యూనిట్ల విక్రయాన్ని నమోదు చేసింది. ఇది ఏడాది ప్రాతిపదికన 19 శాతం అధికం. 2022 అక్టోబర్‌లో కంపెనీ వాహన విక్రయాల సంఖ్య 1,67,520గా ఉంది. అయితే, దేశంలో కంపెనీ అక్టోబర్ అమ్మకాల సంఖ్య 21 శాతం పెరిగి 1,77,266 వద్ద ఉంది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఏడాది ప్రాతిపదికన స్వతంత్ర నికర లాభం 80.3 శాతం పెరుగుదలను నమోదు చేసింది. దేశపు అతిపెద్ద కార్ల తయారీ సంస్థ గత ఏడాది ఇదే కాలానికి పన్ను తరువాత లాభం రూ. 2,061.5 కోట్లుగా నమోదు చేసింది. ఢిల్లీ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థ ఆదాయం గత ఏడాదితో పోలిస్తే రెండవ త్రైమాసికంలో 23.8 శాతం పెరిగి రూ. 37,062 కోట్లకు చేరుకుంది.

## 23 మిలియన్ల డాలర్లని సమీకరించిన స్కాపియా

బెంగుళూరు : తన ఆర్థిక ఉత్పాదనల ద్వారా ప్రయాణాలను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఉన్న ఫిన్‌టెక్ కంపెనీ అయిన స్కాపియా తాజాగా ఎలివేషన్ క్యాపిటల్, 3 స్టేట్ వెంచర్స్ నేతృత్వంలోని తన సిరీస్-ఎ ఫండింగ్ రౌండ్‌లో 23 మిలియన్లను సేకరించింది. ఈ రౌండ్‌లో దాని ప్రస్తుత ఇన్వెస్టర్లు, మ్యాట్రిక్స్ పార్టనర్స్ ఇండియా, టాంగ్లిన్ వెంచర్ పార్ట్ నర్స్ కూడా పాల్గొన్నాయి. కొత్త మూలధనంతో, స్కాపియా తన కస్టమర్ బేస్‌ను పెంచుకోవడం, మరింత మంది బ్యాంకింగ్ భాగస్వాములను జోడించడం, తన ఉత్పాదన సూట్‌ను మరింత బలోపేతం చేయడం, ఎక్కువ మంది ప్రయాణికులు తిరుగులేని, రివార్డింగ్ అనుభవాలను పొందేలా చేయడం కొనసాగిస్తుంది. స్కాపియా యొక్క 23 మిలియన్ల డాలర్లని సిరీస్ నిధుల సేకరణ సంస్థ సహ-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్, సంతోషకర మైన యాప్ అనుభవం పట్ల కస్టమర్ల ప్రేమకు నిదర్శనం. ప్రారంభించిన ఐదు నెలల్లోనే, స్కాపియా విస్తృత ప్రజాదరణను పొందింది. 7500 పిన్ కోడ్‌లలో తన కార్డ్‌ను పంపిణీ చేసింది. విశేషమేమిటంటే, స్కాపియా వినియోగదారులలో 40% మంది అగ్రశ్రేణి 30 నగరాలకు ఆవల ఉన్నవారు కావడం అనేది దేశంలోని విభిన్న ఆర్థిక రంగాల్లో స్కాపియా వేగవంతమైన ఆరోహణను నొక్కిచెబుతోంది. స్కాపియా ట్రైబ్ అని పిల వబడే స్కాపియా వినియోగదారు సమూహం 5 ఖండాలలోని 50 దేశాలలో ప్రయాణించడానికి యాప్ మరియు కార్డ్ ని ఉపయోగించింది. స్కాపియా వ్యవస్థాపకుడు




అనిల్ గోటేటి మాట్లాడుతూ, స్కాపియా ప్రారంభించి నప్పటి నుండి పొందుతున్న కస్టమర్ ఆప్యాయత, వేగవంతమైన వృద్ధికి మేం థ్రిల్‌గా ఉన్నాం. ఈ నిధులు మా కస్టమర్ బేస్‌ను పెంచుకోవడానికి, మరింత మంది బ్యాంకింగ్ భాగస్వాములను జోడించడానికి, మా ఉత్పాదనల సూట్‌ని బలోపేతం చేయడానికి మా ప్రయత్నాలకు ఊతమిస్తాయి. మా దృష్టిని విశ్వసించే, మా కస్టమర్లకు శక్తివంతమైన ప్రతిపాదనను అందించడంలో మాకు సహాయం చేస్తున్న మా కొత్త, ఇప్పటికే ఉన్న ఇన్వెస్టర్లకు మేం కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు.




# శ్రీవారిని దర్శించుకున్న భారత ప్రధాని

**140 కోట్ల ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి సాధించాలని శ్రీవారి ప్రణమెల్లిన ప్రధాని**



తిరుమల, మేజర్ న్యూస్:
భారత ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో టీటీడీ అధికారులు, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈఓ ధర్మారెడ్డి, వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ ఇస్తికఫాల్ తో స్వాగతం పలకగా ప్రధాని ముందుగా ఆలయ ధ్వజ స్థంభానికి మొక్కిన అనంతరం శ్రీవారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా ప్రధాని 140 కోట్ల మంది భారతీయులకు మంచి ఆరోగ్యం, శ్రేయస్సు, అభివృాఎద్ధి కలగాలని తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రార్థించానని తన అనుభూతిని ట్విట్టర్ వేదికగా తెలిపారు. అనంతరం రంగనాయక మండపంలో ప్రధానికి వేద పండితులు ఆశీర్వచనం పలకగా, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈఓ ధర్మారెడ్డి వారికి తీర్థ ప్రసాదాలను, స్వామి వారి చిత్ర పటాన్ని, టీటీడీ క్యాలెండర్, డైరీ 2024 పంచగవ్యాలను అందచేశారు. అంతకు మునువు స్వామి వారి వద్ద ప్రధాని గారిని శేష వస్త్రంతో ఆలయ ప్రధాన అర్చకులు సత్కరించారు.



## కేసీఆర్ మళ్లీ గెలిస్తే రాహుల్ బాబాను
# ప్రధాని చేసేందుకు ప్రయత్నిస్తాడు : అమిత్ షా

- కాంగ్రెస్ పార్టీతో కేసీఆర్ కుమ్మక్కయ్యారన్న అమిత్ షా
- ప్రజలు మార్పు కోరుకుంటున్నారు
- బీజేపీ రావాలని ఆశిస్తున్నారన్న కేంద్రమంత్రి
- రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలన్న కేసీఆర్ ప్రయత్నాలు విఫలమవుతాయి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో కేసీఆర్ మరోసారి గెలిస్తే కాంగ్రెస్ నేత రాహుల్ బాబాను ప్రధానిని చేసేందుకు ప్రయత్నిస్తాడని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎద్దేవా చేశారు. సోమవారం మంచిర్యాలలో నిర్వహించిన రోడ్డు షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో కేసీఆర్ కుమ్మక్కయ్యారని ఆరోపించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ను ఓడించి కేసీఆర్ను ఇంటికి పంపించాలని పిలువునిచ్చారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని.. బీజేపీ రావాలని ఆశిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కేసీఆర్కు వేసినట్లే అన్నారు. 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను కేసీఆర్ కొనుగోలు చేశాడని గుర్తు చేశారు. కాంగ్రెస్ నుంచి ఇప్పుడు గెలిచిన ఎమ్మెల్యేలు కూడా ఆయనకు అమ్ముడుపోతారన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని కేసీఆర్ భావిస్తున్నారని, కానీ ఆయన ఎన్ని ప్రయత్నాలు చేసినా రాహుల్ గాంధీ ప్రభుత్వం రాదని చురకలు అంటించారు. మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీకి భయపడే కేసీఆర్ తెలంగాణ విమోచనదినోత్సవం జరపడం లేదని వ్యాఖ్యానించారు.

కేసీఆర్, కాంగ్రెస్ పార్టీలు మజ్లిస్ పార్టీకి భయపడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలకు ఇచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్లను తాము బీసీలకు ఇస్తామని హామీ ఇచ్చారు. మాదిగల సంక్షేమం కోసం ఎస్సీ వర్గీకరణ చేయబోతున్నామన్నారు. బీజేపీ గెలవగానే బీసీని ముఖ్యమంత్రిగా చేస్తుందని పునరుద్ఘాటించారు. బీజేపీని ఈ ఎన్నికల్లో గెలిపిస్తే సింగరేణి కార్మికులకు ఆదాయపన్ను మాఫీ చేస్తామని ప్రకటించారు.


# బిజెపి వస్తే బిసి సీఎం

- మొదటి సారి తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు
- ఫామ్ హౌస్ సీఎం అవసరమా?
- 3న కేసీఆర్ ఓటమి తప్పదు
- ప్రతి కోన ఒక్కటే గాన బిజెపి ఫర్ తెలంగాణ
- అవినీతి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తాం
- తెలుగులో మాట్లాడి సభికుల్లో ఉత్సహం నింపిన ప్రధాని నరేంద్ర మోడీ



మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్27,మేజర్ న్యూస్ (సూర్య): అసెంబ్లి ఎన్నికల్లో మొదటి సారి తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ,బిసి వ్యక్తిని సిఎంను చేస్తామని భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ విశ్వాసం వ్యక్తం చేశారు. సోమవారం మహబూబాద్ పట్టణంలో మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్ నాయక్ గెలువు కోరుతూ సకల జనుల విజయ సంకల్ప సభను ఏర్పాటు చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లి నియోజవర్గ అభ్యర్థులతో కలసి సకల జనుల విజయ సంకల్ప సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొన్నారు. బహిరంగ సభలో పాల్గొన్న మోడీ అధికార బీఆర్ఎస్‌పై విరుచుకుపడ్డారు. కెసిఆర్ పాలనపై ప్రజలు విసుగు చెందారని, నిరంకుశ పాలనను 3వ తేదీన కేసీఆర్ ఓటమి చెందుతున్నాడన్నారు. తెలంగాణ వస్తే నిధులు, నియామకాలు ఇస్తాడని చెప్పి కన్నీళ్లు తెప్పించడాని ప్రజలను మోసం చేశాడని అన్నారు. మోదీ గ్యారంటీ అంటే గ్యారంటీగా పూర్తయ్యే గ్యారంటీ అని అన్నారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్,బీఆర్ఎస్ మాత్రమే నాశనం చేశాయని ఆరోపించారు. బీజేపీ మంత్రివర్గంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం ఉంటుందన్న మోదీ తెలిపారు. గతంలో కేసీఆర్ దిల్లీకి వచ్చి భారతీయ జనతా పార్టీతో కలుస్తామని అడిగారని చెప్పారు. తన వారసుడిని సీఎంగా చేస్తే.. తమ పార్టీతో కలుస్తామని కేసీఆర్ అడిగారన్నారు. కేసీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించడంతో బీజేపీని తిట్టడం మొదలుపెట్టారని తెలిపారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అంధ విశ్వాసాలపై నమ్మకం ఎక్కువ అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అంధ విశ్వాసాలను నమ్మి సచివాలయాన్ని కూల్చారని ఆరోపించారు. కేసీఆర్ తన మూఢ నమ్మకాలతో ప్రజాధనం వృథా చేశారని మండిపడ్డారు. మూఢ నమ్మకాలకు బానిస అయిన సీఎం మనకు అవసరమా అని ప్రశ్నించారు. ఫామ్‌హౌజ్ నుంచి బయటకు రాని ఈ సీఎం మనకు అవసరమా అని కేసీఆర్‌ను ఉద్దేశించి ప్రజలను ప్రశ్నించారు. బీఆర్ఎస్ అవినీతిపరులను జైలుకు పంపిస్తామని సంకల్పం తీసుకున్నామని చెప్పారు. సాగు నీటి ప్రాజెక్టుల్లో అవినీతికి పాల్పడిన వారిని జైలుకు పంపేది తెలంగాణ బీజేపీ సర్కార్ అని పేర్కొన్నారు. రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామని చెప్పి మోసం చేసిన వారిని జైలుకు పంపేది తమ ప్రభుత్వమే అని మోదీ స్పష్టం చేశారు. ప్రజలను కలవని సీఎం, సచివాలయానికి రాని సీఎం మనకు అవసరమా? అని మోదీ ప్రశ్నించారు. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి అభ్యర్థి హుస్సేన్ నాయక్,భూక్య సంగీత,తదితరులు ఉన్నారు.



# డిసెంబర్ 2న అఖిల పక్ష సమావేశం

- 4 నుంచి పార్లమెంట్ సెషన్
- పార్లమెంట్ శీతాకాల సమావేశాల తేదీలు ఖరారు
- 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన మరునాడే సెషన్ మొదలు
- 24 వరకు సమావేశాలు కొనసాగింపు
- కీలక బిల్లులకు ఆమోద ముద్ర కోసం ప్రభుత్వం తహతహ

న్యూఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభ తేదీలపై స్తబ్ధత వీడింది. 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 3న వెలువడనున్న మరునాడు 4 నుంచి సమావేశాలు మొదలు కానున్నాయి. డిసెంబర్ 22 వరకు కొనసాగనున్నాయి. రాజ్యసభ, లోక్‌సభలను సమావేశ పరుస్తూ స్పీకర్ కార్యాలయం సోమవారం ఉదయం నోటిఫికేషన్ జారీ చేసింది. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ పార్లమెంట్ సమావేశాలు ఎలా సాగుతాయనేది ఆసక్తి రేపుతోంది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి డిసెంబర్ 2న అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారని జాతీయ మీడియా రిపోర్టులు సూచిస్తున్నాయి. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉంది. నిజానికి పార్లమెంట్ సెషన్ ప్రారంభానికి ఒక రోజు డిసెంబర్ 3నే అఖిల పక్ష సమావేశం జరగవలసి ఉన్నప్పటికీ అదే రోజున 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఉండడంతో డిసెంబర్ 2న సమావేశం కానున్నారు. కీలక బిల్లుల ఆమోదింపజేసుకోవాలని చూస్తున్న ఎన్డీఏ సర్కార్‌పై 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రభావం చూపించవచ్చనే రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

హోమ్ శాఖపై స్టాండింగ్ కమిటీ ఇప్పటికే మూడు నివేదికలను ఆమోదించినందున, ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌ల స్థానంలో మూడు కీలక బిల్లులను ఈ సెషన్‌లో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి), ఎన్నికల కమిషనర్ల (ఇసిట) నియామకానికి సంబంధించిన మరొక కీలక బిల్లు పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉంది. వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వం, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధం కారణంగా పార్లమెంట్ ప్రత్యేక సెషన్‌లో ఈ బిల్లుకు ఆమోదం లభించలేదు. ఈ బిల్లు కేబినెట్ హోదాతో సమానంగా సిఇసి, ఇసిల హోదాను మార్చాలని సూచిస్తోంది.

## కాంగ్రెస్, బీఆర్ఎస్
# నాటకాలు ఆడుతున్నాయి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రైతుబంధు విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. సోమవారం హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే రైతుబంధును ఎందుకు ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకే తాను ముక్కలు అని మండిపడ్డారు. ఆ రెండు కూడా కుటుంబ పార్టీలేనని ధ్వజమెత్తారు. కుటుంబ పార్టీలను బీజేపీ వదిలిపెట్టదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలను ప్రజలు చూశారని, బీజేపీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఆ రెండు పార్టీలపై తమ పోరాటం ఆపేది లేదన్నారు. అసలు హైదరాబాద్ పేరు ఏమిటి? ఎవరీ హైదర్? అందుకే భాగ్యనగరంగా మారుస్తామని స్పష్టం చేశారు. దేశంలో ఇప్పటికే చాలా నగరాల పేర్లు మారాయని గుర్తు చేశారు. పాతబస్తీని అభివృాఎద్ధి చేయాలనేది తమ డిమాండ్ అన్నారు. ముస్లిం మహిళల ఆత్మగౌరవం కోసమే తాము ట్రిపుల్ తలాక్ రద్దు చేశామన్నారు.

## బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం
# జాతీయ నాయకుల ప్రచారం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు మద్దతుగా జాతీయ నాయకులు విస్తృత ప్రచారం చేయనున్నారు. నవంబరు 28వ తేదీ హనుమకొండ బిజెపి అభ్యర్థి రావు పద్మ కు మద్దతుగా కేంద్రమంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి విస్తృాఎత ప్రచారం నిర్వహించనున్నారు. నవంబరు 28వ తేదీన నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా కు మద్దతుగా తమిళనాడు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు అన్నామలై ప్రచారం నిర్వహించనున్నారు. నవంబరు 28వ తేదీన బిజెపి జాతీయ నాయకులు కేంద్రమంత్రి భగవత్ ఖరద్ జీ సంగారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి పులిమామిడి రాజు కు మద్దతుగా ప్రచారంలో పాల్గొననున్నారు. నవంబరు 28వ తేదీ దేవరకొండ బిజెపి అభ్యర్థి కేతావత్ లాలునాయక్ కు మద్దతుగా మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ కు విస్తృాఎత ప్రచారం చేయనున్నారు.

అనంతరం పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగ రామ్మోహన్ రెడ్డి గారికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేయనున్నారు. సాయంత్రం నర్సంపేట బిజెపి అభ్యర్థి కె.పుల్లారావు కు మద్దతుగా ప్రచారంలో పాల్గొనున్నారు. నవంబరు 28వ తేదీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏక్ నాథ్ షిండే గారు ఆదిలాబాద్ బిజెపి అభ్యర్థి శ్రీ పాయల శంకర్ గారికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. అనంతరం బేల మండలంలోనూ ప్రచారం చేయనున్నారు. నవంబరు 28వ తేదీన మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏకనాథ్ షిండే గారు ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి శ్రీ ఎస్.కుమార్ గారికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేపట్టనున్నారు. ఈ ప్రచారంలో భాగంగా బిజెపి శ్రేణులు, అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున హాజరై దిగ్విజయం చేయగలరని కోరుతున్నాం.

# ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం

- అండమాన్ సముద్రం, మలక్కా జలసంధిని ఆనుకుని అల్పపీడనం
- 29 నాటికి వాయుగుండం
- డిసెంబర్ 1 కల్లా తుపానుగా బలపడే అవకాశం



న్యూఢిల్లీ : అండమాన్ సముద్రం, మలక్కా జలసంధిని ఆనుకుని అల్పపీడనం ఏర్పడిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా పయనించి ఆగ్నేయ బంగాళాఖాతం లోకి ప్రవేశిస్తుందని, ఈ నెల 29 నాటికి వాయుగుండంగా బలపడనుందని తెలిపింది. అక్కడి నుంచి వాయవ్య దిశగా పయనించి 48 గంటల్లో తుపానుగా మారుతుందని ఐఎండీ వివరించింది. దీని ప్రభావం డిసెంబర్ 1 నుంచి భారత తీర ప్రాంతంపై కనిపిస్తుందని తెలుస్తోంది. ప్రస్తుతానికి అల్పపీడన ప్రభావం అండమాన్ దీవులపై అధికంగా ఉండనుంది.

# మోదీ వెంటే బీసీలు

- బిజెపిని గెలిపిద్దాం
- బీసీల రాజ్యం తెచ్చుకుందాం
- బిజెపి గెలుపు కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తాం
- గడిల రాజ్యాన్ని కూల్చేస్తాం
- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సామా జిక తెలంగాణకు కట్టుబడిన బిజెపిని అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిద్దామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ పిలువునిచ్చారు. బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటే తెలంగాణ బీసీలు ఉన్నారని పేర్కొన్నారు. బీసీ లకు ఎక్కువ సీట్లు ఇచ్చిన బిజెపిని గెలిపించి బీసీ రాజ్యాన్ని తెచ్చుకుందామని చెప్పారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో దాసు సురేష్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అధికారంలో ఉన్నటువంటి పార్టీ, ఒక బీసీ ప్రధానిగా ఉన్నటువంటి పార్టీ తెలంగాణకు బీసీని సీఎం చేస్తామని ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. బీసీ సీఎం చేస్తారన్న బిజెపికే బీసీలంతా మద్దతుగా నిలవాలని దాసు సురేష్ కోరారు. బీసీల చిరకాల ఆకాంక్ష అయిన బీసీ సీఎం కోసం దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తూనే ఉన్నామనీ , మోడీ ఒక బీసీ ప్రధానిగా ఉండడం, తెలంగాణకు బీసీ ముఖ్యమంత్రిని బీజేపీ ప్రకటించడం చారిత్రాత్మక శుభపరిణామమన్నారు. బీసీ ముఖ్యమంత్రి సాధన కోసం బీసీ లంతా బిజెపితో పాటు నిలవాల్సినటువంటి ఆవశ్యకత నేడు ఏర్పడిందని దాసు సురేష్ తెలిపారు. నిజామాబాద్ లో సమస్యలు గత పది ఏళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని దాసు సురేష్ విమర్శించారు. 30వ తారీకు జరగబోయే ఎన్నికలలో బీసీలంతా కమలం గుర్తుకు ఓటేసి బీసీని సీఎం చేస్తామన్న బీజేపీ వెంట నిలవాలని పిలువునిస్తున్నామన్నారు . మీడియా సమావేశంలో రాష్ట్ర మీడియా కన్వీనర్ మారేపల్లి లక్ష్మణ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారు పద్మావతి, కార్యదర్శి మిర్యాల శ్రీలత, రాష్ట్ర కమిటీ సభ్యులు బలరాం, రాష్ట్ర యువజన కన్వీనర్ మడత కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజస్థాన్‌లో పెరిగిన
# పోలింగ్ శాతం

- కాంగ్రెస్, బీజేపీల్లో ఎవరికి మేలు?
- రెండు పార్టీల హోరాహోరీ పోరు
- ఆనవాయతీ దృష్ట్యా తమదే అధికారం అని బీజేపీ ఆశ
- కొత్త వ్యూహం వల్ల తమదే విజయమని కాంగ్రెస్ ధీమా

జైపూర్ : రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఇందులో దాదాపు 75 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. గతంలో 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పోలింగ్‌తో పోలిస్తే ఈసారి ఒక శాతం అధికంగా పోలింగ్ నమోదైంది. ఈ నేపథ్యంలో స్వల్పంగా పెరిగిన ఈ పోలింగ్ శాతం ఎవరికి మేలు చేయబోతోంది. కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మధ్య హోరాహోరీ పోరు సాగిన తరుణంలో వోటింగ్ సరళి ఎలా సాగిందన్న దానిపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఐదు సంవత్సరాలకు అధికార పార్టీలను మార్చేయడం అక్కడి వోటర్లకు రివాజుగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఈసారి అధికార కాంగ్రెస్‌ను కాదని బీజేపీకి వోటర్లు పట్టం కడతారన్న అంచనాలతో ఒపీనియన్ పోల్స్ అన్నీ ఆ పార్టీకి మొగ్గు ఇచ్చాయి. అయితే, కాంగ్రెస్ ఈసారి వ్యూహాలు మార్చడంతో ఆ పార్టీకి మరొక సారి అధికారం దక్కవచ్చన్న అంచనాలు కూడా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన పోలింగ్‌లో గతం కంటే ఒక్క శాతం మంది వోటర్లు అధికంగా వోటు వేశారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో వోటర్లు చురుగ్గా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి వోట్లు వేయడం, ఒక శాతం పోలింగ్ పెరగడంతో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ ఇది తమకే మేలు చేస్తుందని చెప్పుకుంటున్నాయి. అలాగే రాష్ట్రంలో ఐదు సంవత్సరాలకు ఒక సారి ప్రభుత్వాలను మార్చేసే సరళి కూడా బీజేపీ వంటి పార్టీలకు ఉత్సాహం ఇస్తోంది. అయితే, వాస్తవంగా చూస్తే గత ఎన్నికల డేటా ప్రకారం వోట్ల శాతం 3-4 పెరిగితే బీజేపీకి లాభం చేకూరుతుందని అంచనా. వోట్ల శాతం 1 తగ్గితే మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిరిగి ఏర్పాటు చేస్తుందని అంచనా వేస్తున్నారు. అయితే, బీజేపీ ఆనందం వెనుక మరొక కారణం కూడా ఉంది. వోటింగ్ పెరుగుదల కనిపించినప్పుడల్లా గతంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. దీంతో ఈసారి 1 శాతం పోలింగ్ పెరుగుదల కూడా తమకే అనుకూలమని ఆ పార్టీ చెప్పుకుంటోంది. కానీ వాస్తవ గణాంకాల ఆధారంగా చూస్తే కనీసం 3-4 శాతం పోలింగ్ పెరిగితే తప్ప రాష్ట్రంలో అధికార మార్పిడి కష్టమేనన్న వాదన ఉంది. అలా అని వోటింగ్ శాతం తగ్గకపోవడం చూస్తే కాంగ్రెస్‌లోనూ టెన్షన్ కొనసాగుతోంది. డిసెంబర్ 3న వోట్ల లెక్కింపుతో ఈ టెన్షన్‌కు తెర పడనున్నది.



## 30న తిరుమలకు టీడీపీ అధినేత చంద్రబాబు

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ) ఈ నెల 30వ తేదీ సాయంత్రం తిరుమల కు వెళ్లనున్నారు. చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి ఒకటో తేదీన ఉదయం శ్రీవారి దర్శనం చేసుకోనున్నారు. అనంతరం రేణిగుంట విమానాశ్రయం నుంచి బయలు దేరి అమరావతికి చంద్రబాబు రానున్నారు. మరుసటి రోజు బెజవాడ దుర్గమ్మ, సింహాచలం అప్పన్న, శ్రీశైలం మల్లన్న దర్శనానికి చంద్రబాబు వెళ్ళనున్నారు. కంటి ఆపరేషన్ తర్వాత కొద్దిరోజులుగా హైదరాబాద్లో చంద్రబాబు విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రముఖ దేవాలయాల్లో దర్శనాల అనంతరం డిసెంబర్ మొదటి వారంలో చంద్రబాబు మళ్లీ పూర్తి స్థాయి రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటారని టీడీపీ నేతలు తెలిపారు.

## వైసీపీలోకి మాచర్ల టీడీపీ మాజీ ఇన్చార్జ్ కొమ్మారెడ్డి చలమారెడ్డి



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో పల్నాడు జిల్లా టీడీపీ సీని యర్ నేత, మాచర్ల టీడీపీ మాజీ ఇన్ఛా ర్జ్ కొమ్మారెడ్డి చలమారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. చలమారెడ్డితో పాటు సీఎం సమక్షంలో టీడీపీ స్థానిక నాయకులు కె.శ్రీనివాసరెడ్డి, కె.రామచంద్రారెడ్డి, కె.వెంకటేశ్వర రెడ్డి, కె.షణ్ముక్ రెడ్డి, వి.శంకర్ వైఎ స్సార్సీపీలో చేరారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంక ట్రామిరెడ్డి పాల్గొన్నారు.



### వ్యవసాయ సంక్షోభం నుంచి

# రైతాంగాన్ని ఆదుకోవాలి

● నమ్మక ద్రోహానికి పాల్పడడం హేయమైన చర్య ● మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం మొత్తం మీద లక్షన్నరమంది రైతుల ఆత్మహత్య ● రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : విజయవాడ జింఖానా మైదానంలో రైతు సంఘాల సమన్వయ సమితి, కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నాను వడ్డే శోభనాద్రీశ్వరరావు ప్రారంభిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని, ప్రస్తుతం రైతంగంలో జరుగుతున్న ఆత్మహత్యలు దీనికి నిదర్శనమన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం మొత్తం మీద లక్షన్నరమంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇంతకన్నా దారుణం మరొకటి లేదని మోడీ విధానాలను ఎండగట్టారు.ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన తర్వాత డాక్టర్.యం.ఎస్ స్వామినాథన్ సిఫారసుల మేరకు అన్ని పంటలకు పంటల సమగ్ర ఉత్పత్తి వ్యయానికి మరో 50% కలిపి మద్దతు ధర ప్రకటిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా తుంగలో తొక్కారని, బిజెపి ప్రభుత్వానికి సిగ్గు శరం లేదని ఇటువంటి దిక్కుమాలిన ప్రభుత్వాన్ని సాగనంపాలని కోరారు. 2016 సంవత్సరంలో మోడీ మాట్లాడుతూ 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని వాగ్దానం చేసి అటకెక్కించిందన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధంగా విధి విధానాలు రూపొందించడం సహించరాదని ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని రైతు కార్మికులను కోరారు. ఢిల్లీ కేంద్రంగా మోడీ తెచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 385 రోజులు పోరాటం చేసి ఆ నల్ల చట్టాలను రద్దు చేయించుకున్నారని, ఇప్పుడు మోడీ అవే చట్టాలను దొడ్డిదారిన అమలుపరచడానికి ప్రయత్నం చేస్తున్నారని, నమ్మక ద్రోహానికి పాల్పడడం హేయమైన చర్య అని మోడీ విధానాలను దుయ్యబట్టారు.రైతు ఉద్యమ విరమణ సందర్భంగా లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఎలక్ట్రిసిటీబిల్ 2020 ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మోటార్లకు ప్రి పెయిడ్ స్మార్ట్ ఎలక్ట్రిసిటీ మీటర్లు పెట్టరాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రజలు పన్నులతోను కార్మికులశ్రమతో నిర్మితమైన ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేషన్ సంస్థలకు కట్టబెట్టి క్రోనీ కెపిటిలిజానికి పాల్పడడం దుర్మార్గమన్నారు. బ్రిటిష్ వారి దోపిడీకి మించి భారత ప్రధాని నరేంద్ర మోడీ తన సహచరులైన ఆదాని, అంబానీలకి ప్రభుత్వ సంపదను సహజ వనరలను దోచిపెడుతున్నారని, మోడీ కార్పొరేట్ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

దేశవ్యాప్తంగా ఒక పర్యాయము రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని 2018 నుండి డిమాండ్ చేస్తుండగా పెడచెవిని పెట్టి కట్టగలిగే శక్తి ఉండి కూడా కట్టలేని కార్పొరేట్ సంస్థలకు సంబంధించిన రూ 14 లక్షల 50 వేల కోట్లు రూపాయలు రుణమాఫీ చేశారని, ఎవరి బాబు సొత్తుని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేరళరాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధరలకు అదనంగా కింటాకు రూ.850 ఇస్తుంటే, కేంద్ర ప్రభుత్వం కూడా అటువంటి చట్టం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య మాట్లాడుతూ అఖిలభారత రైతాంగం మోడీ తెచ్చిన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా చారిత్రాత్మకమైన ఉద్యమాన్ని నిర్వహించారన్నారు. ఈ ఉద్యమం సందర్భంగా రైతులపై 75 వేల కేసులు పెట్టారని,ప్రజాస్వామ్యాన్ని అణిచివేస్తున్నారని, ఈచట్టాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో 740 మంది రైతులు అమరులయ్యారని వారి త్యాగం వృధా కాదని ,మోడీని ఇంటికి పంపడం గ్యారెంటీ అన్నారు. రైతు ఉద్యమం విరమణ సందర్భంగా మద్దతు ధరల గ్యారంటీ చట్టం తీసుకొస్తామని, విద్యుత్ బిల్లు ప్రవేశపెట్టే ముందు రైతు సంఘాలతో మాట్లాడిన తర్వాతే ప్రవేశ పెడుతామని, రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని, అమరులైన రైతు కుటుంబాలకు నష్ట పరిహారం ఇస్తామని ఇలాంటి అనేక డిమాండ్లను పరిష్కారం చేస్తామని లిఖితపూర్వకంగా చెప్పి వాటిని అమలు చేయకుండా ఉద్యమాలపై ఉక్కు పాదం మోపడం బిజెపి అప్రజాస్వామ్య పాలనకు నిదర్శనమని అన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ తక్షణమే మోడీని గద్దెదించాలని,దేశంలో దారిద్ర్యం పెరుగుతుందన్నారు. విశాఖ ఉక్కు లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అమ్ముతున్నారని ఇది సహించరాదని అన్నారు.


కార్పొరేట్ల పరిపాలన జరుగుతుందని, ఎల్ఐసి, రైల్వే లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ బడా బాబులకు కట్టబెట్టారన్నారు. దేశంలో ఉన్న సహజ వనరులను అన్నిటిని కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతుందన్నారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించవలసిన అవసరం ఈరోజు ఎంతైనా ఉందని, రైతులు కార్మికులు ,కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు సంపాదన సృష్టిస్తుంటే ఆ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం అన్యాయమని, మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగిస్తుంటే,కనీసంమోడీ స్పందించలేదని ఇంతకన్నా దుర్మార్గమైన పరిపాలన ఎక్కడా లేదన్నారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు లాంటి సంస్థను పోస్కోకి కట్టబెట్టడం కార్మికుల జీవితాన్ని నాశనం చేయడమే అన్నారు. లక్షలాదిమంది కార్మికుల జీవితాలతో చలగాటమాడటం ప్రభుత్వానికి సరైనది కాదని, ఇప్పటికైనా విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణ విధానాలను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు,విశాఖ ఉక్కుకు సొంత గనులను ఏర్పాటు చేయాలని, పెట్టుబడిని ప్రభుత్వమే విశాఖ ఉక్కును నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఒబులేసు మాట్లాడుతూ నరేంద్ర మోడీ సాగిస్తున్న రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను ఈ రాష్ట్రం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యథేచ్ఛగా అమలు చేస్తున్నరన్నారు. 2014 సంవత్సరంలో రాష్ట్రం విడిపోయినప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విభజన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. పోలవరం ప్రాజెక్టుగానీ ,కడప ఉక్కుగానీ ,విశాఖ రైల్వే జోన్ గాని ,ఏ ఒక్కటి ఇవ్వకుండా ప్రధాని ద్రోహం చేశారన్నారు.రాష్ట్రంలో ఉన్న ఏకైక ఉక్కు పరిశ్రమను ప్రైవేటు వ్యక్తులకు అమ్మడానికి నరేంద్ర మోడీ పూనుకుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అడగలేకుండా ఉందని నిలదీశారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక నాయకులు చుండూరు రంగారావు మాట్లాడుతూ అన్ని పంటలకు సమగ్ర ఉత్పత్తివేయానికి 50 శాతం మద్దతు ధరలు ప్రకటించి చట్టబద్ధత కల్పించాల కోరారు. కార్మిక సంఘాల నాయకులు జాస్తి కిషోర్ మాట్లాడుతూ ప్రీపెయిడ్ స్మార్ట్ ఎలక్ట్రిసిటీ మీటర్ల వలన నష్టాలు ఎక్కన్నారు. రైతు కూలీ సంఘం నాయకులు ఎం.గిరీష్ మాట్లాడుతూ వెనకబడిన రాయలసీమ లాంటి ప్రాంతాల్లో వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల భవిష్యత్తులో పెను భారం పడే అవకాశం ఉందన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అసంఘటిత కార్మికులకు కనీస వేతన నెలకు రూ.26,000 నిర్ణయించి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య మాట్లాడుతూ కౌలురైతులను రక్షించాలని, కౌలురైతులతో సహా రైతులందరికీ సున్నావడ్డీకి పంటరుణాలు అందించాలని,కౌలురైతులను కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకటగోపాలకృష్ణారావు మాట్లాడుతూ కృష్ణాజలాలవున: పంపిణీ గజెట్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఆంధ్ర ప్రదేశ్ రైతుల నీటి హక్కులను కాపాడాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రైతుసంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ కేరళ తరహాలో రుణ ఉపశమన చట్టం తీసుకురావాలని తద్వారా అప్పుల ఊబిలో నుంచి రైతాంగాన్ని కాపాడాలని కోరారు.ఏపీ కౌలురైతులసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ వ్యవసాయరంగంలో సంక్షోభం వల్లే రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని వీటిని అరికట్టేందుకు నిర్దిష్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ కే. ధనలక్ష్మి మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు రోజురోజుకు పెరుగుతున్నాయని వీటిని అరికట్టాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య పాల రైతుల సమస్యల మీద తీర్మానం ప్రవేశపెట్టారు మహాధర్మం ప్రారంభం ముందు ఇటీవల కాలంలో మృతి చెందిన డాక్టర్ ఎం ఎస్ స్వామినాథన్, ప్రముఖ ఇంజనీరు చెరుకూరి వీరయ్య, రైతుసంఘాల సమైక్య అధ్యక్షులు యేర్నేని నాగేంద్రనాథ్ , జాతీయ రైతు సంఘం నాయకులు బి. శంకరయ్య తదితరులకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు , పి.జమలయ్య , కె. ఉమామహేశ్వరరావు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర, కార్మిక నాయకులు సింహాద్రి ఝాన్సీ, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షుడు జెట్టి గుర్నాధరావు, డాక్టర్ కొల్లా రాజమోహన్, ఎం. వెంకటరెడ్డి, డి హరినాథ్,చిట్టి పాటి వెంకటేశ్వర్లు, దడాల సుబ్బారావు, ఏవి నాగేశ్వరరావు, సుబ్బారావమ్మ, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

### సియం హామీల సత్వర అమలుకు

# చర్యలు తీసుకోండి

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి**



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు సత్వర అమలుకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సియం హామీలపై సోమవారం రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సియం జిల్లాల పర్యటన సందర్భంగాను, వివిధ బహిరంగ సభల్లోను ప్రజలకు ఇచ్చిన హామీలు సహా వివిధ ప్రజా ప్రతినిధుల లేఖలకు సియం స్పందించి ఇచ్చిన హామీలు, ఇతర సందర్భాల్లోను ఇచ్చిన హామీల అమలుకు సంబంధించి ఇప్పటి వరకూ తీసుకున్న చర్యలను సమీక్షించారు. మొత్తం 443 సియం హామీలకు గాను ఇప్పటికే 123 హామీలకు పైగా పరిష్కరించగా ఇంకా 224 వివిధ శాఖాధిపతులు స్థాయిలో ప్రోగ్రెస్ లో ఉండగా, 24 అంశాలకు సంబంధించి స్టేటస్ అప్డేట్ చేయాల్సి ఉండగా ఆర్థిక అంశాలకు సంబంధించి 72 హామీలు ఆర్థికశాఖ వద్ద పెండింగ్ లో ఉన్నాయని సిఎస్ పేర్కొన్నారు. అనంతరం వివిధ శాఖల వద్ద పెండింగ్ లో ఉన్న సియం హామీలను శాఖలవారీగా ఆయన సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న సియం హామీలన్నిటినీ త్వరితగతిన వేగవంతంగా అమలు చేసేందుకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ జవహర్ రెడ్డి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్,జల వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, టిఆర్అండ్ బి కార్యదర్శి ప్రద్యుమ్న, సియంఓ కార్యదర్శి ఆర్.ముత్యాల రాజు,సిఎంఒ అదనపు కార్యదర్శి భరత్ గుప్త,గృహ నిర్మాణ సంస్థ ఎండి లక్ష్మీషా పాల్గొన్నారు.అలాగే వీడియో లింక్ ద్వారా పిఆర్ అండ్ ఆర్డి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్,బిసి సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము,మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డి ఫార్మసీ (పాలిటెక్నిక్) షెడ్యూల్ విడుదల చేసిన కన్వీనర్



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : పాలిటెక్నిక్ కళాశాలల్లో డిఫార్మసీ కోర్సుకు సంబంధించిన ప్రవేశాల కౌన్సిలింగ్ షెడ్యూలును సాంకేతిక విద్యా శాఖ కమీషనర్, ప్రవేశాల కన్వీనర్ చదలవాడ నాగరాణి సోమవారం విడుదల చేసారు. ఇంటర్మీడియట్ అర్హతతో పాలిటెక్నిక్ కళాశాలల్లో రెండు సంవత్సరాల డిప్లమో ఇన్ ఫార్మసీ అడ్మిషన్ల కోసం ఈ నెల 29,30 తేదీలను అన్ లైన్ లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, ధృవీకరణ పత్రాల వెరిఫికేషన్ కోసం నిర్దేశించామన్నారు. నవంబరు 30 నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు మూడు రోజుల పాటు విధ్యార్థులు తమ ఐచ్చికాలను నమోదు చేసుకోవచ్చని, నాలుగవ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుందని కన్వీనర్ పేర్కొన్నారు. డిసెంబర్ 5,6,7 తేదీలలో సీట్లు పొందిన వారు అయా సంస్థలలో వ్యక్తిగతంగా రిపోర్టు చేయవలసి ఉందని, అయితే ఇప్పటికే విద్యా సంవత్సరం ఆలస్యం అయిన నేపధ్యంలో ఐదో తేదీ నుండే క్లాసులు ప్రారంభం అవుతాయని నాగరాణి వివరించారు. మరిన్ని వివరాల కోసం :/.. వెబ్ సైట్ ను సందర్శించాలని సాంకేతిక విద్యా శాఖ కమీషనర్, ప్రవేశాల కన్వీనర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

**ఫార్మా కోర్సులకు బైపిసి విభాగం నుండి తుదిదశ సీట్ల కేటాయింపు**

ఫార్మసీ కోర్సుల కోసం ఇంటర్మీడియట్ బైపిసి విభాగం నుండి నిర్దేశించిన తుది దశ సీట్ల కేటాయింపును సోమవారం పూర్తి చేసినట్లు ఎపిఇఎపిసెట్ 2023 ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. డిఫార్మాశీ, ఫార్మా డి, ఫార్మస్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సులకు సంబంధించి 9951 మంది తమ ఐచ్చికాలను నమోదు చేసుకోగా, 3345 మందికి నూతనంగా సీట్లు కేటాయించామన్నారు. ఇప్పటికే తరగతులు ప్రారంభం అయినందున వీరు తక్షణమే అయా కళాశాలల్లో రిపోర్టు చేయాలని సూచించారు.

# అన్ని రంగాల్లో రక్షణ పరిశోధన ఫలాలు

● అధునాతన రక్షణ సాంకేతికతలను అందిపుచ్చుకోవడంలో భారతదేశం ఎన్నో విజయాలు సొంతం ● చిన్న తరహా పరిశ్రమలకు రక్షణ పరిశోధన రంగం ప్రత్యేక చేయూత ● యార్లగడ్డ శ్రీరాములు 20వ ధార్మిక ఉపన్యాస కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి శాస్త్ర సాంకేతిక సలహాదారు డాక్టర్ జి. సతీష్ రెడ్డి




విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : జాతీయ భద్రతకు అవసరమైన రక్షణ వ్యవస్థల అభివృద్ధిలో ఆత్మనిర్భర్ స్వావలంబన అత్యంత కీలకమైనదని కేంద్ర రక్షణ మంత్రి శాస్త్ర సాంకేతిక సలహాదారు, ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ జి. సతీష్ రెడ్డి అన్నారు. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డిఆర్ డిఓ) ఈ క్రమంలో ప్రధాన పాత్రను పోషిస్తుందని, క్షిపణులు, అధునాతన రక్షణ సాంకేతికతలను అందివుచ్చుకోవటంలో భారతదేశం ఎన్నో విజయాలను సాధించిందన్నారు. ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆంధ్రప్రదేశ్ శాఖ, మాలక్ష్మి గ్రూవు సంయిక్త ఆధ్వర్యంలో నగరంలోని హోటల్ వివంతా వేదికగా ఆత్మనిర్భర్ భారత్ దిశగా రక్షణ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధి అనే అంశంపై నిర్వహించిన యార్లగడ్డ శ్రీరాములు 20వ ధార్మిక ఉపన్యాస కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ పరిశోధన సంస్థలు, విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య పరస్పర సహకారంతో రక్షణ రంగంలో 'ఆత్మ నిర్భర్ భారత్ సుసాధ్యమేనన్నారు. బలమైన రక్షణ పర్యావరణ వ్యవస్థ యొక్క ఆవశ్యకతను ఆత్మ నిర్భర్ భారత్ చర్చిస్తుందని, నూతన ఆవిష్కరణలలో స్టార్టప్ల సహకారాన్ని స్వాగతిస్తుందని వివరించారు. 'మేక్ ఇన్ ఇండియా' నుండి 'మేక్ ఫర్ ది వరల్డ్' స్థాయికి భారతదేశం చేరే సమయం ఎంతో దూరంలో లేదని నొక్కి చెప్పారు. అంతర్జాతీయ రక్షణ విపణిలో భారతదేశం ఒక ముఖ్యమైన శక్తిగా ఎదగడానికి నిరంతర పరిశోధన, అభివృద్ధి అత్యావశ్యకమన్నారు.

'మిషన్ శక్తి' విజయం సామూహిక బలానికి నిదర్శనంగా నిలిచిందని, స్వావలంబన, సాంకేతికంగా అభివృద్ధి చెందిన భారతదేశానికి ఇది ప్రతిరూపంగా మారిందని స్పష్టం చేసారు. చిన్న తరహా పరిశ్రమలకు రక్షణ పరిశోధన రంగం ప్రత్యేక చేయూతను అందిస్తుందని, అభివృద్ధి ఉత్పత్తి భాగస్వాములుగా దేశ వ్యాప్తంగా 107 సంస్థలకు 90 రకాల ఉత్పత్తులలో సాంకేతికతను బదలయిస్తున్నామని వివరించారు. దేశంలోని 15 అత్యున్నత విద్యా సంస్థలతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ డిఫెన్స్ ఇండస్ట్రియల్ పేరిట డిఆర్ డిఓ భాగస్వామ్య ఒప్పందం చేసుకుందన్నారు. రక్షణ పరిశోధన ఫలాలు కేవలం ఆ రంగానికే పరిమితం కాలేదని, వ్యవసాయం, మౌళిక సదుపాయాలు, ఆరోగ్య రంగాలలో కూడా ఇవి ప్రదాన భూమికను పోషిస్తున్నాయని సతీష్ రెడ్డి గుర్తు చేశారు. మా లక్ష్మి గ్రూవు అధినేత యార్లగడ్డ హరిచంద్ర ప్రసాద్ మాటాడుతూ తన తండ్రి దివంగత యార్లగడ్డ శ్రీరాములు పేరిట ప్రతి సంవత్సరం ధార్మిక ఉపన్యాసం నిర్వహిస్తూ, అయా రంగాలలో నిష్ణాతులతో విజయవాడ ప్రజలు మమేకం అయ్యే అవకాశం కల్పిస్తున్నామన్నారు. డాక్టర్ సతీష్ రెడ్డి డిఆర్ డిఓ ఛైర్మన్ గా దేశానికి చేసిన సేవలు అనన్య సామాన్యమైనవన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ అచార్య కె. హేమచంద్రా రెడ్డి మాట్లాడుతూ క్రమం తప్పకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖులతో విజయవాడలో ధార్మిక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాలక్ష్మి అధినేత హరిచంద్ర ప్రసాద్ అభినందనీయులన్నారు.

కార్యక్రమంలో ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ సివి శ్రీరామ్, అచార్య ఎంఎల్ఎస్ దేవకుమార్, మాలక్ష్మి గ్రూవు సిఇఒ సందీప్ మండవ తదితరులు పాల్గొన్నారు. తొలుత దివంగత యార్లగడ్డ శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు రక్షణ రంగానికి సంబంధించిన విభిన్న అంశాలపై ప్రశ్నలు సంధించటంలో ఆసక్తి ప్రదర్శించారు.

## వైభవంగా పౌర్ణమి గరుడసేవ



తిరుమల మేజర్ న్యూస్: పౌర్ణమి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో సోమవారం గరుడసేవ వైభవంగా జరిగింది ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ వాహన సేవలో ఆలయ డిప్యూటీవో లోకనాథం, పేస్కర్ శ్రీహరి, పార్పతేదార్ ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎచ్చెర్ల సామాజిక సాధికార యాత్రకు జన ప్రభంజనం

● ప్రజలే జగన్ బలం... ఆయనే జనం ఆత్మబలం : డిప్యూటీ సీఎం రాజన్నదొర ● టీడీపీపై ప్రతీకారం తీర్చుకోవడానికే సామాజిక సాధికార యాత్రకు జనం పోటెత్తుతున్నారు : స్పీకర్ తమ్మినేని ● జగన్‌కు భయంను లోకేశ్ పరిచయం చేస్తాడట.. నీ బాబు వల్లే కాలేదు.. నువ్వేం చేయగలవు, ఢిల్లీ వెళ్లి దాక్కున్నావ్ : మంత్రి సీదిరి ● విశాఖను రాజధాని కాకుండా అడ్డుకుంటున్న బాబును ఎన్నికల్లో మట్టి కరిపించాలి. బాబుకు అధికారం ఇచ్చి మన పీకలు మనమే కోసుకుంటామా : మంత్రి ధర్మాన ● జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకుని సంక్షేమ పాలన కొనసాగించుకుందాం : ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్ల కిరణ్

ఎచ్చెర్ల (శ్రీకాకుళం జిల్లా), సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఉత్తరాంధ్ర జిల్లాలో విజయవంతంగా సాగుతున్న సామాజిక సాధికార బస్సు యాత్రకు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గంలో జనం ప్రభంజనంలా పోటెత్తారు. బస్సు యాత్రలో భాగంగా వైఎస్సార్ సీపీ ప్రజా ప్రతినిధులకు అడుగుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. అనంతరం చిలకపాలెం జంక్షన్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు స్పీకర్ తమ్మినేని సీతారామ్, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర మాట్లాడుతూ ఎచ్చెర్ల సామాజిక సాధికార యాత్రకు వచ్చిన జనమే టీడీపీ హెచ్చరికలు జారీ చేస్తోందన్నారు. ప్రజలే జనగ్ బలం, ఆయనే అందరికీ ఆత్మబలం అని పిలుపునిచ్చారు. కులం, మతం., రాజకీయం, వర్గాలు లేకుండా అందరికీ మేలు చేయడానికే జగన్ నాలుగున్నరేళ్లగా పరితపిస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో ఏ వర్గానికి గుర్తింపు లేకుండా పోయిందని, గిరిజనులకు మంత్రి పదవి కూడా ఇవ్వకపోతే, జగన్ ఏకంగా ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి గౌరవించారన్నారు. 65 ఏళ్లకు చంద్రబాబు పెన్షన్ ఇస్తే, 60 ఏళ్లకే జగన్ పింఛన్ ఇస్తున్నారని, ఐదెకరాలు భూమి ఉంటే,



ఉన్న బాబు పెన్షన్ తీసేసారని, జగన్ మాత్రం అటువంటి ఆంక్షలు లేకుండా అర్హులైనవారందరికీ లబ్ధి చేకూర్చారని, అది జగన్ మానవత్వానికి నిదర్శనమన్నారు. చేయి చేయి కలిపి ఏకమై జగన్ ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

స్పీకర్ తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ, సామాజిక సాదికార బస్సు యాత్రకు భారీగా జనం పోటెత్తుతుండటం టీడీపీ హయాంలో జరిగిన అన్యాయానికి ప్రజలు తీర్చుకుంటున్న ప్రతీకారమని పేర్కొన్నారు. అన్ని కులాలు, మతాలకు సమాన హక్కులు, అధికారులు, సంపద పంచి పెట్టాలని బాబా సాహెబ్ అంబేద్కర్ పేర్కన్నప్పటికీ ఇన్నాళ్లూ ఆచరణకు నోచుకేలేదని, జగన్ సీఎం అయిన తర్వాత అన్ని వర్గాలకు న్యాయం చేయాలని సంకల్పించి సామాజిక సాధికారతను సాధించడానికి చిత్తశుద్ధితో పని చేస్తున్నారని కొనియాడారు.

పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ, మత్స్యకారులను సీఎం జగన్ అక్కున చేర్చుకుని రాజ్యాధికారం ఇచ్చారని, ఒ మత్స్యకారుడుని పార్లమెంట్ కు పంపిన ఘనత జగన్ దే నని ప్రకటించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీసీలను తోకలు కత్తిరిస్తానని, జడ్జిలు పనికి రారని కేంద్రానికి లేఖ రాసాడాని, ఫినిష్ చేస్తానంటూ అని, ఎస్సీ, ఎస్టీలుగా ఎవరైనా వుట్టాలనుకుంటారా అని ఆ వర్గాలను వివిధ సందర్భాల్లో బెదిరించి అవమానాలకు గురి చేసారని, అలాంటి చంద్రబాబుకు బుద్ధి చెప్పడానికి పిడికిలి బిగించి నడుంగట్టి నిగ్గదీసి నిలదీయాలని సీదిరి అప్పలరాజు పిలుపునిచ్చారు.

బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలు ఎవరి వద్ద చేయి చాపకూడదని జగన్ సంకల్పించి సం7మ పథకాలను నిరంతరాయంగా జగన్ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. వుట్టిన పిల్లాడు దగ్గర నుంచి పండు ముసలి వరకు సంక్షేమాన్ని అందిస్తూ చేయూతనిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనని వెల్లడించారు. ప్రజలంతా ఆలోచించి జగన్ ను సీఎంగా మరోసారి గెలిచేందుకు ఆశీర్వదించాలని కోరారు. కోవిడ్ సమయంలో ఎచ్చెర్ల ప్రాంతానికి చెందిన మత్స్యకారులు గుజరాత్ చిక్కిపోతే ప్రత్యేకంగా బస్సులు వేసి స్వగ్రామానికి తీసుకువచ్చారన్నారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్ చిక్కిపోయిన మత్స్యకారులను తిరిగి వారి వారి ప్రాంతాలకు తీసుకురావడానికి జగన్ ఎంత కృతనిశ్చయంతో పని చేసారో అందరికీ తెలిసిందేనన్నారు. చంద్రబాబు తన హయాంలో ఎనాడైనా ఒక్క పోర్టుకు గానీ, హార్బర్ కు గానీ ప్రారంభించారా అని సీదిరి అప్పలరాజు ప్రశ్నించారు. మత్స్యకారుల సంక్షేమానికి జిల్లాకో హార్బర్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారన్నారు లోకేశ్ జగన్ కు భయాన్ని పరిచయం చేస్తాడట, నీ బాబు వల్లే కాలేదు, నీవేం చేయగలవు.. ఢిల్లీ వెళ్లి దాక్కున్నావని ఎద్దేవా చేసారు. రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరవు మాట్లాడుతూ, చంద్రబాబు పరిపాలన ఎంత లోఫభూయిష్టంగా ఉన్నదో, జగన్ ను సీఎం చేస్తే ఎలాంటి పాలన చేస్తామో గతంలోనే చెప్పామని, ఇప్పుడు నాలుగున్నరేళ్ల తర్వాత వైసీపీ అప్పుడు ఏం చెప్పింది.. ఇప్పుడు ఏం చేసిందో వివరించేందుకు బస్సు యాత్ర ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నన్నామన్నారు. రూ. 300 కోట్లతో ఫిషింగ్ హార్బర్ ఎచ్చెర్ల నియోజకవర్గానికి సీఎం జగన్ మంజూరు చేసారని, దీంతో ఇకపై గుజరాత్ వంటి రాష్ట్రాలాకు మత్స్యాకారులు ఉపాధి కోసం వలస వెళ్లిన పరిస్థితి ఉండదని, హార్బర్ కోసం ఎవరూ అడగకపోయినా జగన్ దూరదృష్టితో మంజూరు చేసారన్నారు. రాజ్యాంగ బద్ధమైన పాలన ను జగన్ చేస్తున్నారని, ప్రభుత్వంలోనూ, పాలనలోనూ వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు.

మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడేందుకు పని చేస్తున్నారాని, అందుకే హార్బర్ , ఫిషి ల్యాండింగ్ సెంటర్ ను ఈ ప్రాంతానికి మంజూరు చేసారాన్నారు. సీఎం జగన్ తన పాలనలో కులాలు, మతాలు, వర్గాలను చూడటం లేదని, కానీ చంద్రబాబు మాత్రం వర్గాలు చూస్తూ జాతుల మధ్య విబేధాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎచ్చెర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో కనివినీ ఎరుగని రీతిలో అన్ని వర్గాల ప్రజలకు చేయూతనిస్తూ సంక్షేమ పాలనను జగన్ చేస్తున్నారని కొనియాడారు. ప్రతిపక్షాలు అనేక కుట్రలు, కుతంత్రాలు పన్నుతూ జగన్ సీఎంగా ఓడించాలని చూస్తున్నారని, ప్రజలంతా ఆలోచన చేసి ఈ దుర్మార్గుల దురాలోచనతో వస్తున్న వారిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

# సంతోషం సినీ అవార్డులకు ముఖ్య అతిథిగా రామ్‌చరణ్



సంతోషం... సంతోషం... సంతోషం ఇప్పుడు ఎక్కడ చూసినా సంతోషం అవార్డుల గురించే చర్చ జరుగుతోంది. ప్రతి ఏటా నిర్వహించే లాగే ఈ ఏటా సంతోషం అవార్డుల వేడుకను ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. అయితే ప్రతిసారి హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో జరిగే ఈ వేడుకలు ఈసారి మాత్రం సౌత్ ఇండియా మొత్తం తిరిగి చూసేలా గోవాలో నిర్వహించేందుకు సురేష్ కొండేటి ప్రణాళికలు సిద్ధం చేశారు. డిసెంబర్ రెండో తేదీన మధ్యాహ్నం 3:30 గంటల నుంచి డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం గోవాలో జరగ బోతున్న ఈ వేడుకలకు సంబంధించి ఇప్పటికే పెద్ద ఎత్తున డిజిటల్ ప్రమోషన్స్‌తో పాటు గోవాలో సైతం ఆఫ్ లైన్ ఆన్లైన్ ప్రమోషన్స్ పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఇక ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా ఒక పాన్ ఇండియా స్టార్ హీరో హాజరు కాబోతున్నారు, ఆయన మరెవరో కాదు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ. ఆర్‌ఆర్‌ఆర్ లాంటి బ్లాక్ బస్టర్ హిట్ కొట్టి ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో గేమ్ చేంజర్ సినిమా చేస్తున్న ఆయన ప్రస్తుతం మైసూర్‌లో షూటింగ్లో పాల్గొంటున్నారు. సురేష్ కొండేటి తాజాగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌ను కలిసి ఆయనను సంతోషం సౌత్ ఇండియా ఫేమ్ అవార్డ్స్ వేడుకకు ముఖ్య అతిథిగా హాజర అవ్వాలని కోరితే దానికి ఆయన సంతో షంగా గ్రీన్ సిగ్నల్ చేశారు. ఈ నేపథ్యంలో సురేష్ కొండేటి రామ్ చరణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వరలక్ష్మీ శరత్ కుమార్ కూర్మనాయకి ప్రారంభం



వెర్సటైల్ హీరోయిన్ వరలక్ష్మీశరత్‌కుమార్ ప్రధాన పాత్రలో కె హర్ష వర్ధన్ దర్శకత్వంలో రూపొందనున్న యూనిక్ సోషియో ఫాంటసీ ఎంటర్టైనర్ 'కూర్మ నాయకి'. రోహన్ ప్రొడక్షన్స్, ఎంఎం క్రియేషన్స్, కాలభైరవ ప్రొడక్షన్ బ్యానర్స్ పై కె విజిత రావు నిర్మిస్తున్న ఈ చిత్ర గ్రాండ్ గా ప్రారంభమైయింది. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత డి వి వి దానయ్య క్లాప్ ఇచ్చారు. లౌక్య సాయి కెమెరా స్విచ్ ఆన్ చేయగా బెక్కం వేణుగోపాల్ తొలి సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. హీరో తిరువీర్, శ్రీను గవి రెడ్డి మేకర్స్ కు స్క్రిప్ట్ అందజేస్తారు. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పని చేస్తున్నారు. శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి రామ్ డీవోపీ గా పని చేస్తున్నారు. చోటా కె ప్రసాద్ ఎడిటర్. స్నిగ్ధ మణికాంత్, పూజిత సహ నిర్మాతలు వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్. నిర్మాతలు మాట్లాడుతూ.. డి వి వి దానయ్య గారికి, బెక్కం వేణుగోపాల్ గారికి, హీరో తిరువీర్ గారికి ఈ వేడుక విచ్చేసిన అందరికీ ధన్యవాదాలు. హర్ష చెప్పిన కథ చాలా నచ్చింది. మంచి టెక్నికల్ టీంతో సినిమాని ఎక్కడా రాజీపడకుండా నిర్మిస్తున్నాం. కాన్సప్ట్ చాలా కొత్తగా వుంటుంది. తప్పకకుండా అందరినీ అలరిస్తుంది" అన్నారు.

## నవదీప్ 2.0 లవ్ టీజర్



నవదీప్ కొంత విరామం తరువాత హీరోగా, సరికొత్తగా నవదీప్ 2.గా కనిపించబోతున్న చిత్రం లవ్,మౌళి. విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. ఈ చిత్రాన్ని నైరా క్రియేషన్స్ మరియు శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్ తో కలిసి నిర్మాణ పనులు టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నిషియన్స్ కి అడ్డాగా మారిన సి స్పేస్ భాధ్యతలు తీసుకుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన నవదీప్ లుక్తో పాటు విడుదలైన ద ఏంతమ్ ఆఫ్ లవ్ మౌళి సాంగ్కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రంలో చాలా డిఫరెంట్గా నవదీప్ కనిపించడంతో ఈ సినిమా నవదీప్ 2.గా అభిమానులంతా ఒక ఢిఫరెంట్ కాన్సెప్ట్ తొ వుంటుందని మంచి అంచనాలతో ఈ సినిమా గురించి ఎదురుచూస్తున్నారు. నేడు విడుదలైన లవ్, మౌళి హీరో టీజర్ చూస్తుంటే.. వీరి అంచనాలను మరింత పెంచే విధంగా వుంది. ఎందుకుంటే ఈ టీజర్లో నవదీవ్ను చూసిన వాళ్లంతా ఈసినిమాతో ఆయన కొత్త ట్రెండ్ క్రియేట్ చెయ్యబోతున్నాడని అంటున్నారు. లవ్, మౌళి హీరో టీజర్ ఆవిష్కరణ కార్యకమం సోమవారం హైదరాబాదులో జరిగింది. ఈ సందర్భంగా హీరో నవదీప్ మాట్లాడుతూ మనం లైఫ్లో ఎన్నో చేయలనుకుంటాం. కానీ జరిగేది వేరు. మనం పెట్టే పరుగులో ఆ విషయాన్ని గమనించం, అయితే ఎక్కడో ఒక దగ్గర ఆగి, ఆలోచిస్తే మనకు ఆ విషయం తెలుస్తుంది. అలా నేను కూడా వేరే వేరే సినిమాలు, అనవసరమైన సినిమాలు చేశాను.

## అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా అథర్వ



క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్లో క్లూస్ టీం ప్రాముఖ్యతను చూపించేలా తెరకెక్కించిన చిత్రం 'అథర్వ'. ఈ మూవీని నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై నిర్మించారు. ఈ మూవీలో కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రానికి మహేష్ రెడ్డి దర్శకత్వం వహించగా సుభాష్ నూతలపాటి నిర్మించారు. విజయ, ఝాన్సీ ఎగ్జిగూటివ్ ప్రొడ్యూసర్గా వ్యవహరించారు. డిసెంబర్ 1న ఈ చిత్రం థియేటర్లోకి రాబోతోంది. ఈ క్రమంలో మూవీ డైరెక్టర్ మహేష్ రెడ్డి మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలివే.. క్లూస్ టీం హెడ్ వెంకన్న గారి ఇంటర్వ్యూని చూశాను. మామూలుగా ఓ క్రైమ్ జరిగినప్పుడు క్లూస్ టీం చేసే పనే అధికంగా ఉంటుంది. వారు సేకరించేవే కోర్టులో సాక్ష్యాలుగా నిలబడతాయి. క్రైమ్ కేసుని 70 శాతం వరకు క్లూస్ టీం పరిష్కరిస్తుంటుంది. అలా క్లూస్ టీం గురించి ఇంత వరకు ఎవ్వరూ చెప్పలేదు.. వాళ్ల గురించి చెప్పాలని ఈ కథ రాసుకున్నాను. అథర్వ క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్ జానర్లో ఉంటుంది. మర్డర్, రాబరీ సీన్లతో సినిమాను అల్లుకున్నాను. చాలా వరకు రియలిస్టిక్గా ఉంటుంది. యదార్థ సంఘటనలను కూడా ఇందులో వాడకున్నాం. కాకపోతే సినిమా కోసం కాస్త ఫిక్షన్ కూడా యాడ్ చేశాను. క్లూస్ టీంలో హీరో పని చేస్తుంటాడు. హీరోయిన్ క్రైమ్ రిపోర్టర్. కథలో భాగంగానే రెండు పాత్రలుంటాయి. కథకు తగ్గట్టే ఉంటాయి. కావాలని హీరో హీరోయిన్ ట్రాక్ పెట్టలేదు. నిర్మాతలు ఈ కథను ముందుగా విన్నప్పుడు హీరో హీరోయిన్ల గురించి, టీం గురించి చెప్పలేదు. వారికి ఈ కథ నచ్చింది. ఎంతైనా పెట్టేందుకు ముందుకు వచ్చారు.

# టిల్లు స్క్వేర్ రెండో పాట ఆకట్టుకుంటోంది



స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ 'డీజే టిల్లు'తో మంచి గుర్తింపు తెచ్చుకొని సక్సెస్ ఫుల్ స్టార్గా మారారు. ఈ చిత్రం ఆయనకు, ఆయన పోషించిన పాత్రకు ఎందరో అభిమానులను సంపాదించి పెట్టింది. ఇప్పుడు 'డీజే టిల్లు' చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతోన్న 'టిల్లు స్క్వేర్'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు సిద్ధు. మల్లిక్ రామ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తన అందం, అభినయంతో ప్రేక్షకుల హృాదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మొదటి గీతం 'టికెట్టే కొనకుండా'లో అనుపమ గ్లామరస్ అవతార్ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఇప్పుడు రెం డవ గీతంలో కూడా ఆమె ఆకట్టుకుంటోంది. ఇక సిద్ధు జొన్నలగడ్డ పాటకి మరింత ఉత్సాహం తీసుకొచ్చారు. 'రాధిక' పాట ఆకర్షణీయమైన బీట్ను కలిగి ఉంది. రామ్ మిరియాల తన విలక్షణ శైలిలో పాటను స్వర పరచడమే కాకుండా తానే స్వయంగా ఆలపించారు. ఈ గీతానికి కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. రామ్ మిరియాల సంగీతం, గాత్రం, కాసర్ల శ్యామ్ సాహిత్యం కలిసి ఈ పాట అద్భుతంగా ఉంది. 'డీజే టిల్లు'తో రాధిక పేరు ఒక బ్రాండ్ లా మారిపోయింది. అంతగా జనాదరణ పొందిన రాధిక పేరుతో వచ్చిన ఈ పాట విశేషంగా ఆకట్టుకుంటోంది. ఒకసారి వినగానే మళ్ళీ మళ్ళీ వినాలి అనిపించే అం తగా ఈ పాట బాగుంది. ఈ పాట ఖచ్చితంగా ఈ సంవత్సరంలోని టాప్ 10 చార్ట్స్ స్టర్లలో ఒకటిగా నిలుస్తుంది అనడంలో సందేహం లేదు.



# యానిమల్‌లోని ఎమోషన్ అందరికీ కనెక్ట్ అవుతుంది

రణ్‌బీర్ కపూర్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వైల్డ్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'యానిమల్' ప్రమోషనల్ కంటెంట్ తో సెన్సేషన్ సృష్టించింది. ఇటివలే విడుదలైన ట్రైలర్ సినిమాపై మరింతగా అంచనాలు పెంచింది. 'యానిమల్'లో రణ్బీర్ కపూర్ కు జోడిగా ర్ష్మిక మందన్న కథానాయికగా నటిస్తుంది. అనిల్ కపూర్, బాబీ డియోల్ ఇతరకీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని భూషణ్ కుమార్ క్రిషన్ కుమార్ టి-సిరీస్, ప్రణయ్ రెడ్డి వంగా భద్రకాళి పిక్చర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించాయి. ఈ చిత్రం డిసెంబర్ 1న హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం 5 భాషల్లో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ హైదరాబాద్ లో గ్రాండ్ గా ప్రెస్ మీట్ నిర్వహించింది.

రణ్‌బీర్ కపూర్ మాట్లాడుతూ.. తెలుగు చిత్ర పరిశ్రమ నాకు ఎంతో ప్రత్యేకం. నా మొదటి సినిమాకి వచ్చినవుడు నా తొలి ఆటోగ్రాఫ్ హైదరాబాద్ లోనే ఇచ్చాను. ఇక్కడ ప్రేక్షకులు సినిమాల పట్ల చూపించే ప్రేమ ఆదరణ అద్భుతంగా వుంటుంది. తెలుగు రాష్ట్రాల అబ్బాయిగా వుండాలని వుంది. నన్న దత్తత తీసుకోవాలని కోరుతున్నాను( నవ్వుతూ). ఈ చిత్రంలో చాలా విలక్షణమైన పాత్ర చేశాను. నా పాత్ర చాలా ఇంటెన్స్ గా వుంటుంది. తన తండ్రి పట్ల విపరీతమైన ప్రేమ వున్న కొడుకు పాత్రలో కనిపిస్తాను. అలాగే ఈ చిత్రంలో నా భార్య గీతాంజలి పాత్రతో కూడా చాలా ఘాడమైన ప్రేమలో వుంటాను. యానిమల్స్ అన్ ప్రెడిక్టబుల్ గా వుంటాయి. ఇందులో నా పాత్ర ఆ స్వభావంతో వుంటుంది. యానిమల్ కథ, పాత్రలు అందరికీ కనెక్ట్ అవుతాయి. చాలా హార్డ్ వర్క్ చేసిన ఈ చిత్రం చేశాం. అందరూ డిసెంబర్ 1న తప్పకుండా యానిమల్ ని చూడాలి" అని కోరారు.

## డిసెంబర్ 8న ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్


టాలెంటెడ్, ఛర్మిస్మేటిక్ హీరో నితిన్ కథానాయకుడిగా వక్కంతం దర్శకత్వంలో శ్రేష్ఠ్ మూవీస్, ఆదిత్య మూవీస్ అండ్ ఎంటర్‌టైన్మెంట్స్, రుచిర ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్స్‌పై సుధాకర్ రెడ్డి,



నికితా రెడ్డి నిర్మిస్తోన్న ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్ ఎక్స్ట్రార్డినరీ మ్యాన్. డిసెంబర్ 8న రిలీజ్ అవుతున్న ఈసినిమా ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రెస్ మీట్లో నిర్మాత ఎన్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్కి మమ్మల్ని సపోర్ట్ చేయటానికి వచ్చిన అభిమానులు, ప్రేక్షకులకు థాంక్స్. ఇప్పుడు సినిమా గురించి ఏం మాట్లాడను. రిలీజ్ తర్వాత మాట్లాడుతాను అన్నారు.

డైరెక్టర్ వక్కంతం వంశీ మాట్లాడుతూ ట్రైలర్ అందరికీ నచ్చే ఉంటుంది. ఈ ఔట్ పుట్ ఇవ్వటానికి నేను, నితిన్ రెండేళ్లు కష్టపడ్డాం. నిజానికి కష్టపడ్డామని చెప్పకూడదు. ఎందుకంటే అది మా బాధ్యత. అందరినీ ఎంటర్టైన్ చేయాలని రెండేళ్లు కష్టపడి చాలా జాగ్రత్తగా ఒళ్లు దగ్గర పెట్టుకుని పని చేశాం. అందరి సపోర్ట్ కావాలి. ట్రైలర్ కంటే పదిమింతలు మించి సినిమా ఉంటుంది. అందరికీ థాంక్స్ అన్నారు.

## డెవిల్ నుంచి దిస్ ఈజ్ లేడీ రోజ్... సాంగ్



వైవిధ్యమైన సినిమాలను చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్. ఆయన కథానాయకుడిగా నటిస్తోన్న లేటెస్ట్ పీరియాడిక్ స్పై థ్రిల్లర్ డెవిల్. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ ట్యాగ్ లైన్. టైటిల్, ట్యాగ్ లైన్ చూస్తుంటే సినిమాలో కళ్యాణ్ రామ్ పాత్ర ఎలా ఉంటుందనే క్యూరియాసిటీ అందరిలోనూ పెరుగుతుంది. ఈ చిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్ బ్యానర్పై అభిషేక్ నామా డైరెక్ట్ చేస్తున్నారు. రీసెంట్గా రిలీజైన డెవిల్ మూవీ టీజర్, మాయ చేశావే.. సాంగ్కు చాలా మంచి స్పందన వచ్చింది. ఈ క్రమంలో మేకర్స్ ఈ సినిమా నుంచి దిస్ ఈజ్ లేడీ రోజ్.. అనే లిరికల్ వీడియోను సెకండ్ సాంగ్గా రిలీజ్ చేశారు. ఈ పాటను జవాన్ చిత్రంలో టైటిల్ ట్రాక్తో ఆకట్టుకున్న లేటెస్ట్ సింగింగ్ సెన్సేషన్ రాజకుమారి పాడటం విశేషం. ఆమె ఎనర్జిటిక్ వాయిస్ పాటకు మరింత ఎట్రాక్షన్గా మారింది. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత సారథ్యం వహించిన డెవిల్ సినిమాలో దిస్ ఈజ్ లేడీ రోజ్.. పాటకు శ్రీహర్ష ఇమాని సాహిత్యాన్ని అందించగా రాజకుమార్ ఆలపించారు. బాలీవుడ్ బ్యూటీ ఎల్నాజ్ నౌరౌజీ ఈ పాటలో అప్పియరెన్స్, డాన్స్ మూమెంట్స్ ఆకట్టుకుంటున్నాయి. ఈ పాటలో నందమూరి కళ్యాణ్ రామ్ తెలుపు రంగు సూట్ డ్రెస్లో ఆకట్టుకుంటున్నారు. ఈ సాంగ్ థియేటర్స్లో ఆడియెన్స్కి కళ్లకు విందులా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు.

## మార్చి 8న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ వినోదాత్మక మరియు వైవిధ్యమైన చిత్రాలతో తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ఒక సముచిత స్థానాన్ని మరియు భారీగా అభిమానులను సంపాదించుకున్నారు. ఆయన తన తదుపరి చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' కోసం రచయిత-దర్శకుడు కృష్ణ చైతన్య మరియు ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్తో చేతులు కలిపారు.

ప్రకటన నుంచే ఈ సినిమా పట్ల ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుకుంటూ పోతోంది చిత్ర బృాందం. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లు, అలాగే 'సుట్టంలా సూసి' అనే మెలోడీ గీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలను పెంచేశాయి. ప్రముఖ నటి నేహా శెట్టి ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్నారు. సుప్రసిద్ధ, ప్రతిభావంతులైన నటి అంజలి ఒక ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రం చీకటి ప్రపంచంలో సాధారణ స్థాయి నుండి ధనవంతుడిగా ఎదిగిన వ్యక్తి యొక్క కథను వివరిస్తుంది. అతని కఠినమైన ప్రయాణం రాజకీయ చిక్కులను కూడా కలిగి ఉంటుంది.

## ప్రతి ఒక్కరికీ నచ్చేలా తీశాను



బుల్లి తెరపై సుడిగాలి సుధీర్కి ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే. బుల్లితెరపై సూపర్ స్టార్గా ఫేమస్ అయిన సుధీర్ నటించిన తాజా చిత్రం కాలింగ్ సహస్ర. షాడో మీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వంలో విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుధీర్ సరసన డాలీషా హీరోయిన్గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 1న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు అరుణ్ విక్కిరాలా మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన విశేషాలివే.. కాలింగ్ అనేది కంపెనీ పేరు. సహస్ర అనేది హీరోయిన్ పాత్ర పేరు. కాలింగ్ సహస్ర అనేది కథలోంచి వుట్టిందే. సినిమాకు సరిపోయే టైటిల్ అనే పెట్టాం. కాలింగ్ సహస్ర స్టార్ట్ అయిన తరువాత పది నిమిషాలకు సుధీర్ అనే వ్యక్తిని మీరు మరిచిపోతారు. ఆయన పోషించే పాత్రలోకి వెళ్తారు. పాత్రతో కనెక్ట్ అవుతారు. ఇందులో సుధీర్ కమెడియన్గా ఎక్కడా కనిపించడు. ఇది ఓ ప్రయోగమే. మీ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. ఈ చిత్రంలో సుధీర్తో పాటుగా శివ బాలాజీ గారి పాత్ర, డాలీషా కారెక్టర్లకు మంచి పేరు వస్తుంది. డాలీషా ఓ ఫైట్ సీక్వెన్స్ చేసింది. ఫైట్ మాస్టర్ చూసి క్లాప్స్ కొట్టేశాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.